రేపు శ్రీలంక కొత్త ప్రధాని, క్యాబినెట్ నియామకం

పలు రికార్డులు సృష్టించిన ఎన్‌పీపీ



కొలంబో: శ్రీలంక నూతన ప్రధానిని, క్యాబినెట్‌ను అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకె సోమవారం నియమించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ) పార్టీ మూడింట రెండొంతుల మెజారిటీ సాధించింది. ఎన్‌పీపీ సీనియర్ ప్రతినిధి తిల్విన్ సిల్వా విలేకర్లతో మాట్లాడుతూ 25 మంది లేదా అంతకన్నా తక్కువ మందితో క్యాబినెట్‌ను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. రాజ్యాంగలోని 46వ అధికరణ ప్రకారం, క్యాబినెట్ మంత్రుల సంఖ్య 30కి మించరాదు. డిప్యూటీ మంత్రుల సంఖ్య 40 దాటరాదు. అయితే డిప్యూటీ మంత్రుల సంఖ్య పెరిగే అవకాశముందని ఆయన చెప్పారు. పెద్ద మంత్రిత్వశాఖకు సంబంధించిన వివిధ ...13లో

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 17-11-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 318 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

నేటినుంచి గ్రూప్-3



1,401 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

5.36 లక్షల మంది దరఖాస్తు

ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 వరకే అభ్యర్థులకు అనుమతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్షలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు రోజులు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లను పూర్తి చేసింది. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుం డా చర్యలు చేపట్టింది. ఆదివారం ...13లో

రోదనల మధ్య స్వాగత సత్కారాలా?

యూపీ ప్రభుత్వ తీరుపై వెల్లువెత్తిన విమర్శలు



ఝాన్సీ : ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో ఉన్న ప్రభుత్వ మహారాణి లక్ష్మీబాయి వైద్య కళాశాలలో శుక్రవారం అగ్ని ప్రమాదం సంభవించి పది మంది నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. పరిస్థితిని సమీక్షించి, బాధితులను పరామర్శించేందుకు ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాథక్ శనివారం ఆస్పత్రికి వచ్చారు. అయితే ఆయన రావడానికి ముందే అధికారులు ...3లో

ఎటుచూసినా పోలీసు నిఘా

ఊరిడిచి బయట తలదాచుకుంటున్న యువత



బిక్కుబిక్కుమంటున్న కుటుంబ సభ్యులు

పోలీసుల సోదాలతో భయాందోళనలో లగచర్ల

తాజాగా మరో నలుగురి అరెస్ట్

కేసు విచారణలో అదనపు డీఎస్పీగా శ్రీనివాస్ నియామకం

విచారణ కొనసాగుతోంది : అడిషనల్ డీజీపీ మహేశ్ భగవత్

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి, కొడంగల్, పరిగి

ఫార్మా భూ సేకరణ విషయంలో ప్రజలు, అధికారుల మధ్య జరిగిన ఘటనతో కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండల పరిధిలో పోలీసులు మరింత నిఘా పెంచారు. అధికారులపై దాడికి దారితీసిన ఘటనకు సూత్రధారి ఎవరు అనే విచారణలో భాగంగా నిత్యం ఆ గ్రామాల్లో పోలీసులు సోదాలు చేపడుతున్నారు. దీంతో ఆ గ్రామాల్లో యువకులు కనిపించని పరిస్థితి నెలకొంది. 'మా బిడ్డలెక్కడ ఉన్నారో తెలియడం లేదు.. ఐదు రోజుల పొద్దు అవుతుంది. ఫోన్ కలవడం లేదు.. ఏమి తిన్నారో ఎక్కడున్నారో దిక్కుతోచడం లేదు. పోలీసులు మా దగ్గర లేరు అంటుండ్రు..'' అని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పోలీసుల భయానికి వారంతా ఎటు పోయారో తెలియడం లేదని సుశీల అనే మహిళ వాపోయింది. కొండగల్ నియోజకవర్గం దుద్యాల మండల పరిధిలోని లగచర్ల, హకీంపేట రెవెన్యూ గ్రామాలు, నాలుగు గిరిజన తండాల ప్రాంతంలో భూసేకరణ కోసం ప్రభుత్వం ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టిన విషయం తెలిసిందే.. ఈ సభలో చోటు చేసుకున్న ఘటనతో ఐదు గ్రామాల్లో ...13లో

'నేను నెల రోజుల బాలింతను.. పోలీసుల భయానికి నా భర్త ఇల్లు విడిచి పోయిండు.. ఎక్కడ ఉండో తెలియడం లేదు. చిన్న పిల్లలతో నాలుగు రోజులు నుంచి తిండి లేదు.. ఏమైనా తెచ్చేవారు ఇచ్చేవారు లేరు. భూమి పోవుడేమో కానీ ప్రాణం పోయేట్టు ఉంది. నా భర్త ఉండా.. పోలీసులు తీసుకుపోయి ఏమైనా చేసిండ్రో అర్థం కావడం లేదు' అని బాలింత జ్యోతి కన్నీరుమున్నీరు అయింది. ఇలా రోటిబండ తండా, పూలిచింతకుంట తండా, ఆర్పీ తండా, లగచర్ల గ్రామవాసులను ఎవరిని కదిలించినా బరువెక్కిన గుండెలతో విలపిస్తున్నారు.

లగచర్లలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలి

ఆంక్షలు ఎత్తివేయాలి

గ్రామానికి వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్

వివరాలు 13లో

సర్వే కష్టాలు

వ్యక్తిగత వివరాలివ్వడానికి నిరాకరిస్తున్న ప్రజలు

పలు చోట్ల ఎన్యుమరేటర్లకు ఎదురు ప్రశ్నలు

పథకాలు రద్దవుతాయేమోనని తప్పుడు సమాచారం

అప్పులు చెబుతున్నారే తప్ప ఆస్తుల వివరాలివ్వడం లేదు

సమాచార కచ్చితత్వంపై అనుమానాలు

ఇప్పటికి 50 శాతం కూడా పూర్తి కాని వైనం

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ ఇంట్లో సర్వేకి వెళ్లిన మహిళా గణకులపై కుక్కలను వదిలారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అపురూప, రమ్యశ్రీలు అరోరా కాలనీలో ఓ కుటుంబ వివరాలు నమోదుచేయడానికి వెళ్లిన సందర్భంలో ఎదురైన చేదు అనుభవమిది. దీంతో భయాందోళనకు గురై ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వరంగల్‌లోని ఓ అపార్ట్‌మెంట్లో ఉంటున్న కుటుంబాల వివరాలు నమోదు చేయడానికి వెళ్లిన వారిని సెక్యూరిటీ సిబ్బంది లోనికి అనుమతించలేదు. కరీంనగర్‌లో ఓ ఇంటి యజమాని వివరాలు ఇవ్వక పోగా గణకుల ఐడీ కార్డులతో పాటు వారి ఫొటోలు తీసుకుని పంపించారు. వివరాలు నమోదు చేసుకునే క్రమంలో వారికి కూర్చునేందుకు కుర్చీ కూడా ఇవ్వడం లేదు. కుటుంబ సర్వే మొదలైన నవంబర్ 6 నుంచి రాష్ట్రంలో గణకులకు ఎదురవుతున్న చేదు అనుభవాలలో ఇవి మచ్చుకు కొన్నే...'. పూర్తి వివరాలు చెబితే తమ పథకాలు ఎక్కడ రద్దవుతాయేమోననే ఆందోళనతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు వివరాలు చెప్పేందుకు నిరాకరిస్తున్నారు. మరి కొన్ని చోట్ల తప్పుడు సమాచారం అందిస్తున్నారని తెలుస్తోంది. ఫలితంగా సర్వే నత్త నడకన సాగుతోందని గణకులు అంటున్నారు. సర్కార్ అంచనా ప్రకారం ఇప్పటి వరకు 50 శాతం కూడా సర్వే పూర్తి కాలేదని సమాచారం.



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇంటింటికి వెళ్తున్న సందర్భంలో గణకులకు ఊహించని అనుభవాలు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు సర్వేకు పూర్తిగా సహకరిస్తుండగా.. కొన్ని ప్రాంతాల్లో మాత్రం అభ్యంతరాలు, ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. ఇండ్లలోకి రాకుండా కొన్ని చోట్ల యజమానులు అడ్డుకుంటుండగా, మరి కొన్ని చోట్లైతే వారికి చీత్కారాలు తప్పడం లేదు. ఐడీ కార్డులు లాక్కొని ఫొటోలు తీసుకుంటున్నారని వార్తలు వెలువడుతున్నాయి. తమ వ్యక్తిగత వివరాలను ఎందుకివ్వా లంటూ ఎన్యుమరేటర్లకు ...5లో

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉండదు

తప్పు చేసినందుకే కేటీఆర్ జైలుకు పోతానంటుండు



మూసీ ప్రక్షాళన అవసరమో.. కాదో కిషన్‌రెడ్డి చెప్పాలి

19న మహిళా శక్తి సభను విజయవంతం చేయాలి

హన్మకొండలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

"బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అభివృద్ధికి, కాంగ్రెస్ పాలనలో తొమ్మిది నెలల అభివృద్ధిపై మేం చర్చకు సిద్ధంగా ఉన్నాం.. తప్పు చేయడం వల్లే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు పోతానంటున్నారు" అని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం హన్మకొండలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఇచ్చిన అనేక హామీలను కేసీఆర్ అమలు చేయలేకపోయారన్నారు. రూ.8.50 లక్షల కోట్ల అప్పులు చేసి పోయారన్నారు. నీళ్లు, నిధులు, భూముల పేరిట దోపిడీ చేశారని ఆరోపించారు. అందుకే రాష్ట్ర ప్రజలు ...5లో

అంబుజ్‌మాడ్ అడవుల్లో అలజడి

మావోయిస్టులు-పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు

ఐదుగురు మావోయిస్టులు మృతి

పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు అభయ్ హతం?

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలు



నవతెలంగాణ-చర్ల

అంబుజ్ మాడ్ అడవుల్లో మళ్లీ అలజడి మొదలైంది. శనివారం పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఖిలేశ్వర్ గావ్డే, హిరామన్ యాదవ్ అనే ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలైనట్టు కాంకేర్ జిల్లా ఎస్పీ ఐకె ఎలిసెలా తెలిపారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న కాంకేర్ జిల్లా, నారాయణపూర్ జిల్లా బోర్డర్ అంబుజ్ మాడ్ దండకారణ్యంలో మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు అభయ్, పెద్దఎత్తున మావోయిస్టులు సంచరిస్తున్నారని పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో మహారాష్ట్ర సి-60 కమాండోలతో కలిసి నారాయణపూర్ కాంకేర్ జిల్లాల భద్రతాబలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. శనివారం ఉదయం 11 గంటల సమయంలో పోలీసులకు మావోయిస్టులు తారసపడ్డారు. లొంగిపొమ్మని ఎంత చెప్పినా వినకుండా విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో పోలీసులు సైతం ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. ఐదుగురు మావోయిస్టులు మృతిచెందినట్టు బస్తర్ ఐజి సుందర్ లాల్ ...13లో

టెట్‌కు 1.26 లక్షల దరఖాస్తులు

22 వరకు దరఖాస్తుల సవరణకు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు రాష్ట్రవ్యాప్తంగా 1,26,052 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ మేరకు టెట్ కన్వీనర్ రమేష్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్మెన్ ఈవి నరసింహారెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల ...13లో

కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి

విద్యాకమిషన్‌కు టీపీటీఎఫ్ ప్రతిపాదనలు

వివరాలు 13లో

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను విచారించిన ప్రత్యేక బృందం

రెండు ఫోన్ నెంబర్లు తిరుపతన్నకు ఇచ్చిన మాట నిజమే

అంగీకరించిన జైపాల్



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను శనివారం జూబ్లీహిల్స్ స్పెషల్ టీం పోలీసులు రెండు గంటల పాటు విచారించారు. ఈ విచారణకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి నేతృత్వం వహించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడైన అదనపు ఎస్పీ తిరుపతన్నతో జైపాల్ యాదవ్‌కున్న సంబంధాల గురించి ఏసీపీ ప్రత్యేకంగా ఆరా తీసినట్టు తెలిసింది. ముఖ్యంగా, కొన్ని ఫోన్ నెంబర్లను ఇచ్చి, వాటిని ట్యాపింగ్ చేయాలని కోరిన మాట నిజమేనా? అని ఏసీపీ ఆయనను ప్రశ్నించినట్టు తెలిసింది. అలాగే, తిరుపతన్నతో ఎంత కాలం నుంచి సంబంధాలున్నాయి? ఈ ఫోన్ ట్యాపింగ్‌లను చేయాలని మీరే కోరారా? దీని వెనక ఇంకెవరి ప్రోద్బలమేమైనా ఉందా? అంటూ కూడా అధికారులు ఆయనను విచారించినట్టు సమాచారం. అలాగే, ఈ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఎప్పుడైనా అప్పటి ఎస్ఐబీ ఐజీ ...13లో

చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

నేడు నారావారి పల్లెలో అంత్యక్రియలు

సీఎం రేవంత్ సహా పలువురి సంతాపం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, సినీ హీరో నారా రోహిత్ తండ్రి రామ్మూర్తినాయుడు కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. శనివారం మధ్యాహ్నం సమయంలో గుండెపోటు రావడంతో రామ్మూర్తినాయుడు తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలో ఉన్న చంద్రబాబు, సోదరుడి మరణవార్త తెలుసుకుని తన మహారాష్ట్ర పర్యటనను రద్దుచేసుకుని ప్రత్యేక విమానంలో హుటాహుటిన హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు. బేగంపేట ...5లో

వ్యాక్సిన్ వ్యధలు

మయోసైటిస్ బారిన భద్రాద్రివాసి

కరోనా వ్యాక్సిన్‌లు అక్కడక్కడా వికటించాయనే ఆరోపణలు ఉన్నాయి.. తదనంతరం వీటివల్ల కొన్ని ప్రాణాంతక వ్యాధులు వస్తున్నట్టు.. కొందరు చనిపోయినట్టూ వార్తలు వింటున్నాం. ఈ నేపథ్యంలో భద్రాచలానికి చెందిన కొల్లు వెంకటరెడ్డి అనే రైతు కూడా ఈ వ్యాక్సిన్ కారణంగా 14 నెలలుగా అవస్థ పడుతున్నారు. తీవ్రమైన కండరాల నొప్పులు.. కదల్లేని స్థితి.. కిలో బరువు కూడా ఉండని చిన్న వస్తువును సైతం కదపలేనంతటి బలహీనతకు ఆయన లోనయ్యాడు. మోకాళ్ల నొప్పులు.. కీళ్ల నొప్పులు... కాళ్లూ చేతులు లాగటం.. నీరసం.. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న తనకు ఉన్నట్టుండి వచ్చిన రోగమేంటో తెలియని స్థితిలో అతను పడిన బాధలు వర్ణనాతీతం. డాక్టర్లను సంప్రదిస్తే పరీక్షించి ప్లేట్‌లెట్లు పడిపోయాయేమోనని అన్నారు. కానీ రోజురోజుకూ ఆరోగ్య పరిస్థితి మరింత విషమిస్తుండటం.. రక్తకణాలు తగ్గడం.. బరువు కోల్పోవటం.. నీరసం ఆవరించి కదల్లేని స్థితికి చేరడంతో కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌లోని ఓ ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

కదల్లేని బలహీనత.. కండరాల నొప్పులతో అవస్థ


ప్రాణాపాయ స్థితిలో రూ.70 లక్షల ఖర్చుతో వైద్యం

14 నెలలుగా ఇల్లూవాకిలి వదిలి ఆస్పత్రిలోనే..

తిరగలేక హైదరాబాద్‌లోనే అద్దె గదిలో నివాసం

అప్పులపాలై భూములు, ఇల్లు అమ్ముకున్న దైన్యం

ఫార్మాకంపెనీలతో కేంద్రం కుమ్మక్కుతోనే తమకీ కష్టాలంటున్న బాధితుడు వెంకటరెడ్డి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఆ కార్పొరేట్ ఆస్పత్రి వైద్యులు పరీక్షించి.. రూ.30 లక్షల ఖర్చు వస్తుందని, అప్పటికప్పుడు రూ.18 లక్షలు చెల్లిస్తే ట్రీట్‌మెంట్ మొదలు పెడతామని చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు ఆ మొత్తం చెల్లించారు. రకరకాల పరీక్షలు చేశారు. ముందు క్యాన్సర్ అన్నారు.. మళ్లీ మరో జబ్బు అంటూ ట్రీట్‌మెంట్ చేశారు. నీరసానికి తోడు నోట్లో కురుపులవడంతో మాట్లాడలేని స్థితిలో ఉన్న బాధితుడు వెంకటరెడ్డిని ఐసీయూలో 23 రోజులపాటు ఉంచారు. కదల్లేని.. మాట్లాడలేని.. చూడటం తప్ప ఏమీ చేయలేని స్థితిలో ఉన్న అతని ఆరోగ్య స్థితిగతుల్లో ఎలాంటి పురోగతీ లేకపోగా 24 కేజీల బరువు తగ్గి మరింత నీరసించాడు. ప్రస్తుతం నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

పూణే ల్యాబ్‌లో మయోసైటిస్‌గా నిర్ధారణ

నిమ్స్‌కు తరలించాక అక్కడి వైద్యులు మరోసారి పరీక్షలు నిర్వహించారు. కోవిషీల్డ్ వాక్సిన్ వికటించినట్టు నిర్ధారణకు వచ్చారు. మయోసైటిస్ వచ్చినట్టు చెప్పారు. మెరుగైన పరీక్షల కోసం పూణేకు కూడా బ్లడ్ శాంపిల్ పంపించారు. అక్కడ కూడా అదే ఫలితం రావడంతో ...13లో

కేంద్రం ఫార్మా కంపెనీలతో కుమ్మక్కైన ఫలితమే..



కేంద్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీలతో కుమ్మక్కై ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంది. దాని ఫలితంగానే వ్యాక్సిన్‌లు వికటించి మయోసైటిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయి. ప్రజల ప్రాణం కన్నా ప్రభుత్వం ఆదాయం మీదనే దృష్టి సారించింది కాబట్టే కార్పొరేట్ ఆస్పత్రులు విచ్చలవిడిగా దోచుకుంటున్నాయి. కరోనా వ్యాక్సిన్ వికటించటం వల్ల నాకొచ్చిన ఈ జబ్బు వల్ల నాతో పాటు నా భార్యాపిల్లలు ఎంత మానసికక్షోభ అనుభవించామో మాకే తెలుసు. ఇలాంటి ప్రాణాంతక వ్యాధులు నిరుపేదలకు వస్తే చావే శరణ్యమేమో..!. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకోవాలి కానీ కార్పొరేట్ తొత్తులుగా మారవద్దు. నాకు ఇచ్చే రూ.లక్షన్నర ఇంజెక్షన్‌ను సైతం రిలయన్స్ ఫార్మా కంపెనీ రూపొందించేదే. ఇంత ధర వెచ్చించి సామాన్యులు ఎలా ఈ ఇంజెక్షన్‌ను కొనగలరో ప్రభుత్వాలు ఆలోచించాలి.

\- కొల్లు వెంకటరెడ్డి, మయోసైటిస్ బాధితుడు

తూత్తుకుడి ప్లాంట్‌కు సుప్రీం 'నో'

- వేదాంత రివ్యూ పిటిషన్ తిరస్కరణ

న్యూఢిల్లీ: వేదాంత కంపెనీకి చెందిన తూత్తుకుడి రాగి ప్లాంట్‌ను తిరిగి తెరిచేందుకు సుప్రీంకోర్టు నో చెప్పింది. కంపెనీని తిరిగి ప్రారంభించేందుకు ఆదేశాలు జారీ చేయడానికి తిరస్కరించింది. ఫిబ్రవరిలో ఇచ్చిన తీర్పును పున:పరిశీలించాల్సిందిగా కోరుతూ వేదాంత స్టెరిలైట్ పెట్టుకున్న రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ ప్లాంట్ వల్ల కాలుష్యం ఎక్కువవుతోందంటూ ఆరేండ్ల క్రితం ఈ ప్లాంట్‌ను మూసివేశారు. కేవలం పారిశ్రామిక ప్రయోజనాల కన్నా ఆరోగ్యం ముఖ్యమైన ప్రజా హక్కు అని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. బహిరంగ కోర్టులో రివ్యూ పిటిషన్ కోసం పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించినట్టు త్రిసభ్య ధర్మాసనం అక్టోబరు 22న జారీ చేసిన ఆదేశాలను శనివారం ప్రచురించారు. ఈ నెల 10న పదవీ విరమణ చేసిన భారత ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఈ రివ్యూ పిటిషన్‌ను తోసిపుచ్చింది. తూత్తుకుడి ప్లాంట్‌ను శాశ్వతంగా మూసివేయాలని 2018లో తమిళనాడు ప్రభుత్వం, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు తీసుకున్న నిర్ణయాలను 2020 ఆగస్టులో మద్రాసు హైకోర్టు ధృవీకరించింది. ఆ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ఫిబ్రవరిలో సమర్ధించింది. పరిశ్రమను మూసివేయాలన్నది ఎన్నడూ మొదటి ఎంపికగా వుండదని కోర్టు పేర్కొన్నది. అయితే దీర్ఘకాలంగా, పైగా పదే పదే తీవ్రమైన ఉల్లంఘనలకు వేదాంత పాల్పడినందున కంపెనీని మూసివేయాలని నిర్ణయించడం తప్ప హైకోర్టుకు మరో మార్గం లేకపోయిందని పేర్కొంది.

మరే విధంగా చర్యలు తీసుకున్నా ప్రజల పట్ల అధికారులకు గల బాధ్యత, విధులను నిర్లక్ష్యం చేయడమే కాగలదని వ్యాఖ్యానించింది. ఈ ప్లాంట్ వల్ల ఆ ప్రాంతానికి ఆదాయం సమకూరిందని, పైగా ప్రజలకు ఉపాధి దొరికిందని, దేశానికి ఉత్పాదక ఆస్తులు ఒనగూడాయని ఈ వాస్తవాన్ని తాము గుర్తించామని కోర్టు పేర్కొంది.

టెన్త్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు 28 వరకు పొడిగింపు

- ఆలస్య రుసుంతో డిసెంబర్ 30 వరకు అవకాశం
- ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదోతరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు గడువు ఈనెల 28 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 18 వరకు ఆలస్య రుసుం లేకుండా ఫీజు చెల్లించేందుకు అవకాశమున్నది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు ఫీజు చెల్లింపు గడువును ఈనెల 28 వరకు పొడిగించారు. ఆలస్య రుసుం రూ.50తో వచ్చేనెల పది వరకు, రూ.200తో అదేనెల 19 వరకు, రూ.500తో 30 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశముందని తెలిపారు. ఆయా తేదీల్లో సాధారణ సెలవులుంటే మరుసటి రోజు ఫీజు చెల్లించొచ్చని సూచించారు. విద్యార్థులు ఇతర సమాచారం కోసం www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. వచ్చేఏడాది మార్చిలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులంతా సకాలంలో ఫీజు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

టెక్స్‌టైల్ పార్క్ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు

- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ జీవో నెంబర్ 40 జారీ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్, తెలంగాణ హౌజింగ్ కార్పొరేషన్ ఎమ్‌డీల సిఫారసుల మేరకు 863 మంది నిర్వాసితులకు రిజర్వ్ కోటా కింద గృహాలు మంజూరు చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. లబ్ది దారులకు రూ.5 లక్షలు నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణ సమయంలో విడతల వారీగా అందించనున్నారు.

భౌతికంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడు, 4/10, మైత్రీ టవరు, బొమ్మనహళ్లి హెూసూరు మెయిను రోడ్డు, బెంగళూరు-560068.

ఏదైతే, క్రింది సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండు నోటీసులు జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

ఆ విధంగా రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారు ఇందు దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏదేని లావాదేవీలు జరుపుట అనునది ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నంబరు	ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులోని మొత్తాలు (రూ)	బ్రాంచి పేరు
1.	ఆర్ఎస్ పౌల్ట్రీస్, కొంకటి శ్రావణ్ కుమార్ & కంకటి శ్యామల/ ఇ.నం. 18-19-34/6, ఫ్లాట్ నం.102, మొదటి అంతస్తు, సాయి ఎంక్లేవ్, మహాలక్ష్మి నగర్, జహీరాబాద్-502103 / 069105500478.	ఆస్తి 2 సిద్దిపేట వాస్తవులు మరియు జిల్లా, లింగారెడ్డిపల్లి, సిద్దిపేట మున్సిపల్ పరిధుల్లోని ఏదైతే ఫార్చ్యూన్ వన్ కంపోక్ట్ బ్లాక్, సర్వే నం.1936 లో 171చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నం.: 54, 189చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నం.55, 206చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నం.108, 221చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నం.109, పూర్తి విస్తీర్ణం 787చ.గ.లు. సరిహద్దులు: తూర్పు: 21అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ఇతరుల ల్యాండ్, ఉత్తరం: ప్లాట్ నం.53, దక్షిణం: ప్లాట్ నం.11 / భౌతిక స్వాధీనతా తేదీ: 14 నవంబర్ 2024.	March 07, 2024 Rs. 1,27,19,768.00/-	సిద్దిపేట

పై పేర్కొన్న రుణగ్రహీతలు/ హామీదారు, ఇందుమూలంగా మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా ఇందుమూలంగా, 30 రోజుల ప్రకటన ఇవ్వబడుచున్నది, లేనిచో తాకట్టుపెట్టిన ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8&9 క్రింది నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత విక్రయించబడుతుంది.

తేదీ: నవంబర్ 16, 2024
ప్రదేశం: జహీరాబాద్ & కరీంనగర్ & సికింద్రాబాద్ & సిద్దిపేట

విధేయతతో అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున.

తెలంగాణ ప్రభుత్వం

GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

నిట్ నెం. 'ఇ' నోటీసు నిట్ నెం. 09/CTO/GHMC/2024-25 తేది : 16.11.2024

పని యొక్క పేరు : ఇ.పి.ఎఫ్. మరియు ఇ.ఎస్.ఐ. రికార్డుల రిజిస్ట్రేషన్ మరియు నిర్వహణ సర్వీసులను సమకూర్చుట, వివిధ సెక్షన్ల యొక్క ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నెలవారీ చెల్లింపులతో కలిపి/ వింగ్స్ ఆఫ్ జిహెచ్ఎంసి బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ/చివరి తేదీ & సమయం ప్రారంభ తేదీ & సమయం: 18.11.2024 మ.2:00 గం. నుండి ముగింపు తేదీ & సమయం: 25.11.2024 సా. 5:00 గం. ఆఫీసర్ యొక్క పేరు & చిరునామా, సెల్ నెం. చీఫ్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసు, 4వ అంతస్తు, జిహెచ్ఎంసి, హెడ్ ఆఫీసు, ట్యాంక్‌బండ్ రోడ్, హైదరాబాద్, సంప్రదించు నెం : 9704456422. సంబంధిత ఆఫీసర్ చిరునామా : చీఫ్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్, జిహెచ్ఎంసి, మొబైల్ నెం :9704456422 తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- చీఫ్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

DIPR R.O.No.6648-PP/CL/ADVT/1/2024-25, Dt: 16.11.2024

తెలంగాణ ప్రభుత్వం

శంషాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం రంగారెడ్డి జిల్లా

ఎల్ ఆర్ నెం. E1/SHBM/191/2024 తేది : 13-11-2024

ఇ- ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానిస్తున్నాం కొరకు "1. మిని స్టేడియం యొక్క పునర్నిర్మాణం మరియు ఎలక్ట్రిఫికేషన్ మరియు ఇతర సౌకర్యాలు, 2. సిసి రోడ్లు వేయడం మరియు 3. శంషాబాద్ మున్సిపాలిటీలో పవర్ బోర్ సబ్‌మెర్సిబుల్ పంపు సెట్ల యొక్క నిర్వహణ మరియు మరమ్మతులు'.' కమిషనర్, శంషాబాద్ మున్సిపాలిటీ వారిచే 22-11-2024 ఉ.11.00 గం. వరకు స్వీకరించబడును మరియు అవి అదే తేదీన ఉ.11.15 గం.కు టెండరర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో కమిషనర్, శంషాబాద్ మున్సిపాలిటీ వారిచే తెరువబడును.

టెండర్ల పిలుపు యొక్క షెడ్యూల్ క్రింది విధంగా : 1. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేదీ : 13-11-2024 ఉ. 11:00 గం. 2. ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్ల సమర్పణ:22-11-2024 ఉ. 11:00 గం. 3. టెండర్లు తెరుచునది : 22-11-2024 ఉ. 11:15 గం. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫాం, అనగా., https://tender.telangana.gov.in చూడగలరు లేదా శంషాబాద్ మున్సిపాలిటీ ఆఫీసులో సంప్రదించగలరు. సంప్రదించుటకు : 7337323577/7337336191

సం/- కమిషనర్, శంషాబాద్ మున్సిపాలిటీ.

DIPR. R.O.No. 6634-PP/CL/ADVT/1/2024-25, Dt. 16-11-2024

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANAGREDDY DIST AT KUKATPALLY
O.S. NO. 1063 of 2022

Between :
ICICI Bank Ltd., Hyderabad ...Plaintiff
And
ABHIRAM REDDY MANDALA, 22-1,Kalyan Nagar, Phase-1, Hyderabad-500038.
Also at-
ABHIRAM REDDY MANDALA, D.No. 25-10-78/B - Kolliparam, Munnagi, Tenali, Guntur- 522304. ....Defendant

Whereas the Plaintiff has filed a suit for recovery of money, against you. And, the Hon'ble Court directed to issue of summons through paper publication upon you i.e. Defendant. It is hereby informed to you that the above matter is posted on 30.12.2024 at 10:30A.M. without fail. As such you are called upon to appear on the said date and time and proceed as per Law. Otherwise, the matter will be decided on the base of available material treating you as ex-parte.

By the order of the Hon'ble Court.
Sd/-
M/s. LEX BRAINS
Advocates & Solicitors
Anil Vydya, Sridevi T
Flat No.101, Annapurna Nilayam
MIG. 426, KPHB Colony, Hyderabad
Mobile : 9989990571

A.V. COLLEGE P.G. CENTRE
(Approved by AICTE and Affiliated to O.U)
Gaganmahal, Hyd - 500029. Ph No.: 040 - 2761 0241, www.avcollege.in

SPOT ADMISSIONS in M.A.(Telugu), M.Com, M.Sc. Mathematics, Computer Science, Physics, Chemistry, Biotechnology, Data Science Courses TGCPGET-2024

A few seats are available in **M.A.(Telugu), M.Com, M.Sc. Mathematics, Computer Science, Physics, Chemistry, Biotechnology, Data Science** courses under spot admissions. Candidates fulfilling TGCPGET - 2024 norms can contact the college for admission with certificates and fees on 18-11-2024 to 20-11-2024

Date: 16-11-2024 Director

KERNEX MICROSYSTEMS (INDIA) LTD.
(AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY CIN:L30007TG1991PLC013211)
Regd. Office: Plot No.38 (part) to 41, Hardware Park, TSIIC Layout, Survey No.1/1, Kancha Imarat, Raviryal Village, Maheswaram Mandal, Ranga Reddy Dist, Hyderabad – 501 510.

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని (స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్) ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం		ముగిసిన అర్ధ సంవత్సరం	ముగిసిన త్రైమాసికం		ముగిసిన అర్ధ సంవత్సరం
		30-9-2024 ఆడిట్‌చేయనివి	30-9-2023 ఆడిట్‌చేయనివి	30-9-2024 ఆడిట్‌చేయనివి	30-9-2024 ఆడిట్‌చేయనివి	30-9-2023 ఆడిట్‌చేయనివి	30-9-2024 ఆడిట్‌చేయనివి
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	4,115.97	82.42	6,983.66	4,121.94	140.83	6,989.63
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	723.01	(383.17)	1,111.41	679.97	(410.47)	1,023.34
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	723.01	(383.17)	1,111.41	679.97	(410.47)	1,023.34
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	724.51	(426.20)	1,126.40	681.47	(453.51)	1,038.33
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	724.51	(426.20)	1,126.40	681.47	(439.56)	1,038.27
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1,675.94	1,545.94	1,675.94	1,675.94	1,545.94	1,675.94
7.	గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)						
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున)						
	(ఎ) బేసిక్	4.32	(2.76)	6.72	4.09	(2.76)	6.25
	(బి) డైల్యూటెడ్	4.32	(2.76)	6.72	4.09	(2.76)	6.25

గమనికలు:
1) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 14 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com నందు మరియు ఎన్ఎస్ఇ యొక్క లిమిటెడ్: www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.kernex.in నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For KERNEX MICROSYSTEMS (INDIA) LIMITED
సం/-
ఎం.వి.నారాయణ రాజు
పూర్తికాలిక డైరెక్టర్
DIN - 07993925

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి-3

పిటిషన్ వివరణాత్మక ప్రకటన
పిటిషన్ యొక్క ప్రకటన

సాయి దీప రాక్ డ్రిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫర్ కంపెనీ) మరియు వారి సంబంధిత రుణదాతలు మరియు సభ్యులతో సిరి సంహిత సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ) యొక్క అమల్గామేషన్ కోసం స్కీమ్ ఆఫ్ అరెంజ్‌మెంట్ ఆమోదం కొరకు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుండి 232 క్రింద పై నామ్మది కంపెనీ పిటిషన్ దాఖలు చేయబడినది, **గురువారం, 17 అక్టోబర్, 2024**న ట్రాన్స్‌ఫెరర్ మరియు ట్రాన్స్‌ఫెరీ కంపెనీల ద్వారా సమర్పించబడినది, మరియు శుక్రవారం, 06 డిసెంబర్, 2024న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క హైదరాబాద్ బెంచ్-1 సమక్షంలో సదరు పిటిషన్‌ను విచారించుటకు నిర్ణయించారు. సదరు పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న ఎవరైనా వ్యక్తి, అతని పేరు మరియు చిరునామాతో అతని లేదా అతని అడ్వకేట్ ద్వారా సంతకంచేసిన అతని ఉద్దేశ్యపు నోటీసును పిటిషనర్స్ అడ్వకేట్‌కు పంపించాలి, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదికి రెండు రోజుల ముందుగా ఆలస్యం కాకుండా పిటిషనర్స్ అడ్వకేట్‌కు చేరవేయవలెను. అట్టి నోటీసుతో పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, అభ్యంతరాలకుగల కారణాలు లేదా అతని అఫిడవిట్ యొక్క కాపీని దాఖలు చేయవలెను. దిగువ సంతకందారునిచే దాఖలుచేయబడు పిటిషన్ యొక్క కాపీని దానిని అవసరమున్న వ్యక్తి అందుకోసం నిర్ణీత చార్జీల చెల్లించి పొందవచ్చును.

(సం/-)
ఏ నాగరాజ్ కుమార్
ట్రాన్స్‌ఫెరర్ మరియు ట్రాన్స్‌ఫెరీ కంపెనీల అడ్వకేట్

తేది: 16 నవంబర్, 2024

చిరునామా: స్మృతి లీగల్, ఫ్లాట్ జి1-1వ అంతస్తు, డోర్ నెం.1-10-18, లక్ష్మి శ్రీ పార్క్‌వ్యూ అపార్ట్‌మెంట్స్,అశోక్‌నగర్ సర్కిల్ దగ్గర, అశోక్ నగర్, హైదరాబాద్-500020, తెలంగాణ.

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance

CIN:L65910MH1984PLC032639

రిజిస్టర్డ్ ఆఫీసు: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమిటి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్‌మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070. టెలి: +91 22 3802 4000.

బ్రాంచ్ కార్యాలయం: డోర్ నెం.7-1-615, 616 & 617/ఎ, ఇంపెరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ.
సంప్రదించు వ్యక్తి: 1. దుర్గ విజయ ప్రసాద్ వాసవర్ల-9493330003, 2. రమణ రావు-9849271633, 3. రోహన్ సావంత్- 9833143013

ఇ- వేలం అమ్మకపు ప్రకటన- తాజా అమ్మకం

రుణగ్రహీత/ల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్ యొక్క స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా స్వాధీనంలోని దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి యొక్క కొనుగోలు కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది, ఎక్కడఏది అలాగే ప్రతిపాదిత" క్రింది సంతకందారుడు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

లోన్ కోడ్/ బ్రాంచ్/ రుణగ్రహీత(ల)సహ-రుణగ్రహీత(ల)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	ఆస్తి వివరణ- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు (ఈఎండి) (ఆర్‌పిలో 10%)	బాకీపడిన మొత్తం (15-11-2024)
లోన్ కోడ్ నెం: ఎం0043785, హైదరాబాద్ (బ్రాంచ్), చప్పిడి పావని (రుణగ్రహీత), వి సత్యనాగ రమేష్ బై (సహ రుణగ్రహీత 1)	తేది:17-06-2022, రూ.50,78,267/- (రూపాయలు యాభైలక్షల డెబ్బైఎనిమిది వేల రెండువందల అరవై ఏడు మాత్రమే)	రామేశ్వరం బండ గ్రామం & గ్రామ పంచాయతీ, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 200 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.221/ఇ మరియు 221యు లోని ప్లాట్ నెం.110 మొత్త భాగం మరియు సరిహద్దులు:ఉత్తరం: ప్లాట్ నెం.111, దక్షిణం: ప్లాట్ నెం.109, తూర్పు: 30' వెడల్పాటి రోడ్డు, పడమర:ప్లాట్ నెం.95	రూ. 54,99,000/- (రూ.యాభై నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేలు మాత్రమే)	రూ. 5,49,900/- (రూ.ఐదు లక్షల నలభైతొమ్మిది వేల తొమ్మిది వందలుమాత్రమే)	రూ. 59,06,927/- (రూ.యాభైతొమ్మిది లక్షల ఆరువేల తొమ్మిది వందల ఇరవై ఏడు మాత్రమే)
లోన్ కోడ్ నెం: ఎం0077260, హైదరాబాద్ (బ్రాంచ్), మహమ్మద్ ఇస్మాయిల్ (రుణగ్రహీత), రెహానా బాను (సహ-రుణగ్రహీత 1)	తేది: 10-01-2023, రూ.40,73,643/- (రూపాయలు నలభైలక్షల డెబ్బైమూడువేల ఆరువందల నలభై మూడు మాత్రమే)	గుల్మోహర్ గార్డెన్స్, సర్వేనెం.93, 94&95, మల్లాపూర్, వార్డ్ నెం.3, బ్లాక్-14, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కింద, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణలోని 100చ.అ.ల విస్తీర్ణపు స్టిల్ట్ ఫ్లోర్/ బేస్‌మెంట్‌పై కార్‌పార్కింగ్ & 61చ.గ.ల యుడిఎస్ భాగంతోసహా 1525చ.అ.ల నిర్మితమైన ఏరియా, పిటిఐ నెం.1010313984, మున్సిపల్ నెం.3-14-80/ఇ/112 గల బ్లాక్ నెం.బిలోని మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.112 విస్తీర్ణంగల ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: 6-6 వెడల్పు కారిడార్.	రూ. 60,39,000/- (రూ.అరవై లక్షల ముప్పైతొమ్మిది వేలు మాత్రమే)	రూ. 6,03,900/- (రూ.ఆరులక్షల మూడువేల తొమ్మిది వందలుమాత్రమే)	రూ. 50,99,405/- (రూ.యాభై లక్షల తొంభైతొమ్మిది వేల నాలుగువందల ఐదు మాత్రమే)

ఇ-వేలం తేది:05-12-2024, ఉ॥11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (ప్రతి 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో),
బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 04-12-2024, సా.4.00గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి, www.piramalfinance.com/e-Auction.html లో కల్పించిన లింకును చూడండి లేదా piramal.auction@piramal.com పై మాకు ఇమెయిల్ చేయండి.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు SARFAESI చట్టం క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన

వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతోసహా పూర్తిగా సెక్షన్13(2) నోటీసులో పేర్కొన్నట్లుగా పూర్తి బకాయిని చెల్లించవలసిందిగా పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును కోరబడుచున్నది, విఫలం చెందిన ఎడల, ఆస్తి వేలంవేయబడుతుంది మరియు మిగతా బకాయిల కొరకు రుణగ్రహీత / హామీదారు నుండి వడ్డీ& ఖర్చులు ఏదేని ఉన్నట్లైతే వారి నుండే వసూలు చేయబడుతుంది.

సం/- (అధీకృత అధికారి),
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

తేది: 17-11-2024, ప్రదేశం: ఏపి

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏదైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పూనమ్ రానా / వికాస్ రానా/ LBHYD00004919351	పూర్తయిన అపార్ట్‌మెంట్ నెం.ఎ1-623 మొత్తం, 6వ అంతస్తులో, బ్లాక్ నెం. ఎ1లో, "సితారా ఎట్ జనప్రియ లేక్ ఫ్రంట్" పేరుగల ప్రాజెక్ట్‌లో, షెడ్యూల్ "1"పై నిర్మించినది, సర్వే నెంబర్లు : 663, 667, 668 యొక్క భాగం మరియు 671 యొక్క భాగం, కాప్రా గ్రామం వద్ద ఉన్నది, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా క్రింద ఉన్నది, మరియు 461.70 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా కలిగియున్నది, బాల్కనీలు మరియు 22.20 చదరపు అడుగుల సర్వీస్ ఏరియా మరియు వైష్ణత్రిక రామన్ ఏరియా 156.100 చదరపు అడుగులు కాకుండా, మొత్తం అమ్మకపు ఏరియా 640.00 చదరపు అడుగుల యొక్క అవిభాజ్య భూమిలో వాటా 11.66 చ.మీటర్లు లేదా 13.95 చ.గజాలతోపాటు (అనగా., ప్రాజెక్ట్ యొక్క కామన్ ఏరియాలో నాన్-ఎక్స్‌క్లూజివ్ పోర్షన్ యొక్క వైష్ణత్రిక వాటా మరియు హౌసింగ్ కొరకు సాధారణ అవసరాలు మరియు సౌకర్యాల కొరకు వినియోగించే కామన్ ఏరియాతో కలిపి), అప్పర్ సెల్లార్ లెవెల్ మరియు అపార్ట్‌మెంట్‌లో కవర్డ్ స్కూటర్ పార్కింగ్ స్పేస్‌ను వినియోగించుకునే హక్కుతోపాటు., మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం :ఫ్లాట్ నెం .ఎ1-622, తూర్పు :ఓపెన్ టు స్కై, పడమర: స్టైయర్ కేసుకు ప్యాసేజ్ / లాంఛనప్రాయ స్వాధీనత: 13.11.2024.	05/11/2022 Rs. 16,05,719.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : నవంబర్ 16, 2024
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

ఫారం నెం.ఐఎన్‌సి-19
ప్రకటన
(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్,2014లోని రూల్ 22ను అనుసరించి)

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీస్ (ఇన్కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 21 మరియు 22తో చదువగల సెక్షన్8, 18 మరియు కంపెనీల చట్టం, 2013లోని మరియు ఇతర వర్తించే సెక్షన్‌లు మరియు రూల్స్‌ను అనుసరించి మా సెక్షన్ 8 కంపెనీ రేగంటి అర్చన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుడానికి రీజినల్ డైరెక్టర్ (ఎస్ఇ రీజియన్), హైదరాబాద్ వారికి దరఖాస్తు చేయబడింది.

కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు:

1) జాతి, కులం, మతం, సంస్కృతికి అతీతంగా అనాథాశ్రమాన్ని ప్రారంభించడం, అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడం మరియు విద్య మరియు ఇతర సాంస్కృతిక మరియు నైతిక కార్యకలాపాలలో వ్యక్తిత్వంపై వారి ప్రతిభను పెంపొందించడానికి పిల్లలకు అవకాశం కల్పించడం.

2) కేంద్ర ప్రభుత్వం/రాష్ట్రం నిర్దేశించిన వివిధ స్థాయిల కోసం అనుసరించాల్సిన సాధారణ సిలబస్‌తో పాటు విలువలు మరియు భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రాధాన్యతనిస్తూ విద్యను అందించడం కోసం పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలు మరియు నగరాలలో పాఠశాలలను నిర్వహించడం & అభివృద్ధి చేయడం ప్రభుత్వం లేదా ఏదైనా ఇతర సంస్థ.

3) స్కాలర్‌షిప్‌లను అందించడం ద్వారా విద్యార్థులు తమప్రతిభను మరియు ఆసక్తిని పెంపొందించుకునేలా ప్రోత్సహించడం మరియు వారి సంబంధిత స్పెషలైజేషన్ రంగంలో అభివృద్ధి చేయడంలో సహాయపడటం మరియు మన దేశంలోని చారిత్రక మరియు సాంస్కృతిక విలువలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.

ప్రతిపాదిత కంపెనీకి సంబంధించిన ముసాయిదా మెమోరాండం మరియు కథనాల కాపీని సర్వేనెం.85, ఇ.నెం.1-98/బి/85/4, విఠ్ఠల్‌రావు నగర్, వెస్టిన్‌హెూటల్ పక్కన, శేరిలింగంపల్లి (ఎం), మాదాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి-500081, తెలంగాణ.

ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తంచేసే ఏ వ్యక్తి అయినా, సంస్థ, కంపెనీ, కార్పొరేషన్ లేదా బాడీ కార్పొరేట్ అయినా అటువంటి అభ్యంతరాలను రిజిస్ట్రార్‌ఆఫ్‌కంపెనీస్, 2వ అంతస్తు, కార్పొరేట్‌భవన్, జిఎస్ఐపోస్ట్, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి ముప్పైరోజుల్లోపు తెలియజేయవచ్చని నోటీసు ఇవ్వబడింది, 2వ అంతస్తు, కార్పొరేట్‌భవన్, జిఎస్ఐపోస్ట్, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068 వద్దఉన్న రిజిస్ట్రార్‌ఆఫ్‌కంపెనీస్‌కు ఒక లేఖద్వారా పంపబడుతుంది, దీని కాపీని దరఖాస్తుదారు సర్వేనెం.85, ఇ.నెం.1-98/బి/85/4, విఠ్ఠల్‌రావునగర్, వెస్టిన్‌హెూటల్ పక్కన, శేరిలింగంపల్లి (ఎం), మాదాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి-500081, తెలంగాణ వారికి పంపబడును.

వీరి కొరకు మరియు తరఫున
రేగంటి అర్చన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా
సం/-విజయ కుమార్ రెడ్డి
డైరెక్టర్ (డిఐఎన్: 02703640)

ప్రదేశం:హైదరాబాద్
తేది: నవంబర్ 16, 2024

HDFC BANK We understand your world

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్ ఆఫీసు: 50-96-5, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిఐ ఎదురుగా, విశాఖపట్నం-530013

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువగల చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ప్రతినిధియైన దీని అధీకృత అధికారి దీని రిజిస్టర్డ్ ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, రూరల్ బ్యాంకింగ్ గ్రూప్, 2వ అంతస్తు, జెనిత్ హౌస్, రేస్ కోర్స్ ఎదురుగా, కేశవరావు ఖాడ్యే మార్గ్, ముంబై, మహారాష్ట్ర-400034 వద్ద కలిగి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ రుణగ్రహీతలు: రుణగ్రహీతలు: 1) **శ్రీ ముక్కెర తిరుపతి రెడ్డి**, తండ్రి ముక్కెర నరసింహ రెడ్డి, ఇ.నెం.1-10-28/241/40, శివ సాయి నగర్, నాగార్జున నగర్, కుషాయిగూడ కాప్రా, సికింద్రాబాద్, హైదరాబాద్, పిన్ కోడ్: 500062. (దరఖాస్తుదారు) 2) **శ్రీమతి ముక్కెర సుజాత**, భర్త ముక్కెర తిరుపతి రెడ్డి, ఇ.నెం.1-10-28/ 241/40, శివ సాయి నగర్, నాగార్జున నగర్, కుషాయిగూడ కాప్రా, సికింద్రాబాద్, హైదరాబాద్, పిన్ కోడ్: 500062. (సహ-దరఖాస్తుదారు), 3) **శ్రీ ఉమ్మెంతల మల్లికార్జున్ రెడ్డి**, తండ్రి ఉమ్మెంతల గోపాల్ రెడ్డి, ఇ.నెం.5-40, కొన్నె గ్రామం, బచ్చన్నపేట మండలం, జనగాం, వరంగల్ జిల్లా, పిన్ కోడ్: 506221 (హామీదారు) వారిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసుల్లో పేర్కొన్న మొత్తం **రూ.94,48,425.57/- (రూపాయలు తొంభైనాలుగు లక్షల నలభైఎనిమిది వేల నాలుగువందల ఇరవై ఐదు & యాభైఏడు పైసలు మాత్రమే), 30.08.2024** నుండి తదుపరి వడ్డీ మరియు డిఫాల్ట్‌విషయంలో పెనాల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **తేది.30.08.2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువగల సదరు ఆర్డినెన్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **13-11-2024**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆ ఆస్తితో ఏమేని లావాదేవీలు జరుపదలచిన వారు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** వారికి మొత్తం **29.08.2024** నాటికి **రూ.94,48,425.57 (రూపాయలు తొంభై నాలుగు లక్షల నలభైఎనిమిది వేల నాలుగువందల ఇరవై ఐదు & యాభైఏడు పైసలు మాత్రమే)** మరియు దానిపై ఖర్చులు, వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ఆస్తి షెడ్యూల్-1

ఆస్తి యజమాని: శ్రీమతి ముక్కెర సుజాత భర్త తిరుపతి రెడ్డి: నాగార్జున నగర్ కాలనీ, కుషాయిగూడ, కాప్రా మునిసిపాలిటీ, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా మరియు ఎస్.ఆర్.ఓ.కాప్రా అధికార పరిధిలోని సర్వే నెం.232 నుండి 236, 239 నుండి 240లోని 200 చ.గ.లు లేదా 167.2 చ.మీ.ల విస్తీర్ణపు స్థలంలో ప్లాట్ నెం.40, ఇంటి నెం.1-10-28/241/40 మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.39, పడమర: ప్లాట్ నెం.41, ఉత్తరం: 25'-0 వైడ్ రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.37.

తేది: 13-11-2024 అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

SRI KPR INDUSTRIES LIMITED
CIN: L20200TG1988PLC009157
5th Floor, V.K Towers (Formerly KPR House), Sardar Patel Road, Secunderabad – 500 003,
Phone: +91 40 27847121, E-mail: bwpl9@yahoo.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
	ముగిసిన త్రైమాసికానికి			ముగిసిన అర్ధ సంవత్సరానికి		ముగిసిన సంవత్సరానికి	ముగిసిన త్రైమాసికానికి			ముగిసిన అర్ధ సంవత్సరానికి		ముగిసిన సంవత్సరానికి
	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.06.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	31.3.2024 (ఆడిట్‌చేసినవి)	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.06.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	31.3.2024 (ఆడిట్‌చేసినవి)
1 ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	95.18	175.08	145.27	270.26	234.90	596.93	441.15	456.66	613.93	896.81	972.79	2099.92
2 కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	24.06	125.07	55.45	149.13	46.11	258.16	195.91	1883.33	320.62	463.24	406.16	1019.28
3 పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	24.06	188.72	55.45	149.13	46.11	258.16	195.91	267.33	320.62	463.24	406.16	1019.28
4 పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	19.73	146.22	43.11	165.95	23.29	172.02	160.23	258.90	259.14	419.13	315.97	787.91
5 కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత)& ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)	19.73	146.22	43.11	165.95	23.29	172.02	160.23	258.90	259.14	419.13	315.97	787.91
6 ఈక్విటీ వాటా మూలధనం	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57
7 గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రిజర్వులు						5888.81						9732.48
8 వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- వాటా ఒక్కింటికి) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషనల్ కొరకు)												
1. బేసిక్	0.10	0.73	0.21	0.82	0.12	0.85	0.80	1.29	1.29	2.08	1.57	3.91
2. డైల్యూటెడ్	0.10	0.73	0.21	0.82	0.12	0.85	0.80	1.29	1.29	2.08	1.57	3.91

1. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి, పరిగణించబడినవి మరియు రికార్డుపై చేర్చబడినవి.
2. వర్తించునట్లుగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 & ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు విధానాల క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)తో అనుసరించి పై ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 (3) క్రింద అవసరమైన ముగిసిన త్రైమాసికానికి చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు స్వీకరించబడినవి.
4. ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఐఎన్‌డి-ఏఎస్ 108 క్రింద వర్తించునట్లుగా సెగ్మెంట్ వారిగా రిపోర్టింగ్ వేరుగా ఇవ్వబడినది.
5. సెబీస్ సర్క్యులర్ నెం.సిఐఆర్/సిఎఫ్‌డి/సిఎండి/15/2015 తేది.30 సెప్టెంబర్, 2015లో పేర్కొన్న ఆడిట్‌చేయని త్రైమాసికం ఫలితాల ఫార్మాట్ అనునది ఐఎన్‌డి ఏఎస్‌తో అనుసరించి అవసరమైన కంపెనీలకు వర్తించు కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ 3 (డివిజన్ 3)లో సెబీస్ సర్క్యులర్ తేది.5 జులై, 2016కు అవసరమైనట్లుగా మార్పులు చేయబడినవి.
6. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం, సంవత్సరం చివరన కన్సాలిడేటెడ్ ఫలితాలు ప్రచురించుటకు మరియు త్రైమాసిక ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఫలితాలను ప్రచురించుటకు కంపెనీ ఆమోదించింది.
7. అవసరమైనచోట పరిగణించుటకు గత సంవత్సరం/ కాలవ్యవధిలోని సంబంధిత అంకెలు రీ-గ్రూప్ చేయబడినవి.

for Sri KPR Industries Limited
సం/-
ఎస్. కిషన్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00038966

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 14-11-2024

దేశానికి కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

- అప్రజాస్వామిక ధోరణిని ప్రజలు అంగీకరించరు
- విభజన హామీలు విస్మరించిన కేంద్రం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య
- డోర్నకల్‌లో సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా మహాసభ ప్రారంభం

బీజేపీతో రేవంత్, కేసీఆర్ లాలూచీ కుస్తీ తగదు



నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో పెరుగుతున్న పేదరికం, నిరుద్యోగం, ఆకలి, అప్రజాస్వామిక విధానాల నుంచి ప్రజలకు దారి, ప్రత్యామ్నాయం చూపేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. బీజేపీతో రేవంత్, కేసీఆర్ లాలూచీ కుస్తీ తగదని, పాలకులు అవలంబిస్తున్న అప్రజాస్వామిక విధానాల్ని ప్రజలు అంగీకరించరని చెప్పారు. సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభ శనివారం డోర్నకల్‌లోని బిషప్ అజరయ్య ఫంక్షన్‌హాల్‌లో వై.వెంకటయ్య ప్రాంగణంలో ప్రారంభమైంది. అంతకుముందు డోర్నకల్‌లో ఎన్టీఆర్ చౌరస్తా నుంచి మహాసభ ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు వెన్నం కృష్ణారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీతారాం ఏచూరీ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, గునిగంటి రాజన్న, అల్వాల సత్యవతి, భానోత్ సీతారాం, దుడ్డేల రామ్మూర్తి అధ్యక్షవర్గంగా వ్యవహరించిన సభలో వీరయ్య మాట్లాడారు.

రాష్ట్రంలో అహంకారం, అహంభావం, అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా.. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో ప్రజలు కేసీఆర్‌ను ఓడించి రేవంత్‌రెడ్డికి పట్టం కట్టారని వీరయ్య నిలబడతారని చెప్పారు. ఆగస్టు 15కల్లా రైతులందరికీ రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ఒట్లేసి చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి హామీ ఏమైందని ప్రశ్నించారు. రూ.18వేల కోట్లు మాత్రమే మాఫీ అయ్యాయని తెలిపారు. రైతుబంధుపై మంత్రులు విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున గ్రూప్-1 యువత నాలుగు రోడ్లపై నిరసన వ్యక్తం చేసినా.. ఆ రిజర్వేషన్ సమస్య పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో కోటి మంది కార్మికులకు వేతనాల పెంపు జీవో రాలేదని అన్నారు.

కేంద్ర మంత్రుల మాటలు విడ్డూరం

మరోవైపు బండి సంజయ్, కిషన్ రెడ్డి కేంద్ర మంత్రులుగా ఉండి ఏమీ తెలియదన్నట్టు ప్రజల సమస్యలపై తిరుగుబాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 11 ఏండ్లుగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఐదేండ్లుగా కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి రాష్ట్ర సమస్యలను విస్మరించారని అన్నారు. తెలంగాణ విభజన హామీలను పూర్తిగా విస్మరించారన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, మానుకోట బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన విశ్వవిద్యాలయాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్, నేడు సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ నరేంద్ర మోడీతో లాలూచీ కుస్తీ పడుతున్నారని విమర్శించారు. విభజన హామీలపై 11 సంవత్సరాలైనా అతీగతి లేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి రాష్ట్రంలో బొగ్గు గనులను అమ్మడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, సీనియర్ నాయకులు జి.రాములు, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, శెట్టి వెంకన్న, అల్వాల రాజన్న, ఆకుల రాజు, కందునూరి శ్రీనివాస్, డోర్నకల్ మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్, మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు బీఆర్ వీరస్వామి పాల్గొన్నారు.

చెప్పారు. ఎన్నికల్లో ఆరు గ్యారంటీల గురించి చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల అనంతరం ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారని అన్నారు. అధికారంలోకొచ్చి ఏడాది కావస్తున్నా హామీల అమలులో విఫలమవుతోందని విమర్శించారు. ప్రగతి భవనం చుట్టూ కంచె ధ్వంసం చేసి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించామని చెబుతూ.. మహబూబా బాద్ పట్టణంలో కలెక్టరేట్ వెనుక పేదలు వేసుకున్న గుడిసెలను అప్రజాస్వామికంగా ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల గుడిసెలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం 18 సార్లు ధ్వంసం చేయగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే చేస్తోందన్నారు. హనుమకొండ, కోరుట్ల, జనగామ, జగిత్యాలలో పేదలు వేసుకున్న గుడిసెలను రాత్రికి రాత్రే కూల్చేశారని, తమ కార్యకర్తలను అరెస్టు చేసి జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌రెడ్డికి తప్పదని హెచ్చరించారు.

వికారాబాద్ జిల్లాలో రైతులు ఫార్మాసిటీకి వ్యతిరేకంగా ఉద్యమించారని, భూములు ఇవ్వడానికి రైతులు సిద్ధంగా లేరని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఇలాగే మల్లన్నసాగర్‌లో బలవంతంగా భూములు లాక్కుంటే రైతులు తిరగబడ్డారని అన్నారు. పాలకుల ప్రజావిధానాలకు వ్యతిరేకంగా రోడ్డు మీదికి వచ్చిన ప్రజలకు ఎర్రజెండాలు ఇస్తామని, వారికి అండగా కమ్యూనిస్టులు

రాష్ట్రంలో బ్లాక్‌మెయిల్ రాజకీయాలు..

కేసీఆర్, కేటీఆర్ అధికారంలో ఉన్నంతకాలం అప్రజాస్వామికంగా వ్యవహరించి ఓడిపోగానే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వీరయ్య అన్నారు. నాటి తప్పులను నేడు వారు ఒప్పుకోవాలని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. అటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అవినీతిపై ఆధారాలు ఉంటే కేసులు పెట్టి జైలుకు పంపాలని, బెదిరింపులు ఎందుకని ప్రశ్నించారు.



ప్రధానికి మతి పోయిందేమో..

- మేం ఏది మాట్లాడితే ఆయన అదే చెప్తున్నారు : మహారాష్ట్ర సభలో మోడీపై రాహుల్ విసుర్లు

ముంబయి : ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ లాగానే ప్రధానికీ మతిపోయిందని అన్నారు. ఈ మధ్య మేం ఏది మాట్లాడితే మోడీ కూడా అదే మాట్లాడుతున్నారనీ, బహుశా ఆయనకు జ్ఞాపకశక్తి నశించి ఉంటుందని రాహుల్ తెలిపారు. "ఇటీవల మోడీ స్పీచ్ విన్నట్టు నా చెల్లి నాతో చెప్పింది. ఈ మధ్యన మేమేం మాట్లాడినా ఆయనా అదే చెప్తున్నారని తెలిపింది. బహుశా ఆయనకు మెమొరీ లాస్ అయిందేమో. జో బైడెన్ సైతం జెలెన్ స్కీ వస్తే రష్యా ప్రెసిడెంట్ పుతిన్ వచ్చినట్టు చెప్పారు. ఆయనలాగే మన ప్రధానికి కూడా మతి పోయిందేమో" అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార సభలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

అక్టోబర్‌లో అమాంతంగా..

- 86 శాతం పెరిగిన బియ్యం ఎగుమతులు
- ఒక బిలియన్ డాలర్‌ను దాటిన వైనం
- రూ.8870 కోట్లకు పైనే..
- కేంద్రం సమాచారం



న్యూఢిల్లీ : దేశంలో రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరుగొచ్చన్న అంచనాల నడుమ భారత బియ్యం ఎగుమతులు పెరిగాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో ఈ పెరుగుదల 86 శాతంగా నమోదైంది. అలాగే, ఒక బిలియన్ డాలర్ మార్కును దాటింది. మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాచారం ఈ విషయాన్ని వెల్లడించింది. అక్టోబర్‌లో బియ్యం ఎగుమతుల విలువ రూ.8874.81 కోట్లుగా ఉన్నది. గతేడాది ఇదే సమయంలో ఇది రూ.4776.98 కోట్లకు పైగా అంటే, ఈ సారి పెరుగుదల 85.79 శాతం కావటం గమనార్హం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బియ్యం ఎగుమతుల విలువ దాదాపు 5,862.96 కోట్లుగా ఉన్నది. ఈ ఏడాది సెప్టెంబర్ 28న కేంద్రం నాన్-బాస్మతీ వైట్ రైస్ ఎగుమతిపై నిషేధాన్ని ఎత్తివేసింది. అయితే, కనీస ఎగుమతి ధర (ఎంఈపీ)ని టన్నుకు రూ.41,395గా విధించింది. ఆ తర్వాత అక్టోబర్ 23న ఈ పరిమితిని కూడా కేంద్రం తొలగించింది. సెప్టెంబర్ 27న, నాన్-బాస్మతి వైట్ రైస్‌పై 20 శాతం ఎగుమతి సుంకాన్ని కేంద్రం తీసేసింది. అలాగే, మూడు కేటగిరీల బియ్యంపై ఎగుమతి సుంకాన్ని సగానికి తగ్గించింది. ఆ తర్వాత అక్టోబర్ 22న సుంకాన్ని సున్నాకు చేసింది.

అక్టోబర్ నెలలో బియ్యం ఎగుమతుల్లో పెరుగుదలతో.. 2024-25 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఏడు నెలలో (ఏప్రిల్-అక్టోబర్) మొత్తం బియ్యం ఎగుమతి.. 5.27 శాతం పెరుగుదలను చూసింది. మొత్తం ఎగుమతి విలువ దాదాపు రూ.52,130.96 కోట్లు.. గతేడాది ఇదే సమయంలో ఈ విలువ దాదాపు రూ.49,500.92 కోట్లుగా నమోదు కావటం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో భారత మొత్తం బియ్యం ఎగుమతుల విలువ రూ.44,734.31 కోట్లుగా ఉంటే.. అది ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి రూ.43,253.24 కోట్లకు పడిపోయింది. అంటే, ఈ తగ్గుదల 3.33 శాతం.

వరి ఉత్పత్తిలో భారత్, చైనాలది పైచేయి

ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారు, ఎగుమతిదారుగా ఉన్నది. భారత్, చైనాలు కలిసి ప్రపంచ బియ్యం ఉత్పత్తిలో సగం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. బియ్యం విషయంలో చైనా అతిపెద్ద వినియోగదారు కాగా.. ఎగుమతుల్లో మాత్రం చిన్నదే. యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (యూఎస్‌డీఏ) సమాచారం ప్రకారం.. గతేడాది ప్రపంచ మొత్తం బియ్యం ఎగుమతుల్లో భారత వాటా 33 శాతం (17 మిలియన్ టన్నులు)గా ఉన్నది. నాన్-బాస్మతి వైట్ రైస్ ఎగుమతులపై నిషేధానికి ముందు 2022లో ఇది 40 శాతంగా ఉన్నది. ప్రపంచ రైస్ మార్కెట్‌లో భారత్‌కు థాయ్‌లాండ్, వియత్నాంలు ప్రధాన పోటీదారుగా ఉన్నాయి. గతేడాది వర్షాభావ పరిస్థితులు, వరి ఉత్పత్తిలో స్వల్ప తగ్గుదల వంటి కారణాలతో భారత్ బియ్యం ఎగుమతులపై నిషేధం విధించింది. అయితే, 2024-25 ఖరీఫ్ సీజన్‌లో వరి ఉత్పత్తి రికార్డు స్థాయిలో 119.93 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా. ఇది గతేడాది (113.26 మిలియన్ టన్నులు) కంటే 6.67 మిలియన్ టన్నులు (5.89 శాతం) అధికం. దీంతో ప్రభుత్వం ఇప్పుడు బియ్యం ఎగుమతులకు మార్గం కల్పించింది.

జీశాట్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లనున్న ఫాల్కన్-9

- స్పేస్‌ఎక్స్‌తో తొలిసారిగా ఇస్రో జట్టు..!



న్యూఢిల్లీ : భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) త్వరలో శాటిలైట్‌ని నింగిలోకి పంపనున్నది. ఇటీవల వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఇస్రో తొలిసారిగా.. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ సహాయం తీసుకోనున్నది. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ సహాయంతో భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టాలని యోచిస్తున్నది. ఇటీవల ఇస్రో పలు దేశాలకు చెందిన రాకెట్లను నిర్దిత కక్షలో ప్రవేశపెడుతూ.. భారీగానే ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నది. తాజాగా భారత్‌కు చెందిన శాటిలైట్‌ని అంతరిక్షంలోకి స్పేస్‌ఎక్స్ కంపెనీని సహాయం కోరుతున్నది. ఇస్రో భారీ ఉపగ్రహాలను మార్క్-3 ద్వారా నింగిలోకి తీసుకెళుంది. మార్క్-3 రాకెట్ 4వేల కిలోల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే భూస్థిర కక్ష్యలో ప్రవేశపెట్టే సామర్థ్యం ఉంది. అయితే, ఇస్రో కమ్యూనికేషన్ శాటిలైట్ అయిన జీశాట్ ఎన్2ని నింగిలోకి తీసుకెళ్లాల్సి ఉంది. ఈ రాకెట్ బరువు 4700 కిలోల బరువు ఉంటుంది. ఈ క్రమంలో స్పేస్‌ఎక్స్ సహాయం కోరుతున్నది. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ జీశాట్-ఎన్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. స్పేస్‌ఎక్స్ రాకెట్‌ని ఉపయోగించుకొని ఇస్రో చేపడుతున్న తొలి వాణిజ్యపరమైన ఉపగ్రహ ప్రయోగం ఇదేకావడం విశేషం. జీశాట్-ఎన్2 శాటిలైట్ విమానాల్లో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఉపయోగపడుతుంది. అలాగే, భారత్‌లోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్‌ని విస్తరించనున్నది.

26న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆందోళనలు



వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు భాగస్వామ్యం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని మోడీ సర్కార్ కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జరిగే కార్మిక, రైతు ఉమ్మడి ఆందోళనలో వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు కూడా భాగస్వామ్యం కానున్నారు. వ్యవసాయ కార్పొరేటీకరణ, శ్రామిక ప్రజల జీవనోపాధిపై దాడిని నిరోధించడానికి కార్మిక, రైతుల ఐక్యతను బలోపేతం చేయడం కోసం ఐక్యంగా పని చేయడానికి ఎస్‌కెఎం, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ, కౌలు రైతు సంఘాలు కట్టుబడి ఉన్నాయని ఆయా సంఘాల నేతలు ప్రకటించారు.శనివారం నాడిక్కడ హరి కిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘాల వేదిక, కౌలు రైతుల సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) సంయుక్త సమావేశం జరిగింది. వి.ఎస్. నిర్మల్ (బికెఎంయు), డాక్టర్ దర్శన్ పాల్ (ఎస్‌కెఎం) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం 18 మంది ఆయా సంఘాల నేతలు మాట్లాడారు. ఈ సమావేశంలో కార్మికులు, రైతులు సంయుక్తంగా తలపెట్టిన దేశవ్యాప్త ఆందోళనలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించారు.ఈ ఆందోళనలోని డిమాండ్లలో కనీస వేతనం, అందరికీ ఉపాధి, 200 రోజుల పని, ఉపాధి హామీ కింద రోజు వారీ వేతనం రూ.600, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్), ధరల నియంత్రణ వంటి డిమాండ్లు ఉన్నాయి. వ్యవసాయ కార్మికులు, కౌలు రైతుల కోసం చట్టం చేయాలని, సామాజిక వివక్ష, హింసను అంతం చేయాలని, వ్యవసాయ ఉత్పత్తి, సేకరణ, నిల్వ, అగ్రో-ప్రాసెసింగ్, సహకార సంఘాలను అభివృద్ధి చేయడం వంటి డిమాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని ఆయా సంఘాల నేతలు నిర్ణయించారు. కార్మికులకు కనీస వేతనం, పంటలకు కనీస మద్దతు ధర హామీ ఇచ్చే శ్రామిక ప్రజల అభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానాలతో అందరికీ ఉపాధి, సామాజిక భద్రత కల్పించా లని కోరారు. ఈ సమావేశంలో హన్నన్ మొల్లా (ఏఐకేఎస్), బి.వెంకట్ (ఏఐఎడబ్ల్యూయూ), ప్రేమ్ సింగ్ గెహ్లోట్ తదితరులు పాల్గొన్నారు.

రోదనల మధ్య స్వాగత సత్కారాలా?

(మొదటిపేజీ తరువాయి)

అప్రమత్తమయ్యారు. అక్కడ విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆ ప్రదేశాన్ని శుభ్రం చేశారు. ఉప ముఖ్యమంత్రికి స్వాగత సత్కారాలు ఏర్పాటు చేయడానికి సర్వం సిద్ధం చేశారు. దీనికి సంబంధించిన ఓ వీడియో సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొట్టింది. దీనిపై రాజకీయ పార్టీల నేతలు, సోషల్ మీడియా యూజర్లు మండిపడుతున్నారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చే వారికి ఘనంగా స్వాగతం పలకడమేమిటని ప్రశ్నించారు. జరిగిన దారుణంపై ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, పాలనా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. 'వీడియో చూసి దిగ్భ్రాంతి చెందాను. ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన కోసం ఆస్పత్రి అధికారులు ఏర్పాట్లు చేయడంలో ఎలా తలమునకలవుతారు? ఈ విషాద ఘటనపై ప్రభుత్వంలో చలనం లేనట్లు కన్పిస్తోంది' అని వినోద్ చంద్ర అనే వ్యక్తి ఎక్స్‌లో తన అసహనం వ్యక్తం చేశారు. ఝాన్సీ ఆస్పత్రికి దారితీసే రోడ్డును తళతళలాడేలా శుభ్రం చేశారని, ఇది సిగ్గులేని తనానికి నిదర్శనమని కాంగ్రెస్ మండిపడింది. 'ఇంతకంటే సిగ్గులేనితనం మరేముంటుంది? ఓ వైపు చిన్నారులు సజీవ దహనమయ్యారు. వారి కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. మరోవైపు ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు రోడ్డుపై సున్నం చల్లుతున్నారు. ఇది ప్రభుత్వంలో కదలిక లేదన్న విషయాన్ని బయటపెడుతోంది. పిల్లలు అగ్ని ప్రమాదంలో చనిపోతే ప్రభుత్వం దానికి మసిబూసి మారేడుకాయ చేస్తోంది. యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఉత్తరప్రదేశ్‌లో పుట్టడమే పిల్లలు చేసుకున్న తప్పిదం' అని కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి షానవాజ్ ఆలం ధ్వజమెత్తారు. ఆస్పత్రి ప్రాంగణంలో అపరిశుభ్రత తాండవిస్తోందని, ఉప ముఖ్యమంత్రి రాకకు ముందే దానిని శుభ్రం చేశారని కాంగ్రెస్ తెలిపింది. కాగా స్వాగత సత్కారాలపై దుమారం రేగడంతో యూపీ ఉప ముఖ్యమంత్రి వివరణ ఇచ్చారు. ఇది గర్హనీయమని, తనకు దిగ్భ్రాంతి కలిగించిందని చెప్పుకొచ్చారు. వీడియో తీసిన వారిపై చర్య తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించానని అన్నారు.

విపత్తు బాధితులకు కేంద్రం ద్రోహం

- 19న వాయనాడ్‌లో హర్తాళ్

కల్పేట: ముండక్కై-చురల్‌మల కొండచరియల విపత్తు బాధితులకు కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహం, అన్యాయానికి వ్యతిరేకంగా 19న(మంగళవారం) వాయనాడ్‌లో ఎల్‌డిఎఫ్ హర్తాళ్ చేపట్టనున్నట్లు ప్రకటించారు. కొండచరియలు విరిగిపడిన ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలన్న కేరళ డిమాండ్‌ను తిరస్కరించడం, ప్రత్యేక సహాయ నిరాకరణకు నిరసనగా ఈ హర్తాళ్ చేపట్టింది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హర్తాళ్ ఉంటుందని ఎల్‌డీఎఫ్ జిల్లా కన్వీనర్ సీకే శశీంద్రన్ ప్రకటించారు. యూడీఎఫ్ కూడా 19న హర్తాళ్ ప్రకటించింది.

హైదరాబాద్‌లో నటి కస్తూరి అరెస్ట్

- రాత్రి చెన్నైకి తీసుకెళ్లిన తమిళనాడు పోలీసులు



(ఫైల్)

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

తెలుగు మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నటి కస్తూరిని శనివారం రాత్రి హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని పుప్పాల్‌గూడలో గల ఒక అపార్ట్‌మెంట్‌లో నటి కస్తూరి ఉన్నట్టు సమాచారమందటంతో స్థానిక పోలీసుల సహాయంతో తమిళనాడు పోలీసులు వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 3న చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన రాజుల వద్ద పరిచారికలుగా తెలుగు మహిళలు పని చేసేవారంటూ ఆమె చేసి అసభ్యకర వ్యాఖ్యానాలు కలకలం రేపాయి. దీనిపై ఆగ్రహించిన తమిళ, తెలుగు సంఘాలు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో నటి కస్తూరిపై అక్కడి పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. దాంతో తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ కోసం చెన్నై హైకోర్టులో ఆమె వేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు తోసిపుచ్చారు. ఆమె చేసిన వ్యాఖ్యానాలు అత్యంత అసభ్యకరమైనవని పేర్కొంటూ, ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన నటి కస్తూరి కోసం తమిళనాడుతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో పోలీసులు వెతకటం ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ఆమె పుప్పాల్‌గూడలో ఉన్నట్టు సమాచారమందటంతో తమిళనాడు పోలీసులు వచ్చి అరెస్ట్ చేసి చెన్నైకి తీసుకొని వెళ్లినట్టు నగర పోలీసులు తెలిపారు.

యూపీ అగ్ని ప్రమాద మృతులకు పలువురు ప్రముఖుల సంతాపం

లక్నో : యూపీలోని ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో నవజాత శిశువుల మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు. " యూపీలోని ఝాన్సీలోని మహారాణి లక్ష్మీ బాయి మెడికల్ కాలేజీలో జరిగిన ప్రమాదంలో చాలా మంది నవజాత శిశువులు మరణించారనే వార్త చాలా హృదయ విదారకంగా ఉంది. గాయపడిన చిన్నారులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారకులైన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఝాన్సీలోని మెడికల్ కాలేజీలో జరిగిన ప్రమాదంలో అమాయక పిల్లలు మరణించారనే వార్త చాలా బాధాకరమని ఖర్గే ఎక్స్ వేదికగా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఝాన్సీ జిల్లాలోని మెడికల్ కాలేజీలోని పిల్లల వార్డులో అగ్నిప్రమాదం సంభవించి 10 మంది పిల్లలు మరణించగా, గాయపడిన మరో 16 మంది ప్రాణాలతో పోరాడుతున్నారు.

చిన్నారుల మతి పట్ల ప్రధాని మోడీ శనివారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మోడీ ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంఓ) ద్వారా ఎక్స్ లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. "హృదయ విదారకం! యూపీలోని ఝాన్సీ మెడికల్ కాలేజీలో జరిగిన అగ్ని ప్రమాదం హృదయవిదారకంగా మారింది. ఇందులో తమ అమాయక పిల్లలను కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి. ఈ అపారమైన నష్టాన్ని భరించే శక్తిని వారికి ఇవ్వాలని నేను భగవంతుడిని ప్రార్థిస్తున్నాను"అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా కూడా నవజాత శిశువుల మృతి పట్ల సంతాపం తెలిపారు. "నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో అగ్నిప్రమాదం కారణంగా పది మంది పిల్లలు మరణించిన షాకింగ్ న్యూస్ వచ్చింది. ఈ మహా విషాద సమయంలో సంతాపం, ఓదార్పు మాటలు వ్యర్థం. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మేము కుటుంబం, తల్లిదండ్రులకు అండగా ఉంటాం" అని ఆమె ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ ఘటనపై అఖిలేష్ యాదవ్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసారు.



రాహుల్, అమిత్ ప్రసంగాలపై కాంగ్రెస్, బీజేపీకి ఈసీ నోటీసులు

న్యూఢిల్లీ : మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్లు రాహుల్ గాంధీ, అమిత్ షా చేసిన ప్రసంగాలపై వివరణ ఇవ్వాల్సిందిగా ఎన్నికల కమిషన్ శనివారం కాంగ్రెస్, బీజేపీ అధ్యక్షులకు నోటీసులు జారీ చేసింది. ఇరువురు నేతల వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈసీ ఈ నోటీసులు జారీ చేసింది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట లోగా ఈసీకి వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. రాహుల్‌పై ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. ఈ నెల 6న ముంబయిలో రాహుల్ ప్రసంగిస్తూ మహారాష్ట్రకు వస్తున్న అవకాశాలను ఇతర రాష్ట్రాలు దొంగిలిస్తున్నాయని ఆరోపించారని ఆ ఫిర్యాదులో తెలిపారు. ఇది మహారాష్ట్ర యువతను రెచ్చగొట్టడమే అవుతుందని ఆరోపించారు. దీనికి ప్రతిగా హోం మంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. ఈ నెల 12న ధన్‌బాద్‌లో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలపై అమిత్ తప్పుడు, హానికరమైన, నిందాపూర్వకమైన ఆరోపణలు చేశారని చెప్పింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు వ్యతిరేకమని, అవి దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని అమిత్ ఆరోపించారని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల నుండి రిజర్వేషన్లను గుంజుకొని వాటిని మైనారిటీలకు కట్టబెట్టేందుకు జార్ఖండ్‌లో కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని కూడా అమిత్ ఆరోపించారు. కులం, మతం ప్రాతిపదికన ఓటర్లను రెచ్చగొట్టడమే అమిత్ ప్రకటన వెనుక ఉన్న ఏకైక ఉద్దేశమని కాంగ్రెస్ తన ఫిర్యాదులో ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఈ నగరాలకు ఏమైంది..?

చెరువులు, చెట్లు, అడవులు, వాగులు, వంకలు ఆక్రమణల పాలవుతున్నాయి. అడవుల్లో వుండాల్సిన జంతువులు.. జనవాసాల్లోకి చొరబడుతున్నాయి. కుండపోత వర్షాలు, భరించలేని ఎండలు సర్వసాధారణ మయ్యాయి. ప్రకృతి విపత్తుకి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని పర్యావరణవేత్తలు తేల్చేస్తున్నారు. అయినా, ప్రకృతిని ప్రకృ తిలా వుండనీయడం లేదు. నగరీకరణ, సుందరీకరణ పేరుతో ప్రకృతి సహజత్వం విధ్వంసమౌతోంది. ఇప్పటికీ ఈ మహానగరాల్లో దశాబ్దాల నాటి డ్రెయినేజీ వ్యవస్థే కొనసాగుతోంది. వేసవిలోచెమట్లు కారే రద్దీ, వానాకాలంలో ఒళ్లంతా బురద పూసే నీటి గుంటలు తప్ప పెరుగుతున్న జనాభాకనుగుణంగా మౌలిక వసతుల్లో మార్పులుండటం లేదు.





సంపాదకీయం

అది ఒక వైభవోజ్జ్వల మహాయుగం- వల్లకాటి అధ్వాన్న శకం, వెల్లివిరిసిన విజ్ఞానం- బ్రహ్మజెముడులా అజ్ఞానం, భక్తి విశ్వాసాల పరమపరిధవం- పరమ పాషండాల ప్రల్లద కల్లోలం, స్వర్గానికి రాచబాట పుచ్చుకున్న జనం- నడుస్తున్నారు నరకానికి సూటిగా, అరుస్తున్నారు అధికార కంఠాలు, అంతా అమోఘంగా వుందని' అంటూ ఫ్రెంచి విప్లవం సమయంలో రెండు మహా నగరాల స్థితిగతులను చార్లెస్ డికెన్స్ 'ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్' (రెండు మహానగరాలు) నవలలో కవితాత్మకంగా వర్ణిస్తాడు. 'భారతదేశంలోని మహానగరాల నేటి దుస్థితి నాటి పరిస్థితికి ఏమాత్రం తీసిపోదు' అంటారు ఈ నవలను అనువదించిన తెన్నేటిసూరి. అది చెన్నయ్ అయినా, హైదరాబాదైనా, బెంగళూరైనా వానలు పడితే చెరువులు. వానల్లేకున్నా ట్రాఫిక్ చెరువులు. వాయుకాలుష్యంతో ఢిల్లీ అతలాకుతలమ వుతున్నది. ప్రతిసారీ ముంబైలో వచ్చే వరదలకు జనజీవనం స్తంభించిపోతున్నది.

ఎక్కడైనా నగరాల విస్తరణ, పురోగమనం.. అక్కడి అసంఖ్యాక శ్రామికులు చెల్లించే జీవన మూల్యాల ఫలితమే. ఈ నగరాలే మానవ నాగరికతా వికాసాన్ని కాలగమనంలో ఆయా దశల్లో ప్రతిఫలిస్తాయి. మరికొన్ని కాలానికి సాక్షిగా నిలిచాయి. మహానగరాల జీవితం- ఆ దేశపు చరిత్ర-సంస్కృతితో పెనవేసుకొని వుంటుంది. అలాంటి మహానగరాల్లో దేశరాజధాని ఢిల్లీ సహా కోల్‌కత్తా, ముంబాయి, బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్ వంటివి చాలానే వున్నాయి. ఈ మహానగరాల చరిత్ర, కీర్తి పేరుకు మాత్రమే.. ఇక్కడి జీవనం మహానరకం. ఈ నగరాలను విశ్వనగరాలుగా తీర్చిదిద్దాలనుకుంటున్నాయి మన ప్రభుత్వాలు. కానీ, చిన్నపాటి వర్షాలను, ఓ మోస్తరు ఎండలను కూడా తట్టుకోలేక విశ్వగురువుల కలలు గాలిబుడగల్లా పేలిపోతున్నాయి. మ్యాన్‌హోల్స్ నోళ్లు తెరుస్తున్నాయి. కొన్ని నగరాల్లో పడవలు వాడాల్సివస్తోంది. సంపన్నుల విలాసవంతమైన భవనాలు కూడా నీళ్లలో చిక్కుకుంటున్నాయి. అసలు ఈ మహానగరాలకు ఏమైంది? ఎందుకిలాంటి పరిస్థితి ఏర్పడుతోంది?

మహానగరాలు అనగానే మనకు గుర్తొచ్చేది ఆకాశాన్నంటే భవనాలు, అపార్ట్‌మెంట్‌లు, కాంక్రీట్ రోడ్లు. "ఇది అత్యంత మంచికాలం..ఇది అత్యంత చెడ్డకాలం" అన్న ప్రారంభ వాక్యాలతో 'టేల్ ఆఫ్ టూ సిటీస్' ప్రారంభమవుతుంది. ఆ నవల్లో డికెన్స్ రాసింది రెండు దేశాల్లోని రెండు రాజధాని పట్టణాల గురించి. మనం ఇక్కడ స్పృశిస్తున్నది ఒకే దేశంలోని వివిధ పట్టణాల గురించి! అన్నింటిదీ ఒకటే బాధ. అన్నిటికీ ఒకే గాథ! చెరువులు, చెట్లు, అడవులు, వాగులు, వంకలు ఆక్రమణల పాలవుతున్నాయి. అడవుల్లో వుండాల్సిన జంతువులు.. జనవాసాల్లోకి చొరబడుతున్నాయి. కుండపోత వర్షాలు, భరించలేని ఎండలు సర్వసాధారణ మయ్యాయి. ప్రకృతి విపత్తుకి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని పర్యావరణవేత్తలు తేల్చేస్తున్నారు. అయినా, ప్రకృతిని ప్రకృ తిలా వుండనీయడంలేదు. నగరీకరణ, సుందరీకరణ పేరుతో ప్రకృతి సహజత్వం విధ్వంసమౌతోంది. ఇప్పటికీ ఈ మహానగరాల్లో దశాబ్దాల నాటి డ్రెయినేజీ వ్యవస్థే కొనసాగుతోంది. వేసవిలో చెమట్లు కారే రద్దీ, వానాకాలంలో ఒళ్లంతా బురద పూసే నీటి గుంటలు తప్ప పెరుగుతున్న జనాభాకనుగుణంగా మౌలిక వసతుల్లో మార్పులుండటం లేదు.

'నా నగరాన్ని మహాసముద్రంలో చేపల్లా నిండిపోనీ జనంతో' అంటాడు కులీ కుతుబ్‌షా నాలుగు శతాబ్దాల మహానగరం హైదరాబాద్‌ను ఉద్దేశించి. పరిధిని మించి పెరిగిన జనాభాకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించలేకఇప్పుడు తలబాదుకుంటున్నారు. మిగతా నగరాల పరిస్థితి కూడా దీనికి భిన్నంగా ఏమీ లేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో బహిరంగంగా చెత్తవేయడం నేరం. కానీ, మన దేశంలో పట్టించుకునే నాధుడే లేడు. 'మహానగరాన్ని నిర్మించిన/ నిర్మిస్తున్న మనుష్యుల/ మమతలు తినేసిన ఉప్పుగాలి/ అంతశ్చైతన్యాన్ని అంతం చేసి నవ్వుకున్న నగరం/ పెరుగుతూంది/ నిశ్చయంగా విస్తరిస్తూంది' అంటారు కవి నిఖిలేశ్వర్. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి. ప్రకృతి వనరులను కార్పొరేట్ శక్తులు చెరపట్టకుండా కాపాడుకోవాలి. అప్పుడే మన మహానగరాలు విశ్వనగరాలుగా శిరమెత్తుతాయి.

విద్వేష వివాదాలు, విశాల ప్రయోజనాలు!



తెలకపల్లి రవి

మీడియా వికృత పోస్టులు, నేతల విద్వేష ప్రసంగాలతో దేశంలో రాజకీయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. వ్యక్తిగత అసభ్యత, కుల మత తత్వాలను రెచ్చగొట్టడం, కుటుంబాలను, మహిళలను కించపర్చడం నిత్యకృత్యంగా మారుతున్నాయి. పాలకవర్గ పార్టీలు తాము అధికారంలో వుంటే ఒక విధంగా, ప్రతిపక్షంలో వుంటే మరో విధంగా స్పందిస్తున్నాయి.మీడియాపై వారికివున్న పట్టును బట్టి దేన్ని పెద్దది చేయాలి? ఏది పక్కకు తోసేయాలి అన్నది కూడా ఆ ప్రకారమే జరిగిపోతున్నది. సాధారణ ప్రజానీకం, ఆలోచనాపరులు, ప్రజాస్వామిక వాదులకు మాత్రం ఈ వాతావరణం దుర్భరంగా మారుతున్నది. కొత్త ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లోనైతే టీడీపీ-జనసేన కూటమికీ వైసీపీకి మధ్య దీనిపై కురుక్షేత్రమే నడుస్తున్నది. రోజూ కేసులు, అరెస్టులు, దాడులు, ప్రతిదాడులతో ప్రకంపనలు సాగుతున్నాయి.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియాపై ప్రత్యేక అధ్యయనానికి పిలుపునిచ్చారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సర్కారు ఏకంగా ఒక చట్టమే తెస్తానంటున్నది. మాజీ ముఖ్యమంత్రి జగన్, ఆయన వైసీపీ ఇదే సమస్యగా మాట్లాడుతున్నారు. రెండు పార్టీలు వాటి శ్రేణులు అవతలివారినే దోషులుగా చూపిస్తూ తాము చేసినవన్నీ సరైనవన్నట్టు వ్యవహరి స్తున్నాయి. జాతీయ స్థాయిలోనూ బీజేపీ మత రాజకీయాలు,ఆయా రాష్ట్రాల పరిస్థితిని బట్టి విభిన్న రాజకీయ శక్తులు కూడా ఇదే తరహాలో పావులు కదుపుతున్నాయి. వీటన్నిటి మధ్యలో మీడియా, సోషల్ మీడియాల అర్థమే మారిపోతున్నట్టు కనిపిస్తున్నది.మరోవైపు ఈ పేరుతో మీడియా స్వేచ్ఛపైనే దాడిచేసే ధోరణులూ పెరగడం కూడా ఆందోళన కలిగిస్తుంది.

'అసభ్య' యుద్ధం

ఏపీలో ఎన్నికలకు బాగా ముందునుంచే రెండు ప్రధాన పాలకపార్టీలు పోటాపోటీగా సోషల్ మీడియా సమ్మేళనాలు జరిపి యుద్ధానికి సిద్ధం చేశాయి.పాలక వైసీపీపైన, ముఖ్యమంత్రి జగన్ పోకడలపైనా తీవ్రమైన విమర్శలు, ఆరోపణలు నడిచాయి. అప్పటి ఎంపీ రఘురామకృష్ణరాజు, తెలుగుదేశం ప్రతినిధులు కొందరు తనను అవమానించారంటూ వైసీపీ ప్రభుత్వం అరెస్టులు చేయడం,కస్టడీలో చిత్రహింసలు దేశవ్యాపిత చర్చకూ కేసులకూ కారణమైనాయి.ఈ కేసుల నేపథ్యంలో హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులపైనా అభ్యంతరకరపోస్టులు నడవడంతో న్యాయస్థానాలు కూడా ఆగ్రహోదగ్రమ య్యాయి. ప్రతిపక్ష నేత చంద్రబాబు సతీమణిపై హీనమైన నిందలు వేసిన మాజీ టీడీపీ కమ్ వైసీపీ సభ్యుడి నిర్వాకాన్ని ఖండించకపోగా సభ వేదికపై పరోక్షంగా పాలకపక్షం వంతపాడటంతో ఆయన సభను బహిష్కరి స్తున్నట్టు ప్రకటించారు. ఆ సమయంలో ఆయన కన్నీళ్లు పెట్టుకున్న చిత్రాన్ని వైసీపీ దాదాపు ఒక చిహ్నంలాగా వైసీపీ మీడియా ఎన్నికల పొడుగునా వాడింది. మరో వైపు వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరి అధ్యక్షపదవి చేపట్టి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేశారు. అదే సమయంలో చంద్రబాబు అరెస్టు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఓట్లు చీలకుండా చూస్తానని ప్రకటించడం, బీజేపీని కూడా కలుపుకోవడంతో ఎన్‌డిఎ పెద్ద విజయం సాధించింది. అంతకుముందే పవన్ వివాహంపై వికృతదాడి చేస్తున్న వైసీపీ తర్వాత షర్మిల పైనా దాడి ప్రారంభించింది. ఆఖరుకు విజయమ్మ షర్మిలపైన కూడా దారుణమైన పోస్టులు సోషల్ మీడియా నుంచి వెలువడ్డాయి. ఛానళ్లు కూడా అటోఇటో విడిపోయి ఒకరినొకరు బహిష్కరించు కుని తమ వేదికలపై తమకు అనుకూలంగా ప్రచారాలు చేసుకోవడంతో అసలు మీడియా దృశ్యమే మారిపోయింది.

తాజా సన్నివేశం..

గతంలో వైసీపీ సర్కారు అరెస్టులు చేయిస్తే ఎన్నికల తర్వాతా ఆ అవకాశం టీడీపీ-జనసేనలకు వచ్చింది. వాటన్నిటికి గుణపాఠం చెబుతామన్న వైఖరిని సర్కారు చేపట్టింది. వందలమందికి నోటీసులు, అనేక మంది అరెస్టయ్యారు. ఇప్పుడు వైసీపీ నేతలు మానవహక్కులపై దాడి అని ఆందోళనలు చేస్తున్నారు.హైకోర్టును ఆశ్రయిస్తే మానవహక్కులకు భంగం కలిగేలా వ్యవహరించడం తగదనీ, కానీ ఇష్టానుసారం సోషల్‌మీడియాను విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తే చట్టపరిధిలో చర్య వుండాల్సిందేనని తేల్చింది. తమ న్యాయవ్యవస్థపైనా పోస్టులు పెట్టిన సంగతి గుర్తు చేసింది.ఈ మధ్య కూడా తిరుపతి లడ్డూ విచారణలో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తే వెంటనే సుప్రీంకోర్టు న్యాయమూర్తిపైనా వ్యక్తిగత ఆరోపణలతో టీడీపీ అనుకూల మీడియాలో పోస్టులు,వ్యాఖ్యలు వెలువడ్డాయి.జనసేన ముందునుంచీ పవన్‌ను ఎవరైనా ఏదైనా అంటే అభిమానులు ఎంతదూరమైనా వెళ్లి దాడిచేస్తారనే విధానం తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ భార్య భారతి కూడా ఒక టార్గెట్‌గా మారారు. మరోవైపు భువనేశ్వరి, విజయమ్మ, షర్మిలపై వికృత వ్యాఖ్యల కారణంగా సహజంగానే వైసీపీ సోషల్ మీడియా ఎక్కువగా విమర్శలు ఎదుర్కొంటున్నది. ఇప్పటికైనా పునరాలోచన లేకపోగా ఈబూతు పోస్టులన్నీ ప్రజల సమస్యలపై ప్రశ్నించడంగా సమర్థించుకోవడం జరుగుతున్నది. పైగా ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేసి ఈ సోషల్ మీడియా ప్రచారకులకు జీతాలు చెల్లించడం వంటి ఆరో పణలూ వచ్చాయి.అన్నిటికీ తన ఎదురుదాడి సమాధానమన్నట్టు వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు. మాపైన పోస్టులు పెట్టిన టీడీపీ-జనసేన వారి మాటేమిటని ప్రశ్నిస్తున్నారు. అయితే వారి పాలనలో ఈ కారణంగానే పలువురిని అరెస్టులు చేసిన సంగతి మర్చిపోతున్నారు.

విద్వేష వ్యూహాలు, మతతత్వాలు

ఏమైనా ఈ జాడ్యం ఒకరికో లేక ఒక పాలకపార్టీకో పరిమితమైంది కాదని చెప్పాలి. రాజకీయ విధానపరమైన అంశాలపై ఎన్ని విమర్శలైనా చేయొచ్చు, కోర్టులకూ వెళ్లవచ్చు కానీ ఇష్టానుసారం నిందారోపణలు, అసభ్య కథనాల



> **రాజకీయ విధానపరమైన అంశాలపై ఎన్ని విమర్శలైనా చేయొచ్చు, కోర్టులకూ వెళ్లవచ్చు కానీ ఇష్టానుసారం నిందారోపణలు, అసభ్య కథనాల గుమ్మరించడం అనుమతించరానిది. తాజాగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్‌ఖన్నా, సంజయ్‌కుమార్‌ల ధర్మాసనం చేసిన కీలక వ్యాఖ్యలు దీనికి సమాధానమిస్తాయి. విద్వేష ప్రసంగాలు, వ్యాఖ్యలపై తక్షణం సూమోటాగా కేసు పెట్టవలసిందేనని, అందుకు ఎవరూ ఫిర్యాదు చేయవలసిన అవసరం కూడా లేదని చెప్పింది.అలా కాకుండా రెచ్చగొట్టే ప్రసంగాల వంటివాటిని మరో కోణంలో చూడాలన్నది వారి నిర్ధారణ. మరోవంక మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి ఆనంద్ వెంకటేశ్, నటి కస్తూరి శంకర్ తెలుగువారి చరిత్రపై చేసిన వ్యాఖ్యలకు సారీ చెప్పానంటే సరిపోదనీ, చట్టపరంగా చర్యలు ఎదుర్కొవలసిందేనని అంటూ ముందస్తు బెయిల్ నిరాకరించారు.**

గుమ్మరించడం అనుమతించరానిది. తాజాగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్‌ఖన్నా, సంజయ్‌కుమార్‌ల ధర్మాసనం చేసిన కీలక వ్యాఖ్యలు దీనికి సమాధానమిస్తాయి. విద్వేష ప్రసంగాలు, వ్యాఖ్యలపై తక్షణం సూమోటాగా కేసు పెట్టవలసిందేనని, అందుకు ఎవరూ ఫిర్యాదు చేయవలసిన అవసరం కూడా లేదని చెప్పింది.అలా కాకుండా రెచ్చగొట్టే ప్రసంగాల వంటివాటిని మరో కోణంలో చూడాలన్నది వారి నిర్ధారణ. మరోవంక మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి ఆనంద్ వెంకటేశ్, నటి కస్తూరి శంకర్ తెలుగువారి చరిత్రపై చేసిన వ్యాఖ్యలకు సారీ చెప్పానంటే సరిపోదనీ, చట్టపరంగా చర్యలు ఎదుర్కొవలసిందేనని అంటూ ముందస్తు బెయిల్ నిరాకరించారు. బీజేపీ మద్దతుదారుగా ఆమె ద్రావిడ రాజకీయాలను వ్యతిరేకించేందుకు తెలుగువారిని కించపర్చడం దిగ్భ్రాంతి కలిగించింది. స్వయంగా ప్రధాని మోడీ జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో ముస్లిములకు వ్యతిరేకంగా ప్రచారం చేయడంపై సీపీఐ(ఎం) ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. కానీ, చర్యలు లేవు.కేరళలోనైతే సీపీఐ(ఎం) నేతల కుటుంబాలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా కథనాలు ప్రచారం చేసిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు కేసులను ఎదుర్కొంటున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో ఈ తరహా దాడులెన్నో చేసిన యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం విమర్శించే యూట్యూబర్లపై కక్షకట్టి దాడి చేస్తే సుప్రీంకోర్టు అడ్డుపడింది.బుల్డోజర్ జస్టిస్ కూడా కుదరదన్నది.మరోవంక తమకు అనుకూలమైన వారికి ఏకంగా ఎనిమిది లక్షల వరకూ యాడ్స్ రూపంలో ముట్టచెప్పేందుకు అదే ప్రభుత్వం బిల్లు తెచ్చింది,యోగి ఆదిత్యనాథ్‌లా అణచివేయాలని పిలుపునిచ్చిన పవన్ కళ్యాణ్ ఇవన్నీ గమనించారో లేదో తెలియదు.అర్నబ్ గోస్వామి వంటివారిని నేరుగా అమిత్‌షా ఆదుకోవడం, మరోవైపున 'వైర్', 'న్యూస్‌క్లిక్' వంటివాటిపై దాడి చేయడం దేశమంతా చూసింది.వామపక్షాలు ప్రజా సంఘాల నాయకుల అరెస్టులు సాగుతూనే వున్నాయి. కానీ పాలక పార్టీల కీలక నేతలలో ఎవరిని ఎప్పుడు అరెస్టు చేస్తారనేదే చర్చగా మారుతోంది,

> **మీడియా మాయాజాలం గురించి నామ్‌చామ్‌స్కీ వంటివారు ఎప్పుడో చెప్పేశారు. కాగా అందరికీ అందుబాటులో వుండే సోషల్ మీడియాను కూడా ప్రజల ప్రయోజనాల కోణంలో గాక పాలక పార్టీల పాక్షిక వ్యూహాల కోసం ఎలా దారి తప్పిస్తున్నదీ ఈ పరిణామాలు చెబుతున్నాయి.తప్పులపై చర్యలు తప్పనిసరి కానీ అది అన్ని వైపుల నుంచి జరగాలి. కోర్టుకేసులే గాక ఎన్నికల సంఘం, ప్రెస్ కౌన్సిల్,మానవ హక్కుల సంఘం, మహిళా కమిషన్ల వంటివి నిష్పాక్షికంగా చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామిక హక్కులు, మీడియా భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు దాన్ని ప్రజల విశాల ప్రయోజనాల కోసం సద్వినియోగ పర్చడమే ఇప్పుడు సవాల్.**

తెలుగు రాష్ట్రాల్లోనూ అఘోరి నుంచి తిరుమల వివాదం వరకూ ప్రతి సందర్భంలోనూ చాపకింద నీరులా ఈ మతకోణం కూడా కొనసాగుతున్న తీరు విస్మరించరానిది.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ ప్రచార వ్యూహం చేపట్టడం, టీవీ5తోపాటు హిందూధర్మం ఛానల్ యజమానిని టీటీడీ బోర్డు చైర్మన్‌గా నియమించాక కొండపై అన్యమతస్తుల చర్చ పెరగడంలో రాజకీయ సంకేతాలున్నాయనీ గ్రహించడం అవసరం. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ విజయం గురించి కూడా ఇలాగే పోస్టులు పెట్టడం దేశవ్యాపితంగా జరిగింది. 'ఎక్స్' యజమాని ఎలన్‌మస్క్ ఏకంగా ట్రంప్ బృందంలో సభ్యుడు కావడం కూడా ఈ ధోరణికి పరాకాష్ట.ఈ క్రమంలో హిందూత్వను, బీజేపీని ప్రశ్నించకుండా ప్రసన్నం చేసుకునే ధోరణులు పెరిగిపోతున్నాయి. వీక్షకులనే ఏది ఆకర్షిస్తే అది, ఏది చూస్తే అది ఇస్తూ సోషల్ మీడియాను లాభర్జనా సాధనంగా చూడటం వల్ల కూడా తప్పులు జరుగుతున్నాయి.

సమస్యలపై దృష్టి?

వీటన్నిటి ఫలితంగా కార్మికుల హక్కులు, విశాఖ ఉక్కు రక్షణ, రెండు రాష్ట్రాల్లోనూ గిరిజనుల హక్కులు అటవీభూములు, గిట్టుబాటు ధరలు, వ్యవసాయరంగ సవాళ్లు, మహిళలపై లైంగికదాడులు, ఉద్యోగాల కల్పన, విద్యారంగం, కేంద్రం సహాయంకై పోరా టం తదితర కీలకాంశాలు తెరమరుగైపోవడం, ప్రజా ప్రయోజనాల కోణంలో గాక ఆయా పాలక పార్టీల నేతలను కీర్తించడం, దూషించడానికే పరిమితం కావడం, ఆఖరుకు వందల ఏళ్లు వుండాల్సిన ప్రాజెక్టులపైన కూడా సమగ్ర చర్చ జరక్కపోగా ఆరోపణల యుద్ధంలా కాంట్రాక్టర్ల మార్పులా మారిపో యింది. రేవంత్‌రెడ్డి, బుగ్గన రాజేంద్రనాథరెడ్డి వంటి నాయకులు మాత్రం ప్రత్యేకంగా కమ్యూనిస్టు పత్రికలను ఇందుకు మినహాయింపుగా పేర్కొనడం గమనించదగ్గది. ఆ మీడియాలో, పత్రికలలో ఎందుకు ఇలాంటి వివాద గ్రస్తమైన నిరాధారమైన కథనాలు రావని వారు సూటిగానే ప్రశ్నించారు.

మీడియా మాయాజాలం గురించి నామ్‌చామ్‌స్కీ వంటివారు ఎప్పుడో చెప్పేశారు. కాగా అందరికీ అందుబాటులో వుండే సోషల్ మీడియాను కూడా ప్రజల ప్రయోజనాల కోణంలో గాక పాలక పార్టీల పాక్షిక వ్యూహాల కోసం ఎలా దారి తప్పిస్తున్నదీ ఈ పరిణామాలు చెబుతున్నాయి.తప్పులపై చర్యలు తప్పనిసరి కానీ అది అన్ని వైపుల నుంచి జరగాలి. కోర్టుకేసులే గాక ఎన్నికల సంఘం, ప్రెస్ కౌన్సిల్,మానవ హక్కుల సంఘం, మహిళా కమిషన్ల వంటివి నిష్పాక్షికంగా చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామిక హక్కులు, మీడియా భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు దాన్ని ప్రజల విశాల ప్రయోజనాల కోసం సద్వినియోగ పర్చడమే ఇప్పుడు సవాల్. ప్రజాస్వామిక లౌకిక విలువలే కొలబద్దలుగా రెచ్చగొట్టే శక్తుల పట్ల, కుటిల రాజకీయ సామాజిక వ్యూహాల పట్ల అప్రమత్తంగా వుంటూ ప్రజలను చైతన్యపర్చడం కోసం శాయశక్తులా కృషి చేయడమే జరగాల్సింది. ■

కేటీఆర్ ముచ్చట పడుతుండు!

వయస్సుకొచ్చిన అమ్మాయి, అబ్బాయి పెండ్లి చేసుకోవాలని ముచ్చట పడుతుంటారు. ఇది కొత్త విషయ మేమీ కాదు. ఈ విషయం కూడా అన్ని కుటుంబాల్లోని తల్లిదండ్రులకు అనుభవమే. ఒకరికి ఇంజనీరింగ్ చదవాలని ఉంటే, మరికొందరికి ఎంబీబీఎస్ చదవాలని ముచ్చట ఉంటది. చాలామంది కంప్యూటర్ కోర్సుపై ముచ్చట పడుతున్నారు. నచ్చిన ఉద్యోగాలపై యువత ముచ్చట పడుతుంది. దానికి అనుగుణంగా ఎవరి ప్లాన్ వారికి ఉంటుంది. ఏ ప్లాన్ లేని వారు కూడా ఎలాగో, అలాగా బతికేయాలనే ప్లాన్‌తో ఉంటారు. ప్రస్తుతం మందుపై మనస్సు పారేసు కోవడం ఓ ట్రెండ్‌గా మారింది. అది వారి ముచ్చట. అధికారం నుంచి దిగిపోయిన తర్వాత బీఆర్‌ఎస్ నేతలకు కొత్త కొత్త రంగాలపై ముచ్చట పడుతున్నారు. ముఖ్యంగా యువ నేత కేటీఆర్ కొత్త అనుభవం కోసం ముచ్చట పడుతున్నారు. ఆయన జైలు జీవితాన్ని బలంగా కోరుకుం టున్నారు. జైలంటే నేరస్తులను సంస్కరిం చేదిగా విన్నాం. కానీ ఆయన ఫిట్‌నెస్ పెంచుకోవడానికి జైలుకు పోతానని చెబుతున్నారు. అయితే జైల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తారా? రోజు జిమ్‌కెళ్లి కండలు పెంచు కునే అవకాశం జైల్లో ఉంటుందా? ఫిట్‌నెస్‌ను పెంచుకునేందుకు ఆయనకు ట్రైనర్ ఉంటాడా? ఏమే కేటీఆర్ జైలుకు పోయ్యేందుకు తెగ ఉవ్విళ్లురుతున్నా రంటే, ఇవన్నీ సిద్ధం చేసుకున్నారా? అనే అను మానాలు వస్తున్నాయి. ఉచిత ఫిట్‌నెస్ కోసం జైలుకే వెళ్లాలా? హైదరాబాద్‌లో అనేక పార్కుల్లో బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లున్నాయి కదా? అక్కడికెళ్లండి, జైలుకెందుకు? అని నెటిజన్లు సోషల్‌మీడియాలో తెగ ముచ్చటలాడుకుంటున్నారు.

- గుడిగ రఘు

గాడిద.. అడ్డగాడిద..

కూసే గాడిదొచ్చి మేసే గాడిదను చెడగొట్టిం దంట. ఇదే కోవలో ఇప్పుడు మోసాలు చేసే 'అడ్డగాడిద' లొచ్చి... తెలంగాణ, ఆంధ్రా, కర్నాటక రైతుల్ని నిలువునా ముంచాయి. అవునండీ ఇది ముమ్మాటికి నిజం. గేదె, ఆవు, మేక పాలకున్న గిరాకీ మనకందరికీ తెలిసిందే. వీటికి మించి గాడిద పాలకు మాంచి గిరాకీ ఉన్న సంగతి మనకు తెలిసిందే. ఆ పాలు తాగితే హృద్రోగాలతోపాటు ఆస్తమా తదితర దీర్ఘకాల రోగాల నుంచి ఉపశమనం కలుగుతుందని చాలా మంది విశ్వసిస్తుండటమే దీనికి కారణం. జనంలో ఉన్న ఆ విశ్వాసం, నమ్మకాన్ని ఆసరా చేసుకుని చెన్నైకి చెందిన 'డాంకీ ప్యాలెస్' అనే ఓ దొంగ కంపెనీ...పై మూడు రాష్ట్రాల్లోని వందలాది మంది రైతులకు గాడిదలను అంటగట్టింది. ఒక్కో రైతు నుంచి రూ.లక్ష నుంచి రెండు లక్షల దాకా తీసుకుని, ఒక్కో గాడిదను అప్పగించింది. వాటి పాలను తామే మార్కెట్ చేస్తామంటూ నమ్మబలికింది. తద్వారా కోట్లు సంపాదించ వచ్చంటూ రైతులకు చెప్పింది. రెండు మూడు నెలలపాటు వాటి పాలను తానే కొని, అమ్మి, వచ్చిన డబ్బును రైతుల ఖాతాల్లో వేసింది. ఆ రకంగా ఒక్కో రైతుకు రూ.20 వేల నుంచి రూ.30 వేల దాకా వచ్చాయి. ఇక్కడి దాకా కథ బాగానే నడిచింది. ఆ తర్వాత ఆ 'డాంకీ' కంపెనీ బోర్డు తిప్పేయటంతో లక్షన్నర, రెండు లక్షలు కట్టిన ఆ రైతులు లబోదిబోమన్నారు. తమను మోసం చేసిన 'అడ్డ గాడిదల' అంతు తేలుస్తామంటూ చెన్నై రైలెక్కారు. తీరా చూస్తే, అక్కడ 'డాంకీ ప్యాలెస్' కాదుగదా.. దాని బోర్డు కూడా లేదు. అదన్నమాట మ్యాటర్. ఈజీ మనీ (తేలిగ్గా వచ్చే డబ్బు) కోసమని, సోషల్ మీడియాలో వచ్చే అడ్డమైన ప్రకటనలను నమ్మి, డబ్బులు కడితే, ఆ తర్వాత ఇలాగే చేతి చమురు వదిలించుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత మోసం చేసిన అడ్డ గాడిదలను తలుచుకుని విలపించాల్సి వస్తుంది. సో... బీ కేర్‌ఫుల్...

-బి.వి.యన్.పద్మరాజు

కమిటీలు సరే ! సమస్యల పరిష్కారమెప్పుడు?



భూపాల్
9490098034

రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సుమారు తొమ్మిది లక్షల మంది వుంటారు. వీరి సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్నాయి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ కాలంలో ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తీవ్ర నిరాశతో పనిచేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారు. ప్రారంభంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారితో జరిగిన ఉద్యోగ సంఘాల సమావేశంలో కొన్ని హామీలిచ్చారు. తరువాత కాలయాపన జరగడంతో సెప్టెంబర్ 24న 200 ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలన్నీ జెఏసిగా ఏర్పడ్డాయి. మరికొన్ని సంఘాలు ఇంకో జెఏసి ఏర్పాటుచేశాయి. ప్రభుత్వానికి వినతిపత్రమిచ్చి కార్యాచరణ ప్రకటించ డంతో జెఏసి సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. తరువాత ఒక డిఏ మాత్రమే ప్రకటించారు. మిగిలిన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. మంత్రివర్గ ఉపసంఘం వేసి చేతులు దులుపుకున్నది. ఈ చర్యలు ఉద్యోగుల ఆశలను అడియాశలు చేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సంక్షేమ పథకాలకు ఉద్యోగుల కోర్కెలకు పోటీ పెట్టడం సమంజసం కాదు.

రెండో పిఆర్‌సి వెంటనే ఇవ్వాలి

తెలంగాణ తొలి పిఆర్‌సి జీఓలు 2021 జూన్‌లో విడుదల చేసిన 1జులై2018 నుండి ఉద్యోగులకు వర్తింపచేశారు. ఇది 1జులై2023తో కాలపరిమితి ముగిసింది. 16 నెలల గడిచింది. ఇప్పటికే పిఆర్‌సి కమిషనర్, ఉద్యోగ సంఘాలతో సంప్ర దింపులు పూర్తయ్యాయి. పెరిగిన ధరలకనుగుణంగా 51శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పిఆర్‌సి రిపోర్టు తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని సంఘాలన్నీ కోరుతున్నాయి. పిఆర్‌సి అమలు కోసం వేగవంతంగా చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పిఆర్‌సిలో అన్యాయం జరుగుతున్నది. 2021 జూన్‌లో జీవో నెం.60 ద్వారా వేతనాలు సవరించారు. ఉమ్మడి రాష్ట్రంలో పర్మినెంట్ ఎంప్లాయీ బేసిక్ ఇచ్చేవారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్యాయం జరిగింది. పర్మినెంట్ ఎంప్లాయిస్ మినిమం బేసిక్ ఇవ్వకుండా గతంలోని వేతనంపై 30శాతం మాత్రమే పెంచి అన్యాయం చేశారు. దీనివల్ల మూడు కేటగిరీలలో రూ.15,600, రూ.19,500, రూ.22,750 మాత్రమే పొందుతున్నా రు. అది కూడా 2018 నుండి కాకుండా 2021 జూన్ నుండి అమలు చేశారు. రెండేండ్ల వేతనాలు నష్టపోయారు. కొన్ని డిపార్ట్‌మెంట్‌లలో ఇంకా ఆలస్యం చేశారు. కావున ఈసారి అలా కాకుండా పర్మినెంట్ ఉద్యోగులతో పాటు వెంటనే అమలు చేయాలి. కనీస వేతనం రూ.26వేలకు తగ్గకుండా నిర్ణయించాలి.

నాలుగు పెండింగ్ డిఏలు విడుదల చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 1జులై 2022 నుండి 1జులై 2024 వరకు ఐదు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి. టీఆర్‌ఎస్ కాలంలో మూడు, కాంగ్రెస్ కాలంలో రెండు డిఏలు పెండింగ్‌లో పడ్డాయి. డిఏల రూపంలో 17.22శాతం వేతనం రావాల్సి ఉంది. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అందరు ఐదు డిఏల కోసం పోరాడితే 1జులై2022 నాటి డిఏ 3.64శాతం మాత్రమే మం జూరు చేసింది. ఇంకా నాలుగు డిఏలు పెండింగ్‌లో పెట్టింది. ఆర్థిక పరిస్థితి సాకుతో డిఏలు ఇవ్వకపోవడం అన్యాయం. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి- సమాన వేతనమివ్వాలి. డిఏ, హెచ్ ఆర్‌ఏ తదితర అలవెన్సులివ్వాలి. రాష్ట్రంలో రెండు లక్షల మంది పనిచేస్తున్నారు. ప్రతి శాఖలో వీరి సేవలు చాలా కీలకంగా వున్నాయి.

ఇతర ప్రధాన సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, జిపిఎఫ్ తదితర బిల్లులు



చాలా కాలంగా పెండింగ్‌లో పెడుతున్నది. 2022 నుండి బిల్లులు క్లియర్ చేయడం లేదు. రిటైర్ అయిన ఉద్యోగుల గ్రాట్యుటీలాంటివి కూడా 2027 నాటికి చెల్లిస్తామంటున్నది. ఇ-కుబేర్ వ్యవస్థ వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్లుల విడుదల కోసం సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. లంచాలిస్తేనే బిల్లులు విడుదల చేస్తారని ప్రచారం జరుగుతున్నది. ఈ-కుబేర్ వ్యవస్థను రద్దు చేసి ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ద్వారా క్లియర్ చేసే పాత విధానాన్ని పునరుద్ధరించాలి. ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.

ఎంప్లాయీస్ హెల్త్ స్కీంను (ఇహెచ్ఎస్) అన్ని హాస్పిటల్స్‌లో అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగులు ఆసుపత్రి ఖర్చులతో అప్పుల పాలౌవుతున్నారు. ప్రభుత్వం, లబ్దిదారులు సమాన సహకారంతో అమలు చేస్తామన్నారు. కానీ అమలు చేయడం లేదు. వాస్తవంగా ప్రభుత్వవాటా ధనంతో ఉచితంగా ఉద్యోగులకు ఇహెచ్ఎస్ అమలు చేయాలి.

మరో ముఖ్యమైన సమస్య కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ఉద్యోగుల సమస్య రాష్ట్రంలో సుమారు మూడు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు ఉన్నారు. 2004 నుండి నేటి వరకు నియమించబడిన వారికి ఈ స్కీమ్ అమలు చేస్తున్నారు. ప్రతి ఉద్యోగి నుండి వేతనంలో ప్రతినెల 10శాతం కట్ చేస్తున్నారు. ఇప్పటివరకు జమ అయిన వందల కోట్లు వివరాలు తెలియదు. రెండు దశాబ్దాలుగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 24వ అంశంగా సిపిఎస్‌ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ (ఓపిఎస్) విధానాన్ని అమలు చేస్తామని చెప్పింది. కానీ నేటికీ అటువైపు చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ఇటీవల కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)ను తిరస్కరించాలి.

317 జీఓ వల్ల ఉద్యోగుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికత పునాదులపై కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో స్థానికత అంశానికి చోటు లేకుండా చేశారు. మల్టీజోన్స్, జోన్స్‌గా రాష్ట్రాన్ని విడగొట్టి ఉద్యోగులను సుదూర ప్రాంతాలకు పంపారు. ఉద్యోగుల కుటుంబాలను చిన్నాభిన్నం చేశారు. ఈ సమస్యపై వేసిన మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాలతో చర్చించి నివేదికను ముఖ్యమంత్రికి ఇచ్చింది. 317 జీవోను సవరించి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు ఉద్యోగులను వెంటనే బదిలీ చేయాలి.

2.5 లక్షల మంది పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి. పెన్షనర్లకు సపరేట్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి. వైద్య ఆరోగ్య శాఖలో జీవో నెం.142 తోపాటు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 42 జీవోను సమీక్షించాలి. కారుణ్య నియామకాల సమస్య

> **317 జీఓ వల్ల ఉద్యోగుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికత పునాదులపై కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో స్థానికత అంశానికి చోటు లేకుండా చేశారు. మల్టీజోన్స్, జోన్స్‌గా రాష్ట్రాన్ని విడగొట్టి ఉద్యోగులను సుదూర ప్రాంతాలకు పంపారు. ఉద్యోగుల కుటుంబాలను చిన్నాభిన్నం చేశారు. ఈ సమస్యపై వేసిన మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాలతో చర్చించి నివేదికను ముఖ్యమంత్రికి ఇచ్చింది. 317 జీవోను సవరించి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు ఉద్యోగులను వెంటనే బదిలీ చేయాలి.**

పరిష్కరించాలి. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఏజెన్సీలు రద్దు చేసి నేరుగా ప్రభుత్వమే జీత భత్యాలు చెల్లించాలి. విఆర్‌ఓ, విఆర్‌ఏ, నాల్గవ తరగతి ఉద్యోగులు, గురుకులాలు, మోడల్ స్కూల్, రెసిడెంట్ స్కూల్స్, వైద్యవిధాన పరిషత్, మార్కెటింగ్, ఎయిడెడ్, యూనివర్సిటీ తదితర ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కారం చేయాలి. నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి.

రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జాయింట్ యాక్షన్ ఏర్పడటం ఆహ్వానించదగ్గ పరిణామం. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యమాలతో అనేక ఫలితాలు పొందారు. కార్మిక సంఘాలను కూడా కలుపుకొని వెళ్లారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారమ వుతాయి. టిజిఓ, టిఎన్‌జిఓలు, ఉపాధ్యాయ సంఘాలు ఇతర విభాగాల ఉద్యోగ సంఘాలు ఈ వైపున అడుగులు వేయడం ఒక ముందడుగు. సిఐటియూ ప్రతి సందర్భంలో ఉద్యోగుల పక్షాన నిలిచింది. పోరాడితేనే సమస్యలు పరిష్కారమవు తాయి.అడుక్కుంటే హక్కులు నెరవేరే కాలం కాదు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నాన్చివేత ధోరణి విడనాడి, కమిటీల పేరిట కాలయాపన చేయకుండా సమస్యలు పరిష్కరించాలి. ■

బిజినెస్

దిగొస్తున్న అపరంజీ

- ఈ నెలలో 6 శాతం తగ్గిన బంగారం



న్యూఢిల్లీ : గడిచిన పండగ సీజన్‌లో సామాన్యుడు కొనలేని స్థాయికి ఎగిసిన బంగారం ధరలు క్రమంగా దిగివస్తోన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపొందిన తర్వాత డాలర్‌కు డిమాండ్ పెరగడంతో పాటు అంతర్జాతీయంగా యుద్ధాలకు దూరంగా ఉంటామని ట్రంప్ ప్రకటించడంతో అపరంజీ ధర తగ్గుతోంది. మరోవైపు హెచ్చు ధరల నేపథ్యంలో దేశీయంగా పసిడికి డిమాండ్ పడిపోవడం కూడా ధరల తగ్గుదలకు ఓ ప్రధాన కారణం. ఈ క్రమంలోనే దీపావళి తర్వాత బంగారం ధరల్లో దాదాపు 6 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. 2024 నవంబర్ 1న 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడి ధర రికార్డ్ స్థాయిలో రూ.80,710గా పలకగా.. క్రమంగా నవంబర్ 16 నాటికి ఈ ధర రూ.75,800కు దిగివచ్చింది.

బంగారం ధరల్లో తగ్గుదల కొనుగోళ్ల డిమాండ్‌ను పెంచొచ్చని మల్హోత్రా జ్యువెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ధృవ్ మల్హోత్రా అన్నారు. ఈ నెలలో ఇప్పటి వరకు దాదాపు రూ.5000 మేర బంగారం ధర తగ్గింది. ఈ ఏడాది చివరి వరకూ బంగారం ధరల్లో తగ్గుదల కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. విధాన నిర్ణయాలు ప్రకటించే వరకు పసిడి ధరల్లో క్షీణత ఉండొచ్చని అంటున్నారు. జనవరిలో ట్రంప్ అధికారం చేపట్టనున్నారు. ఇటీవల ట్రంప్ ఎన్నిక తర్వాత డాలర్‌కు డిమాండ్ పెరుగుతోంది. మరోవైపు పెట్టుబడులన్నీ స్టాక్స్, బాండ్ల మార్కెట్ వైపు వెళ్తున్నాయి. దీంతో బంగారానికి డిమాండ్ తగ్గడంతో ఆ లోహం ధర దిగివస్తోంది.

క్రిప్టో కరెన్సీలకు అమెరికా మద్దతు ఉండబోతోందన్న అంచనాలతో బిట్ కాయిన్, ఇతర క్రిప్టోలకు డిమాండ్ పెరుగుతోంది. బిట్ కాయిన్ ఆల్‌టైం గరిష్ఠం 90వేల డాలర్లకు చేరింది. అదే విధంగా గ్లోబల్ స్టాక్ మార్కెట్లలో రిస్కు పెరుగుతున్నప్పటికీ ఈక్విటీల్లో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారు. గత కొద్ది రోజులుగా భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి అమెరికా, చైనాలకు తరలిపోవడమే ఇందుకు నిదర్శనం. యూరప్‌తోపాటు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలు కూడా పసిడి ధరల తగ్గుదల ప్రధాన కారణం.

వచ్చే వారమూ మార్కెట్లలో అనిశ్చితే..!

- కొనసాగనున్న ఎఫ్‌పీఐ విక్రయాలు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో వచ్చే వారమూ అనిశ్చితి కొనసాగవచ్చని అంచనా. గడిచిన 20 సెషన్లలో సెన్సెక్స్, నిఫ్టీలు 10 శాతం నష్టపోయాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్‌పీఐ) తమ పెట్టుబడులను భారీగా తరలించుకుపోయారు. ఇదే పరిస్థితి నవంబర్ 18తో ప్రారంభమయ్యే వారంలోనూ కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. రిటైల్ ఇన్వెస్టర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 20న మార్కెట్లకు సెలవు. మిగితా నాలుగు రోజులు ట్రేడింగ్ కొనసాగనుంది. ఎన్ఎస్‌డీఎల్ గణంకాల ప్రకారం.. నవంబర్ ప్రథమార్థంలో రూ.22,420 కోట్ల విలువ చేసే ఎఫ్‌పీఐలు వెనక్కి వెళ్లిపోయాయి.

ఏఐపీబీఏతో బింగో భాగస్వామ్యం

హైదరాబాద్ : దేశంలో పికిల్‌బాల్ క్రీడకు ప్రాచుర్యం కల్పించడానికి గాను ఆల్ ఇండియా పికిల్‌బాల్ అసోసియేషన్ (ఏఐపీబీఏ)తో ఒప్పందం కుదర్చుకున్నట్లు ఐటీసీ ఫుడ్స్ స్నాకింగ్ బ్రాండ్ అయిన బింగో తెలిపింది. ఐదేండ్ల పాటు తమ భాగస్వామ్య మద్దతు ఉంటుందని వెల్లడించింది. ఈ ఒప్పంద కార్యక్రమంలో ఐటీసీ ఫుడ్స్ మార్కెటింగ్ హెడ్ సురేష్ చంద్, ఏఐపీబీఏ అధ్యక్షుడు అరవింద్ ప్రభు, ప్రముఖ కామెంటర్ మందిరా బేడీ పాల్గొన్నారని పేర్కొంది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రీడలలో ఒకటైన పికిల్‌బాల్ వృద్ధికి మద్దతు ఇవ్వడంలో బింగో నిబద్ధతను కలిగి ఉందని సురేష్ చంద్ పేర్కొన్నారు.

నిజామాబాద్‌లో యూటీఐ ఎంఎఫ్ సెంటర్ ఏర్పాటు

హైదరాబాద్ : యూటీఐ మ్యూచువల్ ఫండ్ సంస్థ నిజామాబాద్‌లో తమ కొత్త ఫైనాన్సీయల్ సెంటర్‌ను ప్రారంభించినట్టు వెల్లడించింది. నవంబర్ 18న తూర్పు, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో మరో 19 కొత్త సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించింది. చిన్న పట్టణాలు, నగరాల్లోనూ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఈ సెంటర్లు దోహదం చేయనున్నాయని యూటీఐఎంఎఫ్ ఎండీ, సీఈఓ ఇంతయాజుర్ రెహ్మాన్ పేర్కొన్నారు.

ఉజ్జీవన్ ఎస్ఎంబీలో విజిలెన్స్ వారోత్సవాలు

హైదరాబాద్ : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన ఉద్యోగులను అప్రమత్తంగా ఉంచడానికి, నైతిక బ్యాంకింగ్ పద్ధతును పెంపొందించడానికి విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌ను నిర్వహించినట్టు తెలిపింది. నవంబర్ 11 నుంచి 16 వరకు ఈ క్యాంపెయిన్ చేపట్టినట్టు వివరించింది. మోసాలను నిరోధించడానికి, ఖాతాదారుల్లో నమ్మకాన్ని పెంపొందించడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్టు వెల్లడించింది.

జాగల్ ప్రీపెయిడ్ లాభాలు మూడు రెట్లు పెంపు

హైదరాబాద్ : ఫిన్‌టెక్ వేదిక జాగల్ ప్రీపెయిడ్ ఓసియన్ సర్వీసెస్ 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో మూడు రెట్లు పెరిగి రూ.20.3 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.7.62 కోట్ల లాభాలు ప్రకటించింది. అదే సమయంలో రూ.184.2 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన త్రైమాసికంలో రూ.302.5 కోట్లకు పెరిగింది.

ఐస్‌మేక్‌కు రూ.103 కోట్ల రెవెన్యూ

హైదరాబాద్ : రిఫ్రిజిరేషన్ పరికరాలు, శీతలీకరణ పరిష్కారాలను అందించే ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.103.38 కోట్ల రెవెన్యూ సాధించినట్లు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని రూ.76.89 కోట్ల రెవెన్యూతో పోల్చితే 33.87 శాతం పెరిగిందని పేర్కొంది. గడిచిన క్యూ2లో కంపెనీ నికర లాభాలు 4.63 శాతం పెరిగి రూ.4.79 కోట్లకు చేరినట్లు తెలిపింది. రిఫ్రిజరేషన్ పరిశ్రమ మార్కెట్ సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ తమ కంపెనీ మెరుగైన ఫలితాలను నమోదు చేసిందని ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ సీఎండీ చంద్రకాంత్ పటేల్ తెలిపారు.

జొమాటో నుంచి కొత్త 'డిస్ట్రిక్ట్' యాప్

- పలు టికెటింగ్ బుకింగ్స్ కోసం..

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో కొత్తగా సినిమా టికెట్ బుకింగ్, స్పోర్ట్స్ టికెటింగ్‌తో పాటు పలు రకాల సేవలు అందించడానికి కొత్త యాప్‌ను రూపొందించింది. ఇందుకోసం శనివారం 'డిస్ట్రిక్ట్' యాప్‌ను ఆవిష్కరించింది. దీని ద్వారా సినిమా టికెట్లు బుకింగ్, స్పోర్ట్స్ టికెటింగ్, లైవ్ షోలు, షాపింగ్, డైనింగ్ సేవల బుకింగ్స్‌ను అందించనున్నట్లు వెల్లడించింది. పేటియం నుంచి టికెటింగ్ బిజినెస్‌ను రూ.2,048 కోట్లకు జొమాటో కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.

సర్వే కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

ఎదురు తిరుగుతున్నారు. ప్రజల నుంచి మిశ్రమ స్పందన వస్తుండగా, కుటుంబ సర్వేపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఫ్రిజ్‌లు, టీవీలు, ఏసీలు, కార్లు, ద్విచక్ర వాహనం ఇలా అన్ని వివరాలు వెల్లడిస్తే ప్రస్తుతం వస్తున్న ప్రభుత్వ పథకాలు ఆగిపోతాయంటూ సోషల్ మీడియాలో కొంత మంది ప్రచారం చేస్తున్నారు. వాటిని చూసిన జనాలు ఎన్యుమరేటర్లకు సహకరించకుండా, సర్వే సాఫీగా సాగకుండా అడ్డుకుంటున్నారు. కొన్నిచోట్ల ప్రజలు తమ కులం చెప్పడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఆదాయం పన్ను కట్టేవారు సైతం వివరాలు ఇవ్వడం లేదు. కొంతమంది సొంత ఇల్లు ఉన్నా, అద్దె ఇంట్లో ఉంటున్నామని చెబుతున్నట్టు ఎన్యుమరేటర్లు వాపోతున్నారు.

కొన్ని చోట్ల ఇండ్లకు తాళం వేసి ఉంటున్నాయి. ఒక వేళ ఇంట్లో పెద్దలు ఉన్నా గణకులకు సరైన సమాధానం లభించడం లేదు. రుణాలు, ఆధార్‌కార్డులు, ధరణి పాసు పుస్తకాలపై సరైన సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నట్టు తెలుస్తోంది. చాలా మంది మహిళలు తాము చేస్తున్న పనికి బదులు రోజువారి కూలీగా పని చేస్తున్నామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సర్వేలో సేకరించిన సమాచార కచ్చితత్వంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



సర్వేపై తప్పుడు ప్రచారం: ప్రభుత్వం

సర్వేపై కొంతమంది పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వం అంటోంది. సేకరించిన సమాచారం చెప్పటం వల్ల ఎవరికీ ప్రభుత్వ పథకాలు నిలిచిపోవనీ, కొత్తగా మరిన్ని పథకాలు ఇచ్చేందుకే వివరాలు తీసుకుంటున్నామని సర్కార్ చెబుతోంది. భవిష్యత్‌లో ప్రజలకు ఉపయోగపడేలా, పారదర్శకంగా సేకరిస్తున్నామని పేర్కొంటున్నది. సర్వేకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదనీ, మంత్రి వర్గ తీర్మానం, అసెంబ్లీ ఆమోదం తర్వాతే చేస్తున్నామని వివరణ ఇస్తోంది. సర్వేలో సేకరించిన సమాచారం ఎలాంటి పరిస్థితుల్లోనూ బహిర్గతం కాదని అంటోంది. సర్వే ఓ చారిత్రాత్మక కార్యక్రమమనీ, అందరూ సహకరించాలని ప్రభుత్వం అంటోంది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేవారిపై కఠిన చర్యలు ఉంటాయనీ, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తోంది. కాగా గత నవంబర్ 6 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 శాతం సర్వే పూర్తైనట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

2014 సర్వే సమాచారం ఏమైంది?

తెలంగాణ ఏర్పడ్డ ఏడాది 2014 ఆగస్టు 19న అప్పటి ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసింది. భారత దేశ చరిత్రలో ఇలాంటి సర్వే మునుపెన్నడూ జరగలేదని ఆ రోజుల్లో చర్చ జరిగింది. 3.85 లక్షల మంది గణకులు, 1.3 కోట్ల కుటుంబాలకు చెందిన సమాచారాన్ని సేకరించారు. ఒకే రోజు అంత పకడ్బందీగా సర్వే నిర్వహించారు.

సర్వే జరిగే రోజు ఇంట్లో లేకుంటే తాము తెలంగాణ వాసులం కాకుండా పోతాం అనేంతగా ప్రచారం జరిగింది. దాంతో దేశ విదేశాల్లో ఉన్న తెలంగాణ వాసులంతా కాలినడకనుంచి మొదలుకుని సైకిళ్లు, వాహనాలు, విమానాలు ఏది అందుబాటులో ఉంటే దాన్ని పట్టుకుని స్వగృహాలకు చేరుకున్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, భూ యాజమాన్యం, వృత్తికి సంబంధించి ఎనిమిది అంశాలపై 94 ప్రశ్నలతో కుటుంబ సమాచారాన్ని సేకరించారు. అయితే ఇప్పటికీ ఆ సర్వే అంతు చిక్కని రహస్యమే. ఇప్పుడు దాని గురించి మాట్లాడకుండా మళ్లీ అలాంటి సర్వేనే కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టడంతో ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాని ఫలితమే ఈ చేదు అనుభవాలు. సర్వే ఎందుకు చేస్తున్నారు? ఏ ప్రయోజనం కోసం చేస్తున్నారు? అనే విషయాలను ప్రజలకు వివరించకుండా చేస్తే ఫలితాలు ఇలాగే ఉంటాయి. సర్వే ఎందుకు చేస్తున్నారో ప్రభుత్వం ఇప్పటికైనా పూర్తి వివరాలు ప్రజల ముందుంచాల్సిన అవసరముంది.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉండదు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీని గెలిపించారని చెప్పారు. ఇచ్చిన హామీలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక పేదలకు అభివృద్ధి ఫలాలు అందాలన్న రాహుల్‌గాంధీ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే మొదటిసారి తెలంగాణలో కులగణన జరుగుతోందని చెప్పారు.వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ వుండదని మహేశ్‌కుమార్ అన్నారు. ఇప్పటికే ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌజ్‌కే పరిమితమయ్యారన్నారు. ఓ వైపు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందన్నారు. మరోవైపు బీజేపీ కుల, మతాలతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.

9 నెలల్లో 48 వేల ఉద్యోగాలు

పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 9 నెలల్లోనే 48 వేల ఉద్యోగాలిచ్చిందని తెలిపారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడానికే వరంగల్ నగరంలో ఈనెల 19న భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నట్టు తెలిపారు. మూసీ ప్రక్షాళన అవసరమా? లేదా అనేది కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. హైదరాబాద్ సురక్షిత నగరంగా, మంచి వాతావరణం వుండేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నార్సింగ్‌లో తన ఇంట్లో ఫస్ట్ ఫ్లోర్ వరకు వరద వస్తోందని తెలిపారు. అందువల్ల సురక్షిత నగరంగా భావి తరాలకు అందించడానికే మూసీ ప్రక్షాళనతోపాటు హైడ్రాను అమలు చేస్తున్నామన్నారు.

తప్పు చేసినందుకే..

కేటీఆర్ తప్పు చేసినందుకే జైలుకు పోతానంటున్నారని మహేశ్‌కుమార్ చెప్పారు. విచారణలో ఆయన చేసిన అక్రమాలు బహిర్గతమయ్యాయని, అందుకే జైలుకు పోవడానికి సిద్ధపడ్డట్టు మాట్లాడుతు న్నారని అన్నారు. ధరణి వల్ల తన గ్రామంలోనే తన భూములే మాయమయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో వున్నప్పుడే ఫార్మాసిటీకి 15 వేల ఎకరాలు కేటాయించారని తెలిపారు. వరంగల్‌ను రెండో నగరంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎయిర్‌పోర్ట్, కోచ్ ఫ్యాక్టరీ త్వరలోనే రానున్నాయన్నారు.

19న ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 19న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ బహిరంగసభను విజయవంతం చేయాలని మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, విప్ రాంచంద్రనాయక్, హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మెన్ ఎండి రియాజ్, వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ బియాబాని, వరంగల్ డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి పాల్గొన్నారు.

చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నేరుగా ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. మంత్రి నారా లోకేష్ కూడా అమరావతి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు.రామ్మూర్తినాయుడు వైద్యచికిత్స పొందుతున్న ఏఐజీ ఆస్పత్రికి నారా, నందమూరి కుటుంబ సభ్యులంతా వచ్చారు. శనివారం మధ్యాహ్నం 12:45 గంటలకు మృతి చెందినట్టు ఏఐజీ ఆస్పత్రి ప్రకటించింది. రామ్మూర్తినాయుడికి భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, గిరీష్ ఉన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ ఎన్‌వి రమణ, నందమూరిబాలకృష్ణ తదితరులు కలిసి రామ్మూర్తినాయుడు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నారావారిపల్లెలో నేడు అంత్యక్రియలు

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రామ్మూర్తినాయుడు కన్నుమూశారనే వార్త తెలియగానే నారా, నందమూరి కుటుంబ సభ్యులందరూ ఆస్పత్రికి చేరుకున్నారు. అంత్యక్రియలు ఆదివారం రామ్మూర్తినాయుడి స్వగ్రామమైన నారావారిపల్లెలో నిర్వహించనున్నారు. రామ్మూర్తినాయుడు మృతికి సినీ, రాజకీయ నాయకులు నివాళులర్పించారు.

ఎమ్మెల్యేగా..

1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా పని చేశారు. ఆయన కుమారుడు నారా రోహిత్ నిశ్చితార్థం ఇటీవల 'ప్రతినిధి 2' హీరోయిన్ సరిలెల్లాతో జరిగిన విషయం తెలిసిందే. వారి పెండ్లి సరిగ్గా నెలరోజులు ఉందనగా రామ్మూర్తినాయుడు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

తమ్ముడి ఆత్మకు శాంతి కలగాలి:చంద్రబాబు

'నా తమ్ముడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు మమ్మల్ని విడిచి వెళ్లిపోయాడు. ప్రజాజీవితంలో పరిపూర్ణ మనసుతో ప్రజలకు సేవలు అందించిన నాయకుడు, మా నుంచి దూరమై మా కుటుంబంలో ఎంతో విషాదాన్ని నింపాడు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా' అని చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

పిన్ని..తమ్ముళ్లు ధైర్యంగా ఉండాలి:లోకేష్

'చిన్నాన్న రామ్మూర్తినాయుడు మృతి తీవ్ర విషాదం నింపింది. ఆయనతో నా చిన్ననాటి అనుబంధం కండ్ల ముందు కదలాడుతున్నది. కన్నీటితో నివాళులు అర్పిస్తున్నా. ఇన్నాళ్లూ ఆయన మాకు కనిపించే ధైర్యం, ఇకపై చిరకాల జ్ఞాపకం, ఆయన ఆత్మకు శాంతి కలగాలి. అంతులేని దు:ఖంలో ఉన్న నా సోదరులు, పిన్ని ధైర్యంగా ఉండాలని కోరుతున్నా"

సీఎం రేవంత్ సంతాపం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, తీవ్ర సంతాపం, సానుభూతి తెలిపారు.

చింతిస్తున్నా: ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

రామ్మూర్తినాయుడు మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది. ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా.

తెలంగాణ టీడీపీ సంతాపం

మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తినాయుడు మృతి పట్ల తెలుగుదేశం తెలంగాణ శాఖ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్‌కుమార్ గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

బీసీ రిజర్వేషన్ల కోసమే ప్రత్యేక కమిషన్

నవతెలంగాణ-
నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలనే దానిపై హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటైనట్టు రాష్ట్ర వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలకు సంబంధించి బీసీ కుల సంఘాలు, ఇతర సామాజిక సంఘాల నేతలు, వ్యక్తులు, సంస్థల ద్వారా స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషాపై అర్జీలను, విజ్ఞాపన పత్రాలను స్వీకరించి ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు.

అనంతరం కమిషన్ చైర్మెన్ మాట్లాడుతూ.. రెండు వారాల కిందటే రాష్ట్ర డెడికేషన్ కమిషన్ ఏర్పాటైందని, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలో పేర్కొనే విషయమై చర్చ నడుపుతామని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో అభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. త్వరలోనే ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఈ అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్టు తెలిపారు. నల్లగొండ జిల్లా ప్రజాభిప్రాయ సేకరణలో ఎక్కువ మంది నుంచి.. జనాభాలో బీసీల శాతాన్ని బట్టి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలనే విజ్ఞాపనలు వచ్చాయని చెప్పారు. అదేవిధంగా పని కులాలను ఏ బీ సీ డీ గా విభజిస్తే బాగుంటుందని సూచించారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేని కులాలకు అవకాశాలు కల్పించాలని, సమగ్ర సర్వే తదితర అంశాలకు సంబంధించి విజ్ఞాపనలు వచ్చాయని అన్నారు.



విజ్ఞాపన పత్రాలు, దరఖాస్తుల స్వీకరణ

జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషా పేర్కొనే విషయంపై విజ్ఞాపన పత్రాలు, దరఖాస్తులను స్వీకరించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, సమాచార హక్కు పరిరక్షణ కమిటీ చైర్మెన్ కేశవులు, నాయి బ్రాహ్మణ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ, ముదిరాజ్ సంఘం, పూసల సంఘం, వడ్డెర సంఘం, చేతివృత్తులు, కుల సంఘాలు, కుమ్మరి, యాదవ, ముదిరాజ్, రజక సంఘాలు విజ్ఞాపన పత్రాలు అందించాయి. రిజర్వేషన్ సీలింగ్ ఎత్తేయాలని, మహిళల్లో అత్యంత పేదవారికి మాత్రమే రిజర్వేషన్ కల్పించాలని కోరాయి. ఈబీసీ 10శాతంపై వచ్చిన 108 సవరణను రద్దు చేయాలని పలువురు నేతలు కోరారు.డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ భూసాని వెంకటేశ్వరరావుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ తదితరులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. కమిషన్ కార్యదర్శి బి.సైదులు, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్, డీఆర్ఓ అమరేందర్, ఆర్‌డిఓ అశోక్ రెడ్డి, నల్లగొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నజీమ్ అలీ, యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, సూర్యాపేట బీసీ సంక్షేమ అధికారి అనసూయ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో అంతర్భాగం

- రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి
- నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాలలో తెలంగాణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన 'నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి శనివారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటైన నవంబర్ 16ను జాతీయ పత్రికా దినోత్సవంగా పరిగణిస్తూ దేశవ్యాప్తంగా పత్రికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. మీడియా ప్రతినిధులు, సంస్థలు, ప్రజలకు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పత్రికా స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని, దేశంలో ప్రజాస్వామ్యం పొందుతున్న, కోరుకుంటున్న వారందరికీ ప్రజాస్వామ్యం ఇంకా ఫరిఢవిల్లాలనుకునే వారందరికీ పత్రికా స్వేచ్ఛ అవసరమని అన్నారు. ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, పత్రికలకు స్వేచ్ఛ లేనప్పుడు అది ప్రజాస్వామ్యం కానేరదని, నిరంకుశ పాలన అవుతుందని చెప్పారు. పత్రికా రంగానికి సంబంధించి భారతదేశంలో నేడు పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, ఇందుకు ఉదాహరణ ఇటీవల మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో జర్నలిస్టులు చనిపోవడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛ మనుగడ ప్రశ్నార్థకమైందన్నారు. పత్రికా స్వేచ్ఛకు అనేక ఆటంకాలు వస్తున్నాయని, దీనిని ఎదిరించి కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. పత్రికా రంగానికి ప్రజల అండదండలు కొనసాగితే తప్ప మనుగడ లేదని చెప్పారు. గతంలో అనేక మంది వ్యక్తులు, సంస్థలపై కొన్ని జిల్లాల్లో పుస్తకాలు వచ్చినప్పటికీ తెలంగాణ సాహిత్య పరిషత్ రూపొందించిన నల్లగొండ జిల్లా సారస్వము సమగ్రంతో కూడుకొని ఉందని చెప్పారు.

పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు

- ఇంట్లో కూర్చొని ఆన్‌లైన్‌లో ఉద్యోగం చేయొచ్చని గాలం
- మాయమాటలతో డబ్బులు కాజేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంట్లో కూర్చొని.. ఆన్‌లైన్‌లో పార్ట్‌టైం ఉద్యోగం చేస్తూ లక్షల్లో జీతాలు పొందొచ్చని నమ్మించి డబ్బులు దండుకుంటున్న ఇద్దరు నిందితులను హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం డీసీపీ కవిత తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన కృష్ణ బాబన్‌రావు పవార్, రమాకాంత్ జీవన్ ధనవతేలు స్నేహితులు. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్న ఇద్దరు దేశవ్యాప్తంగా టెలీగ్రామ్ ఐడీలను గుర్తించి ఆన్‌లైన్‌లో ఉద్యోగాలిపిస్తామని, రుణాలు, పెట్టుబడులను సైతం పెట్టిస్తామని ర్యాండమ్‌గా సందేశాలు పంపించేవారు. స్పందించిన వారితో ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాలిప్పిస్తామని, ముందుగా డిపాజిట్ చేయాలని నమ్మించేవారు. ఆ తర్వాత మీకో ఆన్‌లైన్, వెబ్‌సైట్ అకౌంట్స్ తీయాలని, దానికోసం ప్రత్యేకంగా ఐడీలను క్రియేట్ చేస్తామని, రిజిస్టర్ చేస్తామని నమ్మించి లక్షల్లో డబ్బులు వసూలు చేసేవారు. మరికొన్ని సందర్భాల్లో ఇన్వెస్ట్‌మెంట్ పెడితే సులువుగా డబ్బులు సంపాదించొచ్చని కొందరికి గాలం వేశారు. ఇదే తరహాలో నగరానికి చెందిన ఓ యువకున్ని టార్గెట్ చేసిన నిందితులు ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాలిపిస్తామని నమ్మించారు. రిజిస్ట్రేషన్ పేరుతో డబ్బులు తీసుకున్నారు. ఇదే తరహాలో వివిధ కారాణాలు చెప్పి రూ.1,61,378 వివిధ అకౌంట్స్‌లో డిపాజిట్ చేయించుకున్నారు. ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో డబ్బులు దండుకుంటున్నారని సీసీఎస్‌లో ఫిర్యాదు రావడంతో సీసీఎస్ పోలీసులు.. నిందితులపై ప్రత్యేక నిఘా వేశారు. ఇద్దరిని అరెస్టు చేశారు. ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్, డెబిట్ కార్డులు, చెక్‌బుక్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై దేశవ్యాప్తంగా 140 కేసులున్నాయని, తెలంగాణాలో 9 కేసులున్నాయని డీసీపీ తెలిపారు.

ఢిల్లీలో తీవ్రస్థాయిలో పడిపోయిన గాలినాణ్యతలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు తీవ్రంగా పడిపోయాయి. శనివారం ఉదయం 9 గంటలకు ఢిల్లీలోని షాదీపూర్‌లో 457 గాలి నాణ్యతలు అత్యంత తీవ్రమైన స్థాయిలో పడిపోయాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో నరేలా (449), వజీర్‌పూర్ (441), జహంగీరూరి (445), మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఎక్యూఐలు 400గా నమోదైనట్టు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.కాగా, వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ ప్రభుత్వం అంత:రాష్ట్ర నాన్ ఎలక్ట్రికల్ (ప్రయివేటు బస్సులు, పెట్రోల్, డీజిల్ వాహనాలు) వాహనాలపై నిషేధం విధించింది. ఒకవేళ నాన్ ఎలక్ట్రిక్ వాహనాలు రోడ్డుపై తిరిగితే.. ఆ వాహనాలకు ప్రభుత్వం రూ. 20 వేల జరిమానా విధించనున్నట్టు ఆదేశాలు జారీ చేసింది.

THE YAMUNA NAGAR COOPERATIVE HOUSING SOCIETY LTD., Regd. No. TAB-450
8-2-416/AF/3, Stone Valley, Road No.4, Banjara Hills, Hyderabad.

ELECTION NOTICE

All the members of The Yamuna Nagar Cooperative Housing Society Ltd., (Regd.No.TAB-450), Stone Valley, Road No.4, Banjara Hills, Hyderabad, are hereby informed that Elections to constitute (07) Managing Committee members of the Society as ordered by the State Coop. Election Authority, Telangana, Hyderabad vide Prods. Rc. No. 4683/HYD/SCEA/2024, dated: 12-11-2024 shall be held on 28-11-2024 and the detailed Election Programme is shown below.

DETAILED PROGRAMME

Date	Time	Programme	Place
20-11-2024 21-11-2024 22-11-2024	11.00 AM to 3.00 PM	Filing of Nominations for the post of (07) Managing Committee Members	Club House # 8-2-416/AF/3, Stone Valley, Road No.4, Banjara Hills, Hyderabad.
23-11-2024	11.00 AM onwards	Scrutiny of Nominations and publications of valid list of Nominations	Club House # 8-2-416/AF/3, Stone Valley, Road No.4, Banjara Hills, Hyderabad.
24-11-2024	from 11.00 AM to 5.00 PM	Withdrawal of Nominations.	Club House # 8-2-416/AF/3, Stone Valley, Road No.4, Banjara Hills, Hyderabad.
	After 5.00PM	Publication of final list of Nominations and Allotment of symbols, if contest.	--- do ---
28-11-2024	from 9.00 AM to 4.00PM	Poling	Club House # 8-2-416/AF/3, Stone Valley, Road No.4, Banjara Hills, Hyderabad.
	From 4.30PM onwards	Counting of votes	--- do ---
	After completion of counting of votes	Declaration of Results	--- do ---

The voters are requested to produce proof of identity on the day of poll. For further details the members may contact the Election Officer on Mobile No.+9194407 46417.

Dt.16-11-2024
Hyderabad

Sd/- S. Ramesh Kumar
Assistant Registrar / Election Officer

క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd.

ప్లాట్ నెం. 28 భ్రమరాంబికా కాలనీ, బీరంగూడ, అమీన్ పూర్, హైదరాబాద్-502032,
Ph. Nos.: 08455-280777, 7625079184, email: ramachandrapuram@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

స్వాధీనతా ప్రకటన (రూల్ 8 (1) (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారైన **క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002 ద్వారా సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా క్రింద పేర్కొన్న తేదీలలో రుణగ్రహీతలు /సహ-రుణగ్రహీతలు/హామీదారులను నోటీస్‌లో పేర్కొన్న మొత్తంతోపాటు కాంట్రాక్చువల్ రేట్స్‌తో తదుపరి వడ్డీ చెప్పబడిన నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.రుణగ్రహీత బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొన్న సంతకందారు ,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002 యాక్ట్‌లోని సెక్షన్ 13 (4)లోని చదవబడిన రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా ప్రతి ఒక్క రుణగ్రహీతకు ఎదురుగా దిగువ పేర్కొన్న ఆస్తిని క్రింద పేర్కొన్న తేదీలలో స్వాధీనంలోకి తీసుకున్నారు.

క్ర. సం	రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క పేరు	స్థిరాస్తి యొక్క వివరణ	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా తేది
1	శ్రీ.కౌస్తవ్‌కుమార్‌రాయ్ మౌలిక్ (రుణగ్రహీత) మరియు శ్రీ.కల్యాణ్‌కుమార్‌రాయ్ మౌలిక్ (హామీదారు)	పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నెం.502(ఐదో అంతస్తులో) మొత్తం మరియు భాగం, "పల్లవి మాన్షన్"గా తెలిసిన బిల్డింగ్‌లో, 1000 చ.అ.ల బిల్టప్ ఏరియాతో, కామన్ ఏరియాస్ మరియు ఒక కారు పార్కింగ్‌తో కలిపి, అవిభాజ్య భూమిలో వాటా 39.59 చ.గజాలతో పాటు, మొత్తం 387 చ.గజాల నుంచి, ప్లాట్ నెం.82 పైన, సర్వే నెం. 246లో, సుభాష్‌నగర్ వద్ద ఉన్నది, జీడిమెట్ల గ్రామం, జిహెచ్ఎంసి ఖుతుబుల్లాపూర్ సర్కిల్ క్రింద,ఖుతుబుల్లాపూర్ రెవెన్యూ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మరియు సరిహద్దులు ఈ విధంగా:- మొత్తం ఆస్తి యొక్క సరిహద్దులు:- ఉత్తరం:ప్లాట్ నెం.82 యొక్క పార్ట్ మరియు పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు : పొరుగువారి భూమి, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు.,ఐదో అంతస్తులో ఫ్లాట్ నెం. 502 యొక్క సరిహద్దులు:- ఉత్తరం : లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు :ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ & ఓపెన్ టు స్కై.	02-09-2024	Rs. 45,36,889/-	11-11-2024
2	శ్రీ. అర్జున్ సింగ్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి. నిర్మాబాయి (హామీదారు)	ఫ్లాట్ నెం.501 మొత్తం, ఐదో అంతస్తులో, 700 చ.అ.ల బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాతో కలిపి) మరియు ఒక కారు పార్కింగ్ ఏరియా, అవిభాజ్య భూమిలో వాటా 22 చ.గజాలు లేదా 18.39 చ.మీటర్లతోపాటు, మొత్తం 544 చ.గజాల నుంచి, పిపిఆర్ నిర్మల నిలయంగా తెలిసినది, టిఆర్‌టి నెం. 213, 214, 215 మరియు 216పై నిర్మించినది, మున్సిపల్ నెం. 2-2-3/222 నుంచి 225 కలిగియున్నది, విద్యానగర్ వద్ద ఉన్నది, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దులు ఈ విధంగా :- మొత్తం ఆస్తి యొక్క సరిహద్దులు :- ఉత్తరం : రోడ్, దక్షిణం : పొరుగువారి ఆస్తి, తూర్పు : పొరుగువారి ఆస్తి, పడమర: రోడ్, ఫ్లాట్ నెం.501 యొక్క సరిహద్దులు:- ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.	02-09-2024	Rs. 32,67,925/-	11-11-2024

చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలమేరకు తగిన సమయంలో సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా ఆహ్వానిస్తున్నాం. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు, ఒకవేళ లావాదేవీలను నిర్వహించదలచినట్లయితే సిఎఫ్‌హెచ్ఎల్ వారికి ప్రతి ఆస్తికి ఎదురుగా పేర్కొన్న మొత్తంతోపాటు రియలైజేషన్ తేదీ వరకు వాటిపై తదుపరి వడ్డీ చెల్లించడానికి లోబడి ఉంటుంది.

తేది: 17-11-2024 ప్రదేశం: రామచంద్రాపురం/హైదరాబాద్, సం./- అధీకృత అధికారి, క్యాన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

సత్ఫలితాలిస్తున్న 'ప్రజావాణి'

- నిరుపేద చిన్నారికి ఆపరేషన్ చేయించిన అధికారులు
- సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ప్రజావాణి' కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తున్నదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సైదాబాద్‌కు చెందిన జుమాన్‌బీ భర్త 8ఏండ్ల క్రితం మరణించారు. ఆమె కుమార్తె బిస్మిల్లా బీ (16)కి మెడకు ఎడమవైపు వాచి గడ్డ ఏర్పడింది. కాన్సర్ అయ్యిండొచ్చని ప్రయివేటు ఆస్పత్రి వైద్యులు చెప్పారు. చికిత్స కోసం రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతాయని అంచనా వేసి ఇచ్చారు. చిన్న కిరాణా దుకాణం నడుపుకుంటున్న జుమాన్ బీ తనకు అంతటి ఆర్థిక స్థోమత లేదని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్య క్రమంలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి నోడల్ అధికారి దివ్యా దేవ రాజన్ ఆమె విజ్ఞప్తిని అంగీకరిస్తూ కామినేని ఆస్పత్రిలో బిస్మిల్లా బీని చేర్పించారు. ఉచితంగా ఆమెకు చికిత్స అందించి, అనంతరం అంబు లెన్స్‌లో ఆమెను ఇంటికి చేర్చారు. ఈ సందర్భంగా బిస్మిల్లా బీ ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ లేఖ రాసింది. దీనిపై సీఎం స్పందిస్తూ సత్వరం స్పందించి, మెరుగైన వైద్యం అందించి, ఆమె ప్రాణాలు కాపాడిన ప్రజావాణి అధికారులను అభినందించారు. అలాగే బిస్మిల్లాబీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

అగ్గితో జరపైలం

- సెక్రెటేరియట్‌లో ఫైర్ సర్వీస్ డెమో

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ హెచ్చరించింది. అనుకోకుండా జరిగే అగ్నిప్రమాదాల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఫైర్ సేఫ్టీపై అక్కడి స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) భద్రతా సిబ్బంది, ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. గతంలో తెలంగాణ స్పెషల్ పోలీసుల రక్షణలో ఉన్న సచివాలయం భద్రతను ఇటీవల ఎస్పీఎఫ్‌కి అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జీవీ ప్రసాద్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు జన్య, ఏ యాదయ్య తదితరులు అగ్నిమాపక ప్రాథమిక అవగాహన, ఫైర్ ఎక్స్ టింగ్విషర్లు, ఫిక్స్‌డ్ ఫైర్ ఇన్‌స్టాలేషన్‌లను ఎలా ఉపయోగించాలి అనే అంశాలను వివరించారు. ఫైర్ సేఫ్టీ నివారణతో సహా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ప్రజలను తరలించే విధానాల గురించి అగ్నిమాపక అధికారులు ఎస్పీఎఫ్ సిబ్బందికి తెలియజేశారు. బ్రొంటో స్కై లిఫ్ట్ (బీఎస్ఎల్) ద్వారా టెర్రాస్ నుంచి ఎలా రక్షించాలి... శ్వాస వ్యాయామాలు, కృత్రిమ శ్వాసక్రియ వంటి పలు విషయాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎనర్జీ సెక్రెటరీని కలిసిన టీఎస్‌పీఈఏ ప్రతినిధులు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్(టీఎస్‌పీఈఏ) నూతన కార్యవర్గం శనివారం విద్యుత్ సౌధలో ఇంధనశాఖ కార్యదర్శి, టీజీజెన్‌కో సీఎమ్‌డీ సందీప్‌కుమార్ సుల్తానియాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఇంధనశాఖ కార్యదర్శి అభినందనలు తెలిపారు. 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా కోసం కృషి చేయాలని సందీప్ కుమార్ సుల్తానియా కోరారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీ రత్నాకరరావు, పీ సదానందం, అసోసియేట్ ప్రెసిడెంట్ జనప్రియ, అడిషనల్ సెక్రటరీ జనరల్ వెంకటేశ్వర్లు, గోపాల్‌రావు, కిరణ్, సత్యనారాయణరాజు, విద్యాసాగర్, కిషోర్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, చిత్తరంజన్, వెంకటేష్, సురేష్‌కుమార్, సురేష్‌బాబు, లక్ష్మీప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయాల చైర్మెన్ల నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని నాలుగు జిల్లా గ్రంథాలయాలకు చైర్మెన్లను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. హన్మకొండ జిల్లా గ్రంథాలయం చైర్మెన్‌గా మహ్మద్ అజీజ్ ఖాన్, జనగాం జిల్లా గ్రంథాలయం చైర్మెన్‌గా మరుజోడు రాంబాబు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయం చైర్మెన్‌గా బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయం చైర్మెన్‌గా మహ్మద్ అవాస్ అలియాస్ రహమాన్‌ను ప్రభుత్వం నియమించింది.

సాంస్కృతిక సారధిగా గుమ్మడి వెన్నెల

- ప్రభుత్వం ఉత్తర్వులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సాంస్కృతిక సారథిగా దివంగత ప్రజా కళాకారుడు, గద్దర్ కూతురు గుమ్మడి వెన్నెలను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.శ్రీధర్ శనివారం జీవో నెంబర్ 228 విడుదల చేశారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలు, పథకాల సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు తెలంగాణ చారిత్రక, సాంస్కృతికతను చాటి చెప్పేందుకు సారధి కృషి చేస్తుందని పేర్కొన్నారు.


డిగ్రీ, ఇంజినీరింగ్ పట్ట భద్రులకు విదేశాల్లో ఉద్యోగాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకునే డిగ్రీ, ఇంజినీరింగ్ పట్ట భద్రులు తమ బయోడేటాను పంపించాలని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) సీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్ పాసైన వారు ఈ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు. జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరీ,పోలాండ్ సౌది అరేబియా తదితర దేశాల్లో ఆకర్షణీయమైన జీతం లభిస్తుందనివెల్లడించారు. మరిన్ని వివరాలకు 9440098590,9440051452 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్య

- పోలీసులకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు



నవతెలంగాణ-సంగారెడ్డి

గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కొత్తలాపూర్ గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సదాశివపేట్ మండలంలోని మగ్దుంనగర్‌కు చెందిన తన్నీరు దివ్యవాణి- పాండురాజు దంపతుల చిన్న కూతురు స్వాతి కొత్తలాపూర్ గ్రామంలోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. అయితే, శనివారం ఉదయం తరగతి గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని స్వాతి ఆత్మహత్య చేసుకుంది. గమనించిన సిబ్బంది వెంటనే సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. కాగా స్వాతి మృతి పట్ల కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర విచారణ జరిపించాలని సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తల్లి దివ్యవాణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ విశ్వజన్ చెప్పారు.

గేదెలు సంతకు...పాలు ప్రయివేటుకు

దయనీయ స్థితిలో పాడి రైతులు

విజయడెయిరీకి తగ్గుతోన్న పాలు

- బిల్లులు ఆలస్యం... పెరుగుతున్న భారం
- దాణా, తౌడు, వరిగడ్డి, మందుల ఖర్చులు పెరిగి అప్పులపాలు
- పాలకేంద్రాలపై రైతుల ఒత్తిడి
- డిస్ట్రిబ్యూటర్లకు ఉద్దెర ఇస్తున్న విజయ డెయిరీ యాజమాన్యం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వినియోగదారులకు, పాడి రైతులకు అత్యంత నమ్మకమైన విజయ డెయిరీ పలు విమర్శలకు గురవుతున్నది. దాని నిర్వహణ లోపాలు పాడి రైతుల పాలిట భారంగా మారాయి. గత ప్రభుత్వం లీటర్‌కు నాలుగు రూపాయల ప్రోత్సాహకం ఇస్తామని మాట తప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం లీటర్‌కు ఐదు రూపాయలు ఇస్తామన్న మాట ఏడాదైనా నిలబెట్టుకోలేదు. పాడి రైతులకు నాలుగైదు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో చాలా మంది రైతులు తమ గేదెలను సంతకు అమ్ముకుంటు న్నారు. విజయ డెయిరీకి పాలు పోసే రైతులు ఇతర డెయిరీలకు మళ్లుతున్నారు. పాలకులు పాడి రైతులను పట్టించుకోకపోవడం, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రయివేటు డెయిరీలకు కనక వర్షాన్ని కురిపిస్తున్నది. విజయ డెయిరీని నమ్ముకున్న రైతులను నట్టేట ముంచుతున్నది. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో నాలుగు బిల్లులు, మరికొన్ని చోట్ల ఆరు బిల్లులు (15రోజులకొసారి) రైతులకు బకాయి పడింది. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. విజయ డెయిరీకి రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది రైతులు పాలు పోస్తారు.

వీరిలో అత్యధికంగా సన్న, చిన్నకారు రైతులే కాకుండా అత్యంత నిరుపేద రైతులున్నారు. పాడియే వారి జీవనాధారం. ప్రతి 15 రోజులకొక్కసారి దాదాపుగా రూ.25 కోట్లు విజయ డెయిరీ చెల్లించాలి. సగటున నాలుగు బిల్లులంటే వంద కోట్లు రైతులకు ఆ సంస్థ బకాయి పడింది. ఉద్దెరకు పాల ప్యాకెట్ కూడా దొరదు. కానీ విజయడెయిరీ యాజమాన్యం మాత్రం ఉదాసీనంగా డిస్ట్రిబ్యూటర్లకు దాదాపు రూ.70లక్షల విలువైన పాలను ఉద్దెరతో సరఫరా చేసినట్టు రైతులు ఆరోపి స్తున్నారు. అందుకే తమకు సకాలంలో విజయడెయిరీ బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ డెయిరీ పాల కేంద్రాలకు రోజు పాలు పోసినా బిల్లులు మాత్రం సకాలంలో చెల్లించకపోవడం వల్ల రైతులపై భారం పడుతున్నది. గేదెలు, ఆవులకు ప్రతిరోజు ఆహారంగా దాణా, తౌడు, వరిగడ్డి కొనాల్సి వస్తున్నది. వాటిని ఆహారంగా ఇవ్వకపోతే పాల ఉత్పత్తి కూడా బాగా తగ్గిపోతుంది. అందువల్ల తప్పనిసరిగా వాటిని కొనాల్సిందే. పాల బిల్లులు చెల్లించక పోవడంతో పశువుల మేతను అప్పులు చేసి కొనాల్సి వస్తుంది. ఒకవైపు బిల్లులు రాక...మరోవైపు గేదెలు, ఆవులకు ఆహారం అందించలేక రైతుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. విజయడెయిరీకి, పాడి రైతులకు అనుసం ధానంగా వ్యవహరిస్తున్న పాల కేంద్రాల నిర్వాహకుల పరిస్థితి మరింత దయనీయంగా ఉన్నది. రైతులు ఏ పాల కేంద్రంలో పాలు పోస్తున్నారో, వారిపై బిల్లుల కోసం ఒత్తిడి పెంచుతున్నారు. ఒక్కొక్క పాల కేంద్రం సేకరణ సామర్థ్యాన్ని బట్టి రూ. 60 వేల నుంచి లక్ష, రెండు లక్షల వరకు బిల్లులు చెల్లించాల్సి వస్తున్నది. సకాలంలో విజయ డెయిరీ రైతులకు చెల్లించకపోవడంతో పాల కేంద్ర నిర్వాహకులు కూడా అప్పు చేసి రైతులకు చెల్లించాల్సి పరిస్థితి వస్తున్నది. దీంతో అటు రైతులు, ఇటు పాలకేంద్రాల నిర్వాహకులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో, ప్రయివేటు సంస్థల్లో కొంత మంది రైతులు అప్పులు తీసుకుని గేదెలు, ఆవులను కొంటారు. డెయిరీకి పాలు పోయడం ద్వారా వచ్చిన డబ్బులతో నెల నెల కిస్తీలు చెల్లిస్తారు. చాలా చోట్ల ప్రస్తుతం కిస్తీలు కూడా కట్టలేక పోతున్నట్టు చెబుతున్నారు. వడ్డీలు చెల్లించాలంటూ ఆ సంస్థలు ఒత్తిడి పెంచు తున్నారని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో తౌడు (50 కేజీల బస్తా) ఏడాది కాలంలో రూ. 1200 నుంచి రూ.1800 వరకు పెరిగింది. దాణా కేజీకి రూ. 40 నుంచి రూ. 46 వరకు పెరిగింది. వరిగడ్డి మోపు రూ.110 పలుకున్నది. వీటితోపాటు పాడి పశువులు అనారోగ్యం పాలైతే చికిత్స నిమిత్తం కూడా పెద్ద ఎత్తున్న ఖర్చు చేయాల్సి వస్తున్నది. దీంతో విధిలేని పరిస్థితుల్లో రైతులు గేదెలు, ఆవులను పోషించలేక అడ్డికి పావుసేరు చొప్పున అమ్ముకుని కూలీ పనులకు పోతున్నట్టు తెలిపారు.

పాడి రైతులకు ప్రోత్సాహకం ఏది ?

పాడి రైతులకు నాలుగు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. రైతాంగం తీవ్ర అసంతృప్తితో ఉన్నది. పాడి సంరక్షణ మందులు, గడ్డి విత్తనాలు 50 శాతం సబ్సిడీపై ఇవ్వాలి. బిల్లులు సకాలంలో రాకపోవడంతో రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పాడి రైతులకు కూడా రైతు బీమా సదుపాయం కల్పించాలి. లీటర్‌కు ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ఎన్నికల హామీ మేరకు అమలు చేయాలి. పాడి రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతం చేస్తాం.

-టి. సాగర్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రైతు సంఘం

అప్పు చేసి రైతులకు ఇస్తున్నా...

తన పాల కేంద్రానికి రోజుకు రెండు వందల లీటర్లు వచ్చేవి. ప్రస్తుతం 80 లీటర్లు మాత్రమే పోస్తున్నారు. ఐదు నెలలుగా విజయ డెయిరీ బిల్లులు ఇవ్వడం లేదు. తాను అప్పు చేసి రైతులకు ఇచ్చాను. సరిపోకపోతే బంగారు కూడా తాకట్టు పెట్టా. అయినా యాజమాన్యం పట్టించుకోవడం లేదు. బిల్లులు రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. తనపై ఒత్తిడి తెస్తున్నారు.

- ఎమ్మడి శ్రీనివాసరావు లాలాపురం పాలకేంద్రం నిర్వాహకులు

బాకీలు చెల్లించలేపోతున్నాం

ఐదు నెలలుగా పాల బిల్లులు చెల్లించడం లేదు. దీంతో బాకీలు చెల్లించలేపోతున్నాం. దాణా, తౌడు, వరిగడ్డి తదితర ధరలు పెరిగాయి. ప్రభుత్వం సబ్సిడీ దాణా కూడా ఇవ్వడం లేదు. పదేండ్లుగా పాలు పోస్తున్నా...కనీసం పాల క్యాన్ కూడా ఇవ్వలేదు. చివరికి బకెట్ ఇవ్వదు. పాలు ఎందుకు పోయాలి.

-వరదబోయిన భూలక్ష్మి పాడి రైతు

సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజ్‌కు ప్రయత్నాలు



- ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద మహాధర్నా

త్వరలో ఉద్యోగులతో చర్చలు : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

నవతెలంగాణ - ముషీరాబాద్

ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన మాదిరిగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ చెప్పారు. శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ.. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీనిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమం వల్ల సమయం లేకపోవడంతో మాట్లాడలేకపోతున్నామని, త్వరలో ఉద్యోగస్తులను పిలిచి చర్చించి.. సత్వరమే చర్యలు తీసుకొని రెగ్యులరైజేషన్ చేయడమే కాకుండా ఇతర అంశాలను ప్రకటించనున్నట్టు తెలిపారు.

ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టాక.. దాన్ని కేంద్రం అంగీకరిస్తూ సవరణ చేసి అదనపు నిధులు విడుదల చేసి ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ నిరంతరం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. క్రమబద్ధీకరణకు కేంద్రంతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకుంటామని, ఉద్యోగ భద్రతకూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. లేదంటే ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. క్రమబద్ధీకరణ సమగ్ర శిక్ష ఉద్యోగుల హక్కు అన్నారు. 15 నుంచి 18 ఏండ్లపాటు వారు సేవలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయకుంటే పోరాటాలు చేస్తామన్నారు.తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దుండిగల్ యాదగిరి దుండిగల్ యాదగిరి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు తక్షణమే పే స్కేల్ అమలు చేయాలన్నారు. ప్రతి ఉద్యోగికీ జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద రూ.10 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు ఒక్క హామీ అమలు చేయలేదని, వెంటనే ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య, కార్యనిర్వాహక అధ్యక్షులు వి.అనిల్ చారి, కోశాధికారి దుర్గం శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లేష్, సురేందర్, సహదేవ్, క్రాంతి కుమార్, ముఖ్య సలహాదారులు శ్రీధర్‌రెడ్డి, మెహబూబ్ పాషా, ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్, ఫాతిమా, యాదగిరి, రమేష్ జానకి పాల్గొన్నారు.

పది సూత్రాలతో ముందుకు

- మోడీ సర్కార్‌కు సంపూర్ణ మద్దతు
- కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి
- సోషల్ మీడియా నియంత్రణకు చర్చ జరగాలి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచేందుకు పది సూత్రాలతో ముందుకు వెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం నాడిక్కడ వందేళ్ల హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్ (హెచ్టిఎల్ఎస్) 22వ ఎడిషన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడారు. వైసీపీ హయాంలో తన అరెస్టు, సోషల్ మీడియా, ఎన్డీఏ పాలన, రాష్ట్ర అభివృద్ధిపై చంద్రబాబు మాట్లాడారు. "ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండాలనేది మా లక్ష్యం. అందుకు పది సూత్రాలతో ముందుకు వెళ్తున్నాం. పేదరిక నిర్మూలనకు, దేశాభివృద్ధికి ఈ పది సూత్రాలు ఉపయోగపడతాయి. పీపీపీ విధానాలు, ఉపాధి, ఉద్యోగాలు, స్కిల్ డెవలప్‌మెంట్, నదుల అనుసంధానం, అగ్రికల్చర్, లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్, డీప్ టెక్నాలజీ దేశాభివృద్ధిలో భాగం కావాలి. మన దేశంలో జనాభా తగ్గుదల గురించి మనం మాట్లాడుకోవాల్సిన సమయం వచ్చింది. ఎక్కువ మంది పిల్లలు ఉండాలి. జనాభా నిర్వహణతో మన దేశం ముందుకు వెళ్లాలి. దీనిపై చర్చ జరగాలి. కూటమి ప్రభుత్వానికి ప్రజల అభివృద్ధి మాత్రమే ధ్యేయం" అని అన్నారు.

కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి

కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం కొనసాగుతూ ఉంటే అభివృద్ధి మరింత వేగంగా చేసే వీలుంటుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో కూటమి పరిపాలన ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2024లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని తెలిపారు. గత ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో పాటు, ఎన్డీఏ కూటమిపై ప్రజలకు స్పష్టమైన భరోసా కలిగిందన్నారు. "కుటుంబంలో విభేదాలు సాధారణం. కానీ ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించడం చాలా ముఖ్యం. సంకీర్ణ ప్రభుత్వంలోనూ ఇంతే. విభేదాలను పక్కనపెట్టి ఒక మాటపై నిలబడాలి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం ఇదే చేస్తోంది" అని అన్నారు.

సోషల్ మీడియా నియంత్రణకు చర్చ జరగాలి

దేశంలో సోషల్ మీడియాను నియంత్రించేందుకు చర్చ జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. "ప్రజాస్వామ్యంలో సోషల్ మీడియా పాత్ర దుర్బలంగా మారింది. మహిళలు, రాజకీయ నేతలను అగౌరవ పరిచేందుకు కొందరు క్రిమినల్స్ సామాజిక మాధ్యమాలను వాడుకుంటున్నారు. ఇదే ఇప్పుడు అతిపెద్ద సవాలు. సోషల్ మీడియాలో మమ్మల్ని మాత్రమే కాదు, సొంత తల్లిని, చెల్లిని కూడా బూతులు తిట్టిస్తుంటే, వాళ్లని ఏమనాలి? ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకూడదా? సోషల్ మీడియాలో మహిళలని వేధించే వారిని ఎలా కంట్రోల్ చేయాలి? ప్రజాస్వామ్య దేశంలో సోషల్ మీడియా పరిస్థితి చాలా దుర్బలంగా మారింది. సోషల్ మీడియాని నియంత్రించేందుకు చర్చ జరగాలి" అని అన్నారు.

మోడీ సర్కార్‌కు తమ సంపూర్ణ మద్దతు

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భారతదేశం చాలా గొప్పదని, దేశం కోసం అందరం కలిసి పని చేస్తామని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. 1989 నుంచి టీడీపీ దేశ రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషించిందన్నారు. దేశ అభివృద్ధి కోసం టీడీపీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. అక్రమ కేసులు పెట్టి 53 రోజులు పాటు వైసీపీ ప్రభుత్వం తనను వేధించిందని అన్నారు. చేయని తప్పునకు శిక్ష అనుభవించానన్నారు. తాను 45 ఏండ్ల పాటు ఎన్నో ప్రజా ప్రయోజన విధానాలు తీసుకొచ్చి, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల కోసమే పని చేశానని అన్నారు. జైల్లో ఉన్న 53 రోజులు ఎక్కడా తాను నిరుత్సాహ పడలేదని, మరింత పట్టుదల పెరిగిందని అన్నారు. ఆ పట్టుదల ప్రజలకు సేవ చేయటానికి ఉపయోగిస్తున్నానని పేర్కొన్నారు.

విద్యావ్యవస్థలో 'వాయిస్ అండ్ స్పీచ్'

భాగస్వామ్యం కావాలి

ప్రముఖ నాటక దర్శక రచయిత గరికపాటి ఉదయభాను



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యావ్యవస్థలో 'వాయిస్ అండ్ స్పీచ్' భాగస్వామ్యం కావాలని ప్రముఖ నాటక దర్శక రచయిత గరికపాటి ఉదయభాను అన్నారు. భావ వ్యక్తీకరణకు బాడీలాంగ్వేజ్, స్వరం ప్రధాన కారకాలుగా ఉంటాయని వివరించారు. సురభి కళాక్షేత్రం ఆధ్వర్యంలో 'స్వరం ఒక వరం' పేరుతో వాయిస్ అండ్ స్పీచ్ వర్క్‌షాప్ పదవ బ్యాచ్ సికింద్రాబాద్‌లోని అవర్ సాక్రీడ్ స్పేస్‌లో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. విదేశాల్లో ఈ తరహా వర్క్‌షాప్‌లు ఉన్నాయనీ, దీన్ని తెలుగురాష్ట్రాల్లో సురభి కళాక్షేత్రం ప్రాచుర్యంలోకి తేవడం సంతోషంగా ఉందన్నారు. ఆలిండియా రేడియో సీనియర్ అనౌన్సర్, నటులు, వాచస్పతి అంబడిపూడి మురళీకృష్ణ మాట్లాడుతూ మాట వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వాక్పటిమను పెంపొందించుకోవాలంటే కథలు, వ్యాసాలు, సాహిత్యాన్ని విరివిగా చదవాలన్నారు. వ్యాఖ్యాన రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలు తెలిపారు. ప్రస్తుతం వాయిస్ రంగంలో ఉన్న విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సురభి కళాక్షేత్రం వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ సురభి రమేష్ మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో భావవ్యక్తీకరణ చాలా ప్రధానమైందన్నారు. కంఠస్వరం, మాట్లాడే తీరు, అభినయంలో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. 15 ఏండ్లు పైబడిన ప్రతిఒక్కరికీ జీవితంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. వాయిస్ అండ్ స్పీచ్ వర్క్‌షాప్ పదవ సీజన్ వరకు వచ్చేందుకు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ఇస్తున్న సహాయ సహకారాలను గుర్తుచేసుకుని, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులను దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమంలో అవర్ సాక్రీడ్ స్పేస్ నిర్వాహకులు నయనతార, వాయిస్ అండ్ స్పీచ్ శిక్షకురాలు, రేడియో జాకీ స్వాతి బొలిశెట్టితో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ ఇలా...

30 రోజుల శిక్షణలో స్టోరీ టెల్లింగ్, పబ్లిక్ స్పీకింగ్, స్టేజ్ యాంకరింగ్, రేడియో, టీవీ ప్రెజెంటేషన్, పాడ్ కాస్టింగ్, న్యూస్ రీడింగ్, డబ్బింగ్ వంటి వివిధ అంశాల్లో ఆయా రంగాలకు చెందిన నిపుణులు శిక్షణనిస్తారని నిర్వాహకులు తెలిపారు. వాయిస్ వార్మప్ ఎక్సర్‌సైజులు, బ్రీతింగ్ టెక్నిక్స్, వోకల్ ఎక్సర్‌సైజులు, మాడ్యులేషన్, ప్రొనౌన్సియేషన్, డిక్షన్ వంటి అంశాల్లో తర్ఫీదు ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9490423885లో సంప్రదించాలని కోరారు.

టీజీ సెట్ ఫలితాలు విడుదల

అర్హత సాధించిన 1884 మంది అభ్యర్థులు



నవతెలంగాణ-ఓయూ

లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు సంబంధించిన అర్హత పరీక్ష టీజీ సెట్ 2024 ఫలితాలను ఓయూ వీసీ ప్రొ.కుమార్ మొలుగారంతో కలిసి ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.బాలకిష్టారెడ్డి శనివారం విడుదల చేశారు. పరీక్షకు మొత్తం 33 వేల 494 మంది దరఖాస్తు చేసుకోగా.. 26వేల 294 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 1884 మంది అర్హత సాధించారు. 7.17శాతం అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించగా, మహిళా అభ్యర్థులు 49.79శాతం, పురుషులు 50.21 శాతం ఉన్నారు. ఫలితాల కోసం అభ్యర్థులు టీజీసెట్ అధికారిక వెబ్‌సైట్ www.telanganaset.orgలో చూసుకోవచ్చని సభ్య కార్యదర్శి, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.నరేష్ రెడ్డి తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులకు త్వరలోనే వెరిఫికేషన్ ప్రక్రియ చేపడతామని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వివరించారు.

ఈ సందర్భంగా ఓయూ వీసీ మాట్లాడుతూ.. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత విద్యారంగంలో బోధన చేసే అత్యంత నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయడంలో ఈ పరీక్షకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. పరీక్ష నిర్వహణ, మూల్యాంకన ప్రక్రియలో పారదర్శకత ఉండేలా టీజీసెట్ బృందం, ఓయూ చేస్తున్న కృషిని ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు వర్సిటీ వీసీ ప్రొ.శ్రీనివాస్, ఓయూ యూజీసీ డీన్ ప్రొ.లావణ్య, ఓయూ సైన్స్ విభాగం డీన్ ప్రొ.డి.కరుణ సాగర్, ప్రొ.విజయ, కేయూ ప్రొఫెసర్ కె.రాజేందర్, మైసూర్ విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగం ప్రొ. కె.నాగేంద్రబాబు, ప్రొ. వి.సునిత, ఓయూ ఓఎస్డీ ప్రొ.జితేంద్ర కుమార్ నాయక్, ప్రొ. మురళీకృష్ణ, ప్రొ. శ్రీనగేశ్, ప్రొ.కొండా నాగేశ్వర్, ప్రొ.గంగాధర్ పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దాడుల్లో 59 మంది మృతి



గాజా : గాజాపై ఇజ్రాయిల్ సైన్యం ఏడాదికిపైగా దాడులు కొనసాగిస్తూనే ఉంది. గాజాతోనే ఆగకుండా.. లెబనాన్ సిరియా దేశాలకు కూడా ఇజ్రాయిల్ దాడులను విస్తరించిన సంగతి తెలిసిందే. తాజాగా గడిచిన 24 గంటల్లో లెబనాన్‌పై దేశవ్యాప్తంగా సాగించిన ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడుల్లో 59 మంది మృతి చెందారు. 182 మందికి గాయాలయ్యాయని లెబనాన్ ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కాగా, లెబనాన్ పౌర రక్షణ కేంద్రంపై ఇజ్రాయిల్ దాడిలో 12 మంది పారామెడిక్స్ చనిపోయారు. ఈ ఘటనపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ విచారం వ్యక్తం చేశారు. తాజాగా ఉత్తర గాజాపై ఇజ్రాయిల్ దాడికి పాల్పడింది.

ఉత్తర గాజాలోని జబాలియా శరణార్థుల శిబిరంలో నివాస భవనాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దళాలు బాంబు దాడికి పాల్పడి వాటిని కూల్చేశాయి. ఈ వీడియోను పాలస్తీనా జర్నలిస్ట్ ముహమ్మద్ అల్ షరెఫ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. మరోవైపు శనివారం లెబనాన్ రాజధాని బీరూట్‌లో కూడా ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నాయి. బీరుట్‌లోని హారెట్ హ్రీక్ ప్రాంతంలో నివాస భవనాలపై బాంబులు వేయడంతో.. అందులోని నివాసితులు సమీప భవనాల్లో తలదాచుకున్నారని మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

అపురూప గ్రంథాల ప్రదర్శన



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో ఉన్న అపురూప గ్రంథాల ప్రదర్శనను శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన గ్రంథా లయ ఉన్నత స్థాయి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రంథపాలకుల సదస్సు కార్యక్రమాన్ని ముఖ్య గ్రంథపా లకులు పీజీవి రాణి, గెజిటెడ్ గ్రంథపాల కులు సీ.అపర్ణ నిర్వహించారు. వివిధ సిబ్బంది సభ్యులు, పాఠకులు పాల్గొన్నారు.

పైపులైన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో నూతన సేవరేజ్ పైప్ లైన్ పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేకు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్, అధికారులు మోహన్ రాజ్, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇక సిల్ట్ ఛాంబర్లు తప్పనిసరి..!

- వాణిజ్య భవనాలతోపాటు నివాస సముదాయలకు సీవరేజీపై దష్టి
- సీవరేజ్ పైపు లైన్ల అప్ గ్రేడ్‌కు సూచన
- సిల్ట్ ఛాంబర్లు లేని భవంతులకు నోటీసులు
- 90 రోజుల సీవరేజీ స్పెషల్ డ్రైవ్‌లో జలమండలి సరికొత్త ప్రయోగం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తున్న హైదరాబాద్ మహా నగరంలో భారీగా మురుగునీరు ఉత్పన్నమవుతోంది. డ్రయినేజీ పైప్‌లైన్ల ద్వారా కరగని వ్యర్థాలతో ఇబ్బందులు తప్పడం లేదు. మురుగు సాఫీగా పరుగెత్తించేందుకు జలమండలి శక్తి యుక్తులు ఒడ్డుతోంది. బోర్డు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 90 రోజులు సీవరేజీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మ్యాన్‌హోల్ టు మ్యాన్‌హోల్ డీ-సిల్టింగ్‌లో డ్రయినేజీ పైప్‌లైన్ల నుంచి బయటపడుతున్న కరగని వ్యర్థాలు మురుగు ప్రవాహానికి అడ్డుపడి అవి ఓవర్‌ఫ్లో అవుతున్నట్టు జలమండలి గుర్తించింది. మురుగు నీటిలో కరగని వ్యర్థాలను ఎక్కడికక్కడే కట్టడి చేసేందుకు చర్యలకు ఉపక్రమిస్తోంది. ముందుగా వాటిని వేరు చేసి, మురుగు నీరు సాఫీగా వెళ్లేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు.

సీవరేజీ కనెక్షన్లపై దృష్టి

ప్రధానంగా మురుగునీరు అధికంగా ఉత్పన్నమయ్యే హోటల్స్, రెస్టారెంట్స్, హాస్టల్స్, హాస్పటల్స్, మాల్స్, బేకరీలు తదితర బహుళ అంతస్తుల భవనాలతో పాటు, బహుళ నివాస సముదాయాల సీవరేజీ కనెక్షన్లపై దృష్టి సారించింది. బహుళ అంతస్తుల భవన సముదాయంలో ఉత్పన్నయ్యే మురుగు నీరంతా ముందుగా సిల్ట్ ఛాంబర్‌లో చేరుతుంది. అందులో ఏవైనా ఘనపదార్థాలుంటే అక్కడ వడబోతతో అవి అక్కడే నిలిచి కేవలం మురుగు నీరు మాత్రమే డ్రైయినేజీ పైప్‌లైన్‌లోకి కలుస్తుంది. ఇలా అయితే డ్రయినేజీలో మురుగు ప్రవాహానికి ఎలాంటి ఆటంకం ఉండదని బోర్డు భావిస్తోంది. ఇందుకోసం మురుగు అధికంగా ఉత్పన్నమయ్యే బహుళ అంతస్తులు, వాణిజ్య భవనాల సీవరేజ్ కనెక్షన్లకు సిల్ట్ ఛాంబర్లు తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది.

సిల్ట్ ఛాంబర్లు లేకుంటే నోటీసులు

బహుళ అంతస్తు భవనాల వినియోగదారులు మురుగు కనెక్షన్లకు సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోకుంటే కఠినంగా వ్యవహరించాలని జలమండలి యోచిస్తోంది. ప్రధానంగా వాణిజ్య, బహుళ అంతస్తుల భవన సముదాయాల సీవరేజీ లైన్లలోనే అధికంగా మురుగులో కరగని వ్యర్థాలైన ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బొండాలు, బట్టలు, నాప్‌కిన్స్, డైపర్స్, ఇతర ప్లాస్టిక్ ఉత్పత్తులు మ్యాన్ హోళ్లలో ఉండటం జలమండలి గుర్తించింది. అలాంటివి రాకుండా.. వాటిని సిల్ట్ ఛాంబర్లకే పరిమితం చేసి, మురుగు నీరు మాత్రమే పైప్‌లైన్‌లో కలిసే విధంగా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. అందులో భాగంగానే సిల్ట్ ఛాంబర్లు లేని కొన్ని భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని యోచిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటి వరకు సీవరేజీ కనెక్షన్లకు సిల్ట్ చాంబర్లు నిర్మించుకునే విధంగా గడువు విధించాలని భావిస్తోంది. అప్పటి వరకు సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోకుంటే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.

సీవరెజ్ పైపులైన్ల అప్‌గ్రేడ్

గతంలో ఉన్న ఇండ్ల స్థానంలో కొత్తగా నిర్మించిన బహుళ అంతస్తుల సీవరేజ్ కనెక్షన్లకు అప్‌గ్రేడ్ తప్పని సరి. గతంలో ఇండిపెండెంట్‌గా ఉన్న ఇండ్ల స్థానంలో పెద్ద ఎత్తున బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారు. కానీ, అందుకు అనుగణంగా సీవరేజ్ పైపు లైన్లు మాత్రం అప్‌గ్రేడ్ చేయకుండా పాతవాటినే ఉపయోగిస్తున్నారు. దీంతో ఆ పైపులైన్లపై ఒత్తిడి పెరిగి ఓవర్ ఫ్లో, సీవరేజ్ చోకేజీ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యల్ని నివారించాలంటే.. పాత సీవరెజ్ పైపు లైన్‌ల స్థానంలో తాజా పరిస్థితికి అనుగుణంగా పైపు సైజును అప్‌గ్రేడ్ చేసుకోవాలని వినియోగదారులకు జలమండలి సూచిస్తోంది. ఇలాంటి వారిని గుర్తించి అప్ గ్రేడ్ చేసుకోవాలని నోటీసులు జారీ చేస్తోంది. అలాగే కాలనీల్లో సైతం సీవరేజీ ఔట్‌లెట్లు ఏర్పాటు చేసుకునే విధంగా వినియోగాదారులను ప్రోత్సహించాలని జలమండలి నిర్ణయించింది. సాధారణంగా కాలనీలు, బస్తీల్లో ప్రతి ఇంటికి ఒక సీవరేజ్ కనెక్షన్ ఉంటుంది. అది జలమండలి సీవరేజ్ లైనుకు అనుసంధానమై ఉంటుంది. ప్రతి ఇంట్లో మిగిలిపోయిన ఆహార పదార్థాలు తదితర ఘన పదార్థాలు సీవరేజ్ లైన్‌లో కలిసి మురుగు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని నివారించడానికి 4, ఆపైన కొన్ని ఇండ్లకు కలిపి ఒక కమ్యూనిటీ సిల్ట్ ఛాంబర్ నిర్మిస్తే ఘనపదార్థాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసే వీలుంటుంది. దీని వల్ల మురుగు సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే దీని వల్ల సీవరేజ్ లైన్ల నిర్వహణ సులభతరం అవుతుందని జలమండలి యోచిస్తోంది.

వాటర్ ఫీజబిలిటీ ధ్రువపత్రం జారీ ప్రక్రియ సులభతరం!

నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన భవన నిర్మాణదారులకు జలమండలి శుభవార్త చెప్పింది. కొత్తగా భవనాలు నిర్మించుకునే వారు జీహెచ్ఎంసీ అనుమతుల కోసం సమర్పించాల్సిన వాటర్ ఫీజబిలిటీ ధ్రువపత్రాన్ని జారీ చేసే ప్రక్రియను జలమండలి సులభతరం చేసింది. గ్రేటర్ పరిధిలోని నూతన భవనం నిర్మించాలంటే జీహెచ్ఎంసీ పర్మిషన్ తప్పనిసరి. ఆ పర్మిషన్ కోసం భవన యజమానులు విద్యుత్ ఫీజబిలిటీతో పాటు జలమండలి జారీ చేసే వాటర్ ఫీజబిలిటీ ధ్రువపత్రం సమర్పించాలి. గతంలో ఈ సర్టిఫికెట్స్ పొందాలంటే జలమండలి సర్కిల్ కార్యాలయాల్లో సీజీఎం జారీ చేసేవారు. వివిధ కారణాల రీత్యా ఈ ప్రక్రియలో జాప్యం జరిగేది. దీన్ని నివారించి, ఆ ప్రక్రియను సులభతరం చేయడానికి ధ్రువపత్రాల జారీని జలమండలి కేంద్ర కార్యాలయం నుంచే చేపట్టేలా మార్పులు చేశారు. ఇందుకోసం వాటర్ ఫీజబిలిటి ధ్రువపత్రాలు జారీ చేయడానికి జలమండలి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వినియోగదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ధ్రువపత్రాలు జారీ చేస్తుంది. ఈ ధ్రువపత్రాల కోసం వినియోగదారులు ముందుగా సంబంధిత తమ దగ్గర్లోని సీజీఎంలకు దరఖాస్తులు సమర్పించాలి. వారు 6 రోజుల పాటు వాటిని పరిశీలించి.. ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఉన్న కమిటీకి పంపిస్తుంది. సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారులు 30 రోజుల్లోగా సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుల్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం నిర్దేశిత 5 రోజుల్లో (పని దినాలు) రెవెన్యూ విభాగ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) ధ్రువపత్రాల్ని జారీ చేస్తారు. దీని వల్ల భవనాలు నిర్మించుకునే వాళ్లకు పని, ధ్రువపత్రాల విషయంలో ఆలస్యం జరగకుండా ఉంటుంది. ఈ కమిటీ ద్వారా ఈ నెలలో ఇప్పటికే 19 వాటర్ ఫీజబిలిటీ ధ్రువపత్రాల్ని జారీ చేశారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలాధారం వ్యవసాయం



- వ్యవసాయ అధికారుల సంఘం చైర్మెన్ బి. కృపాకర్‌రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకి మూలాధారమైన వ్యవసాయ రంగానికి, వ్యవసాయ దారులకు సేవలు అందిస్తున్న వ్యవసాయ అధికారులకు పదోన్నతులు, సరైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం చైర్మెన్ బి.కృపాకర్ రెడ్డి కోరారు. అధికారుకు పదోన్నతులు కల్పించి ప్రోత్సహించినప్పుడే రైతులకు మరింత సేవలు అందించేందుకు వీలవుతుందని అన్నారు. శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వ్యవసాయ అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ... దశాబ్ద కాలంకుపైగా వ్యవసాయ శాఖలో పదోన్నతులు లేకపోవడం, అర్హతలు, ఖాళీలు ఉన్నాకూడా పదోన్నతులు చేపట్టకు పోవడం బాధాకరం అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు ఇతర ప్రాంతాలకు వెళ్లి సలహాలు ఇవ్వడానికి, నిరంతరం పర్యటన చేయడానికి వాహన సౌకర్యం, ఇతర ఖర్చులు ఇవ్వకపోవడం వల్ల వ్యవసాయ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అధికారులు స్వంతంగా ఖర్చుపెట్టుకొని తిరుగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏమాత్రం నిధులు ఇవ్వకపోవడం వల్ల వ్యవసాయ అధికారులపై ఎంతో భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జి. కృపాకర్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కాంతారావు, కోశాధికారి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శశిధర్‌రెడ్డి, వైస్చర్మన్ అనురాధ, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేందర్‌రెడ్డి, ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతి మృతికి కారకులైన వారిని శిక్షించాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు



నవతెలంగాణ-ముషీరాబాద్

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండల్, కొత్తలాపూర్ బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని స్వాతి అనుమానస్పదంగా మృతి చెందింది. స్వాతి మృతి పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కావున విచారణ జరిపించి ఆమె మృతికి కారకులైన వారందరినీ చట్టపరంగా శిక్షించాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు శనివారం పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధ్యతారాహిత్యంగా ఉన్న పాఠశాల ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలని, స్వాతి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒక రికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, వారి కు టుంబానికి రెండు పడక గదుల ఇల్లు నిర్మించి ఇ వ్వాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలలో ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహి ంచకపోవడం. పిల్లల మానసిక పరిస్థితులను పాఠ శాల యాజమాన్యం నుంచి ఎదురవుతున్న ఒత్తిడీ లను అడిగి తెలుసుకోకుండా, సమస్యలను పరిష్కరి ంచకుండా, కాలయాపన చేస్తున్న ఉన్న తాధికారుల పైన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ గురుకులాలలో ఇప్పటికే పదుల సంఖ్యలో చనిపోతున్న ప్రభుత్వం దృష్టి సారించకపోవడం సిగ్గుచేటు అన్నారు, ఇకనైనా ప్రభుత్వం గురుకుల పాఠశాల మరణాలపై విచారణ జరిపించాలని కోరారు. చనిపోయిన విద్యార్థులందరికీ న్యాయం చేయాలని, మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాజకీయ లబ్ది కోసం బీజేపీ రాత్రి బసయాత్ర

- సీపీఐ(ఎం) అంబర్‌పేట కన్వీనర్ మహేందర్



నవతెలంగాణ-అంబర్‌పేట

రాజకీయ లబ్ధి కోసం బీజేపీ రాత్రి బస యాత్ర చేపట్టనుందని సీపీఐ(ఎం) అంబర్‌పేట కన్వీనర్ మహేందర్ అన్నారు. శనివారం సీపీఐ(ఎం) అంబర్‌పేట్ జోన్ కమిటీ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ.. బీజేపీ చేపడుతున్న మూసి పరివాహక ప్రాంతాల్లో రాత్రి బస ప్రజా సమస్యల కోసం కాదని, రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న కార్యక్రమం తప్ప, మూసి నిర్వాసితుల కోసం కాదన్నారు. బీజేపీ అభ్యర్థి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే మూసి పరివాహక ప్రాంతాన్ని అక్రమ దారులు ఎమ్మెల్యే సహకారంతో కబ్జా చేసి లేఅవుట్లు వేసి ప్లాట్లు నిర్మించి అమ్ముకున్నారని. పేద ప్రజలు తక్కువ ధరకు వస్తుందని కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్నారు. కానీ వారి ఇండ్లకి ఆస్తులకు, వాళ్ళ జీవనోపాధికి, వాళ్ళ జీవితాలకు ప్రమాదం ఏర్పడిందని పేర్కొన్నారు. ముందు బీజేపీ నాయకులు మూసి నిర్వాసితులకు క్షమాపణ చెప్పాలి. ఆ తర్వాత మూసి ప్రాంతంలో నిద్ర చేయాలి. కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, నేతృత్వంలో న్యాయమూర్తులు జేబీ పార్తివాల, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం బుల్డోజర్ వ్యవస్థకి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో పేద ప్రజలపై పేదలు నివసిస్తున్న ఇండ్లపై బుల్డోజర్ పెట్టి అక్రమంగా కూల్చి వేస్తుంటే దేశంలో ప్రజాస్వామ్య ఉందా అని ప్రశ్నిస్తూ అక్కడ జీవిస్తున్న ప్రజలు దేశ పౌరులు కార అని బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీరు మాత్రం ఇక్కడ రాజకీయ లబ్ధి కోసం మూసిలో నిద్ర అంటున్నారు. అయోధ్య రామాలయం పక్కనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ 18 వేల కుటుంబాలను, అలాగే సబర్మతి నది ప్రక్షాళన పేరు తోటి వేలాది కుటుంబాలను బుల్డోజర్‌తో కూల్చివేసి మీరు వాళ్ళ కుటుంబాలను రోడ్డు పాలు చేశారిని వివమర్శించారు. వారికి ఏఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వకుండా వాళ్ళ బతుకులు ఆగం చేశారు. ఇక్కడ మాత్రం మీరు రాజకీయ లబ్ధి కోసం మూసి అభివృద్ధి చేయాలంటూనే మరోవైపు ఇల్లు కూల్చోద్దంటూ చెబుతున్నారు, అంటే కట్టే విరగ వద్దు పాము చావ వద్దు అన్నట్టుగా మీ వ్యవహార శైలి ఉందన్నారు. మీది జాతీయ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది కానీ మీ పార్టీ పరిపాలించే రాష్ట్రాల్లో ఒక విధానం ప్రతిపక్ష పార్టీలు పరిపాలించే రాష్ట్రాల్లో మరొక విధానంగా మీరు వ్యవహార శైలి ఉంది. మూసి రివర్ బెడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత పూర్తిగా ప్రజలకు నష్టం వాటిల్లిన తర్వాత ఇప్పుడు రాజకీయంగా ఎక్కడ వెనకబడి పోతామని మూసిలో నిద్ర అని కొత్త రాగం ఎత్తుకొని ప్రజలకు మద్దతు ఇస్తున్నట్టుగా నటిస్తూ ప్రజల మోసం చేస్తున్నారు. నిజంగా మీరు ప్రజల పక్షాన పోరాడే వారైతే మూసి రివర్ బెడ్ ప్రక్షాళనకు గవర్నర్ ఆమోదం ముద్ర వేయక ముందే మీరు ఆపాల్సి ఉంది. ఇప్పుడు దీన్ని వ్యతిరేకిస్తున్నట్టు నటిస్తున్నారు, అంటే రాజకీయంగా ఎక్కడ వెనుకబడి పోతామోనని పేద ప్రజలకు అండగా ఉంటున్నట్టుగా నటిస్తూ పేదలను మోసం చేస్తున్నారని మహేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు జి.రాములు, బి.సుబ్బారావు పాల్గొన్నారు.

రాజధాని బ్యాంక్ చైర్మెన్‌గా నర్సింహారెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మెన్‌గా వేమిరెడ్డి నర్సింహారెడ్డి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ అధ్యక్షుడుగా, జాతీయ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ డైరెక్టర్గా కూడా వ్యవహరిస్తున్నారు. కాగా, రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వ జాయంట్ రిజిస్ట్రార్ వై.పరిమిళాదేవి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో నర్సింహారెడ్డి వరుసగా ఐదవసారి చైర్మెన్‌గా ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మెన్‌గా టి.సుధీర్‌రెడ్డి, డైరెక్టర్లుగా బి.రాంరెడ్డి, ఎ.జైపాల్‌రెడ్డి, ఘన్ శ్యామ్ భేటీ, జి.కాంతిరెడ్డి, జి.నిర్మాలాదేవి, కె.శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అర్బన్ బ్యాంకులు జారీ చేసే డీడీలకు, బ్యాంక్ గ్యారంటీలకు రాష్ట్ర ప్రభుత్వం అమోదించడం లేదన్నారు. జాతీయ బ్యాంకులతో సమానంగా అర్బన్ బ్యాంకులు అందిస్తున్న సేవలను గుర్తించాలని డిమాండ్ చేశారు. అయినా వినియోగదారుల సేవలో అర్బన్ బ్యాంకులు మంచిగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి



- తెలంగాణ ఉద్యమకారుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అంబంటి శ్రీనివాస్

నవతెలంగాణ-ముషీరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అంబంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదయ్య, కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అంబంటి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మరచిపోయారని ధ్వజమెత్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు పరిపాలించి మాటలతోనే కాలగడిపిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఇచ్చిన హామీలను మరిచిపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉద్యమకారులకు 250 గజాల చొప్పున స్థలాన్ని, 25 వేల పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్‌లు, అమర వీరుల కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పి ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు చేసింది ఏమి లేదన్నారు. ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఆరోగ్య బీమా సదుపాయం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో గ్రామం నుంచి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు ఉధృతంగా ఆందోళనను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి, జేఏసీ ప్రతినిధులు గుంట రామచందర్, జనార్ధన్, వెంకటేశ్వరరావు, రాంబాబు, ఎస్.కె అబ్దుల్ మియా, రాములు, తుల్జా రెడ్డి, అన్వర్ పటేల్, కాంత, మాధురి, స్వరూప, సునీత, సుజి తదితరులు పాల్గొన్నారు

'మన సాంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే తలమానికం'

- ఆకట్టుకున్న భరత నాట్యం



నవతెలంగాణ-ముషీరాబాద్

మన దేశ సాంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికే తలమానికమని శ్రీకృష్ణ భక్తి ఫౌండేషన్ అధ్యక్షులు అనంతర కృష్ణారావు అన్నారు. శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రీకృష్ణ భక్తి ఫౌండేషన్ భాగ్యనగర ఆధ్వ ర్యంలో నిత్యగాన సంధ్య పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ నాటక నికేతన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించిన భరత నాట్యం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అనంత కృష్ణారావు మాట్లాడుతూ.. మన దేశంలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగించడం వల్లనే భక్తిభావం పెరుగుతుందన్నారు. సమాజం లోని ప్రతి ఒక్కరూ ఇతరులపై ప్రేమానురాగాలు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు శేషగిరి రావు, ప్రధాన కార్యదర్శి హరీష్ కల్మాడి, సహాయ కార్యదర్శి శ్రీనివాస్ పడితయా, కోశాధికారి అమృతేష్ తదితరులు పాల్గొన్నారు.

'ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగుండాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రతి ఒక్క విద్యార్థికి ట్రాఫిక్ రూల్స్‌పై కనీస అవగాహన కలిగి ఉండాలని నల్లకుంట ట్రాఫిక్ డిపార్టుమెంట్ వేణుగోపాల్ సూచించారు. శనివారం నల్లకుంట బ్రాంచీ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు ఆయన ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా అనుకున్న గమ్యానికి సరైన సమయానికి సురక్షితంగా చేరుకోగలరని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాలన్నారు. కొందరి నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి వారి కుటుంబాల్లో తీరని నష్టం కలుగుతుందని చెప్పారు. శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులతో ఇలాంటి అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను గుర్తు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, నారాయణగూడ డీన్, ఏజీఎం ఆలీ, కో-ఆర్డినేటర్ పుల్లారావు, నీలగిరి, ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ బ్రాండ్ పేరుతో నకిలీ వైర్లు అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నకిలీ బ్రాండ్ పేరుతో నకిలీ వైర్లు అమ్ముతున్న వ్యక్తిని సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసిన ఘటన ఆబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శైలజ తెలిపిన వివరాల ప్రకారం త్రూప్ బజార్ రామకృష్ణ థియేటర్ వద్ద రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన శంభు సింగ్ ద్విచక్ర వాహనంపై ఫినోలెక్స్, పాలీ క్లబ్ బ్రాండ్ పేర్లతో కలిగిన నకిలీ వైరు బండిల్స్ అమ్ముతున్నాడు. ఈ క్రమంలో సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్, అబిడ్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి అతడిని అదుపులోకి తీసుకొని 100కుపైగా వైర్ బండిల్స్‌లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు 15 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు.

సీసీ కెమెరాలు రక్షణ కవచంలా పనిచేస్తాయి



- దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి

నవతెలంగాణ-ముషీరాబాద్

నిఘా నేత్రాలు రక్షణ కవచం వలె పనిచేస్తాయని సికింద్రాబాద్ దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి అన్నారు. శనివారం బోలక్ పూర్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నల్లవెల్లి అంజిరెడ్డి మేనేజింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 45 వేల ఖర్చుతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ ట్రస్ట్ మేనేజర్ అంజిరెడ్డి, ముషీరాబాద్ ఇన్స్పెక్టర్ రాంబాబు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముషీరాబాద్ పోలీసులు దేవాలయంలో తనిఖీలు నిర్వహించి నిఘా నేత్రాలు ఉంటే ఆలయానికి రక్షగా ఉంటుందని భావించి నిఘానేత్రాల ఏర్పాటుకు సహకరించామన్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఐ నదీమ్ హుస్సేన్, డీఎస్ఐ. చలపతి రెడ్డి, ఎస్ఐ ప్రసాద్ రెడ్డి, నల్లవెల్లి ఊర్మిళ మాజీ చైర్మెన్, నల్లవెల్లి మల్లికార్జున రెడ్డి ,ఎస్. యాదగిరి, ఆర్. సురేష్ కుమార్, పి.సూర్య ప్రకాష్ ముదిరాజ్, వైపి. రాజు, ఎ.రామానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను పరిరక్షించడం న్యాయవాదుల కర్తవ్యం

- ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధానకార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రస్తుత ఆందోళనకర పరిస్థితుల్లో భారత దేశ రాజ్యాంగ విలువలను పరిరక్షించడం న్యాయవాదుల కర్తవ్యమని తెలంగాణ హైకోర్టు ప్రముఖ న్యాయవాది, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో న్యాయవాదులు విశేష కృషి చేశారని, భారతీయ సమాజం చట్టాన్ని స్థాపించడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన న్యాయవాదులు భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో స్వాతంత్ర్య ఉద్యమానికి దోహదపడ్డారని గుర్తు చేశారు. శనివారం సైఫాబాద్, హాంప్షైర్ హెూటల్‌లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) గ్రేటర్ హైదరాబాద్ నగర 7వ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ప్రజలకు మార్గనిర్దేశం చేసే భారత రాజ్యాంగం ఉపోద్ఘాతం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో పాటు దేశ సమగ్రత నేడు ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంతో పాటు ప్రజల హక్కులను రక్షించడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తూ ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అయన కోరారు. పౌరులందరికీ న్యాయం జరిగేలా, వారి హక్కులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదులు బెదిరింపులు, దాడులు, వేధింపులతో సహా అనేక సవాళ్లను ఎదుర్కొంటారని, న్యాయవాదుల హక్కులు, భద్రతను పరిరక్షించడానికి న్యాయవాదుల రక్షణ చట్టం అవసరమని, తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఏ.వి.కృష్ణారావు, జిల్లా మాజీ జడ్జి ఆనందరావు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు జనార్ధన్, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ అధ్యక్షులు వై.కొండల్‌రెడ్డి, కూకట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.గోవర్ధన్ రెడ్డి, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వసంత్ కుమార్, నాంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రాజవర్ధన్ రెడ్డి, సిటీ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.హర్షవర్ధన్, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కెవిఎల్, ప్రధాన కార్యదర్శి డి.జయ శ్రీనివాస్, సభ్యులు పి.రాములు, జి.రాజశేఖర్ రెడ్డి, లీలా కుమారి, జి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

‘ నేడు సిరి ధాన్యాలపై సమావేశం’

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్



చిత్రా లేవుట్ కాలనీలో సిరి ధాన్యాలపై అవగాహన సమావేశాన్ని ఆదివారం (నేడు) నిర్వహించనున్నట్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెండ్యాల నగేష్, ప్రధాన కార్యదర్శి గోదా కృష్ణారెడ్డిలు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సిరి ధాన్యాలు భుజించండి-సంపూర్ణ ఆరోగ్యంతో జీవించండి అనే అంశంపై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్.ఖాదర్ వలీ హాజరుకానున్నారని చెప్పారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని తెలిపారు. చిత్రా లేవుట్ కాలనీ సంక్షేమ సంఘం, తెలంగాణ విశ్రాంతి ఇంజనీర్ల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమావేశానికి కాలనీ వాసులందరూ హాజరు కావాలని కోరారు.

జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ- బడంగ్ పేట్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పాత్రికేయులకు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి కేఎల్ఆర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రజలకు సమాచారం అందించడంలో, సామాజిక చైతన్యం తీసుకురావడంలో పాత్రికేయులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. పత్రికలు నిజమైన సమాచారాన్ని సమాజానికి చేరవేయడమే కాకుండా, సామాజిక సమస్యలపై చర్చకు వేదికగా నిలుస్తున్నాయని, ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబిస్తూ ప్రభుత్వాలను జవాబుదారులుగా నిలబెట్టడంలో పాత్రికేయుల పాత్ర అమూల్యమైనదన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడుతూ, నిర్భయంగా సమాజానికి సేవలందిస్తున్న పాత్రికేయులందరికీ ఈ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

‘ముందు ప్రజాప్రతినిధులు..తర్వాత ప్రజలు’



నవతెలంగాణ-ఎల్బీనగర్

రాష్ట్రంలో జరిగే కులగణన సర్వేలో ముందుగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులను సర్వే చేసిన తర్వాతనే ప్రజలను సర్వే చేయాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జరిగే ఇంటి ఇంటి సర్వేలో భాగంగా ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ సీపీఐ(ఎం) పార్టీ శాఖ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) పార్టీ సరూర్ నగర్ సర్కిల్ కార్యవర్గ సభ్యులు కట్ట శ్రీనివాస్, యం గోపి నాయక్‌లు ఇంటి ఇంటికి వెళ్లి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులను సర్వే చేసి, మీడియా ముందు వారి ఆస్తుల వివరాలు మొత్తం వెల్లడించి..ఆ తర్వాత తెలంగాణలో ఇంటింటీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట వెంకన్న, వినోద్, ముస్తఫా, చంద్రకళ తదితరులు ఉన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్



నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్ డివిజన్‌లో చేపట్టిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యనగర్ కాలనీలో రూ.140.00లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, ఇన్ఫర్మేషన్ కాలనీ, సత్యనారాయణ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, మహా గాయత్రి నగర్ నుండి కుమ్మరి కుంట వరకు సుమారు రూ.167.00 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం, అదేవిధంగా సుష్మా సాయి నగర్ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తులో రూ.19.00లక్షలతో మహిళా భవన్ నిర్మాణ పనులను చేపట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, గుడాల మల్లేష్, వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

‘గ్రంథాలయ వారోత్సవాలలో క్విజ్ కాంపిటీషన్’



నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ సమాచారం కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పీడ్ రీడింగ్, క్విజ్ కాంపిటేషన్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల గ్రంథపాలకులు డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో వేగంగా చదవడానికి పోటీపడ్డారని, ఈ స్పీడ్ రీడింగ్ ద్వారా విద్యార్థులు అక్షర దోషాలు లేకుండా చదవడంలో మంచి పట్టును సాధించవచ్చని పేర్కొన్నారు. తర్వాత జనరల్ నాలెడ్జ్‌పై పోటీలను నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ జీవితంలో ఒక మంచి పౌరుడిగా నిర్మించబడాలంటే ఈరోజు పాటకుడే రేపటి నాయకుడు అవుతాడని, చదవడం ద్వారా జ్ఞానాన్ని అభివృద్ధి చెందించుకోవచ్చు అని, తద్వారా పోటీ పరీక్షలలో ప్రవేశ పరీక్షలలో మంచి అభివృద్ధిని సాధించవచ్చు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ నరసయ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ భవనానికి శంకుస్థాపన





నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్ నగర్ కోర్ట్ ఆవరణలో హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన బార్ అసోసియేషన్ నూతన భవనానికి శనివారం రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్, జడ్జి శశిధర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ధ్రువ పత్రాలు, బిల్లు మంజూరు అయ్యే విధంగా తాను చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. మిగతా పనుల నిర్మాణానికి బార్ అసోసియేషన్ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కృష్ణ, 14వ మెట్రో పాలిటన్ సూపరింటెండెంట్ రాములు, 7వ మెట్రో పాలిటన్ సూపరిటెండెంట్ శారద, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ నర్సింహా రెడ్డి, వనస్థలిపురం ఏసీపీ కాశీ రెడ్డి, ఏసీపీ బార్ కౌన్సిల్ రవి, సంతోష్ కుమార్, నరేశ్, సతీష్, ఈశ్వర్ గౌడ్, సీనియర్ న్యాయవాది త్రినాద్, ప్రవీణ్, శ్రీధర్, మహేశ్వర్, గిరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర నగర్ కాలనీలో వైన్స్, బార్ల వద్ద దుర్గంధం



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరభద్ర నగర్ కాలనీలో ఉన్న వైన్స్, బార్ల వద్ద వెలువడుతున్న దుర్గంధం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు ఫిర్యాదు చేసినట్టు జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తెలిపారు. ఈ విషయంపై శానిటేషన్ డిపార్ట్మెంట్ డీఈ నీలిమతో కలిసి శనివారం వైన్స్ పరిసర ప్రాంతాలను, వైన్స్ లోపలి ప్రదేశాన్ని కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్స్ లోపలికి వెళ్లి పరిశీలించగా పూర్తిగా దుర్గంధ భరితమైన వాతావరణం కనిపించిందన్నారు. బార్లు, వైన్స్‌లలో టాయిలెట్స్ లేక బయట, కాలనీ వీధుల్లో మూత్ర విసర్జన చేస్తున్నారని మండిపడ్డారు. కాలనీ రోడ్ల పైన మందు తాగుతుండడంతో వచ్చిపోయే మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఇలాంటి వైన్స్‌లపై జీహెచ్ఎంసీ శానిటేషన్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, జీహెచ్ఎంసీ ఫుడ్ డిపార్ట్మెంట్స్ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ వెంట వీరభద్ర నగర్ కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బండారి భాస్కర్, భరత్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, జీహెచ్ఎంసీ జవాన్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

‘పెండ్లి చేసుకోకపోతే ఎయిడ్స్ ఇంజక్షన్ ఇస్తా’



నవతెలంగాణ-హయత్‌నగర్

ఓ యువకుడు తనను పెళ్లి చేసుకోకపోతే ఎయిడ్స్ ఇంజక్షన్ ఇస్తానని ఓ యువతిని బెదిరించిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ లింగా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న విద్యార్థినికి నాగార్జున సాగర్‌కు చెందిన చెరుకుపల్లి విజయ్ అనే వ్యక్తి ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. ముందు ఫ్రెండ్‌గా ఉన్నాడు. తర్వాత ప్రేమ పేరుతో ఆ యువతని వేదించసాగాడు. వాళ్ళు సరదాగా కలిసి ఉన్న సమయంలో దిగిన ఫోటోలు, వీడియోలను అందరికి చూపిస్తానంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. ఈ నెల 14న ఆ యువతి తన కాలేజీ నుండి వస్తున్న సమయంలో వెంటపడి బలవంతంగా విజయ్ తన బైక్ మీద ఎక్కించుకుని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అంతేకాదు బాధితురాలి తల్లికి, బంధువులకు కూడా కాల్ చేసి చంపుతానని పలు మార్లు బెదిరించాడు. బాధితురాలని కాలేజీ ప్రదేశంలో వెంటబడి కొట్టాడు. అలాగే ఈ నెల 15న బాధితురాలి ఇంటికి వెళ్లి ఆమె తండ్రిపై దాడి చేశాడు. ఈ క్రమంలో విజయ్ అనే వ్యక్తి నుండి ప్రాణ హాని ఉందని బాధితురాలు, కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

నాగోల్ పూర్వ విద్యార్థుల
సంస్మరణ సభలో అన్నదానం



నవతెలంగాణ-ఎల్బీనగర్

నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం కోశాధికారి దివంగత ఆనంతుల వేణుగోపాల్ గౌడ్, దివంగత కొత్త జగన్ నేతల జ్ఞాపకార్థం మిత్రబృందం ఆధ్వర్యంలో నాగోల్ చౌరస్తాలో శనివారం సంస్మరణ సభ ఏర్పాటు చేసి.. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నొస ప్రెసిడెంట్ కందికంటి ఖన్నా గౌడ్, మేకల సత్యనారాయణ, మెండు వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి సురేష్, ప్రదీప్ కుమార్, సిద్ధి రమేష్, నాళ్ళ ఉమా మహేశ్వర్ గుప్త, పల్లే లింగం గౌడ్, వర్కల బాలరాజు, అనంతులా శ్రీనివాస్, నల్ల ప్రభాకర్, మునిందర్ రెడ్డి, అరుణ్ భాయ్, వీసం శ్రీనివాస్ రెడ్డి, బాలు, ఎర్రం శ్రీనివాస్, బాబు, సాయి, భారత్, ఆనంతులు శివ, మధు, టీజీఎస్ నాయకులు కేవీ రంగా రెడ్డి, పల్లే వినయ్ కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.25వేలు ఆర్థిక సాయం చేసిన చిలుక



నవతెలంగాణ -దిల్‌సుఖ్‌నగర్

ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లోని బాప్టిస్ట్ చర్చి అభివృద్ధికి యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి శనివారం రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని చర్చి నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లౌకిక వాదంతో అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తుందన్నారు. అనంతరం చిలుక ఉపేందర్ రెడ్డికి చర్చి అధ్యక్షులు జాషువా, కార్యదర్శి లింకాన్, కోశాధికారి రమేష్‌లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, శశి, జహంగీర్, రాజు, అనిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు



నవతెలంగాణ- నాగోల్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు కోరారు. నాగోలు డివిజన్‌లోని జైపూర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు కావాల్సిన అల్మార కోసం సంగారెడ్డి జిల్లా కలిహెర్ మండల విద్యాధికారి గంజి శ్రీనివాస్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, మల్లేష్‌లు ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు ఆధ్వర్యంలో శనివారం ఎనిమిది వేల రూపాయల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు భక్తుల శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం దాతలు స్వచ్ఛందగా ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ వరలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని ఎంఈఓ రామారావుకు విజ్ఞప్తి చేశారు. తర్వాత దాతలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి : కేఎల్ఆర్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతో జరిగిన విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమావేశంలో సౌరశక్తికి ఆమోదం లభించిందన్నారు. ఒక్కో సంఘానికి ఒక్కో మెగావాట్‌తో రాష్ట్ర వ్యాప్తంగా 4వేల ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్లాంట్స్ అనువైన స్థలాలు గుర్తించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో గ్రామీణ మహిళా సంఘాలకు రాయితీపై సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే పలు ఉపాధి అవకాశాలను ఆడపడుచులకు కల్పిస్తున్న ప్రభుత్వం...త్వరలో ఆర్టీసీ బస్సుల కొనుగోలు మహిళా సంఘాలతో చేయాలని నిర్ణయించిందన్నారు.

ఇద్దరు వివాహితలు అదృశ్యం



నవతెలంగాణ-హయత్ నగర్

ఓ వివాహిత అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టెలిఫోన్ కాలనీ, హయత్ నగర్‌కు చెందిన సౌమ్యశ్రీ-శ్రీనివాస్‌లకు 2023లో వివాహం జరిగింది. గత ఆరు నెలల కిందట వారిద్దరి మధ్య చిన్న చిన్న గొడవలు జరుగగా.. ఇద్దరికీ వాళ్ళ పెద్దలు నచ్చజెప్పి గొడవలు సద్దుమణిగేల చేశారు. ఆ తర్వాత ఎటువంటి గొడవలు జరగలేదు. ఈ నెల 15న ఇంట్లో ఎవరికి చెప్పకుండా సౌమ్యశ్రీ వెళ్లిపోయింది. ఆమె ఆచూకి కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల, స్నేహితుల దగ్గర ఆరాతీశారు. అయినా ఫలితం లేకపోయింది. దీంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



నవతెలంగాణ-హయత్ నగర్

ఓ వివాహిత అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునగనూరు గ్రామానికి చెందిన మరికంటి సౌమ్య.. తన ఆరోగ్యం బాగోలేదని తల్లిగారింటికి వెళ్లింది. తర్వాత హాస్పిటల్‌లో చికిత్స చేయించుకుంది. ఈ నెల 16న సౌమ్య తన అత్తగారింటికి వెళ్తున్నానని చెప్పి వెళ్లింది. కానీ ఇంటికి చేరుకోలేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటికీ విద్యారంగ సమస్యలపై
దృష్టి పెట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

- పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి
- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్



నవతెలంగాణ-హయత్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలల గడుస్తున్నా నేటికీ విద్యారంగ సమస్యలపై దృష్టి సారించలేదని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ విమర్శించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో హయత్‌నగర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన సమావేశానికి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, రిటైర్డ్ ప్రిన్సిపల్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయలు హాజరై మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తుందన్నారు. దీంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను బలవంతంగా ఫీజులు కట్టెలా ఒత్తిడి చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి నడుస్తున్న చిన్న తరహా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మూత పడుతున్నాయని అన్నారు. కొన్ని బడా డిగ్రీ కళాశాలలు నాన్ దోస్తు కాలేజీలుగా అవతరించి.. విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యా విధానం అంతా కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి పోయిందని, డిగ్రీ విద్య కూడా కార్పొరేట్ల వశమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇదే జరిగితే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. ఒక పక్క ఏడాది పాలన ఉత్సవాలకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మాత్రం మొండి చేయి చూపిస్తుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ గురుకుల హాస్టళ్ల సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యారన్నాడు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచినట్టు చెబుతున్నారు కానీ..అవి కూడా సరిపోవని వాటిని డబుల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థలు కళాశాలలు, యూనివర్సిటీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని కట్టడి చేయాలన్నారు. నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులను, మెట్రోపాస్‌లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు చదువులతో పాటు సామాజిక స్పృహను కలిగి ఉండి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిటైర్డ్ టీచర్ జ్వాలా వెంకటేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రహీం, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 60ని అమలు చేయాలని వినతి



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జీవో నెంబర్ 60ను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీఓ ఎమ్మెస్ నెంబర్ 60 ప్రకారం వాటర్ సఫ్ లై, ఎలక్ట్రీషన్, డ్రైవర్స్, సూపర్ వేజర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రూ.19500, కంప్యూటర్ ఆపరేటర్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్లలకు రూ.22,750 కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఈ జీఓని గత ప్రభుత్వం 11.07.2021 నాడు విడుదల చేసిందని, అప్పటి నుండి ఇప్పటివరకు మీర్‌పేట్ మున్సిపల్ పరిధిలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీఓ నెంబర్ 60ని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ విషయంపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బాలాపూర్ మండల సీనియర్ నాయకులు ఏ. వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి ఎం. నరేందర్, కార్మికులు పాల్గొన్నారు.

‘కేంద్ర పథకాలు పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలి’



నవతెలంగాణ- బడంగ్‌పేట్

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సామాజిక, మానవ వనరుల అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు కోసం జిల్లా అభివృద్ధి కో ఆర్డినేషన్, పర్యవేక్షణ కమిటీ (దిశ) పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పనిచేస్తున్న 28 శాఖలకు సంబంధించిన 67 అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలందరికీ అందించడం కోసం జిల్లా అధికారులు కృషి చేయాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్‌లోని పేదల కోసం నిర్మించే ఇండ్లను గత ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని, వాటికోసం ప్రత్యేక నిధులు కేటాయించి, అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి పేదలకు అందజేయాలని కోరారు. అలాగే మరొక మున్సిపల్ కార్పొరేషన్‌లో మరో మూడు అంగన్ వాడీ కేంద్రాలను మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, వివిధ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మెన్లు పాల్గొన్నారు.

‘కాంటినెంటల్’ కిడ్స్ హెల్త్ కార్నివాల్ సంబురాలు



- చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్‌లో పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నానక్‌రామ్‌గూడలోని కాంటినెంటల్ హాస్పిటల్స్‌లో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. వీకెండ్ కావడంతో పెద్ద ఎత్తున తల్లీదండ్రులు పిల్లలతో తరలి వచ్చి సందడి చేశారు. హాస్పిటల్ నిర్వహించిన కిడ్స్ కార్నివాల్, ఉచిత పిల్లల వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. దాదాపు 200 మందికి పైగా ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పిల్లలు ఆటపాటలతో ఫుల్ జోష్‌తో ఎంజాయ్ చేశారు. డాన్స్, మ్యూజిక్, డ్రాయింగ్ ఇంకా డిఫరెంట్ ఫుడ్ ఐటమ్స్‌తో రోజంతా ఆహ్లాదకరంగా గడిపారు. డాక్టర్లు.. పిల్లలకు ప్రోటీన్స్, విటమిన్స్‌తో కూడిన ఆరోగ్యవంతమైన, బలవర్ధక ఆహార పదార్థాల గురించి, అవి తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే జంక్ ఫుడ్, చిరుతిండ్లతో వచ్చే వ్యాధులు, వాటి తీవ్రత గురించి జాగ్రత్తలు చెప్పారు. జనరల్ హెల్త్ చెకప్స్‌తో పాటు, సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు ఫ్రీ కన్సల్టేషన్, టెస్టులు, మందులు ఇచ్చారు. కంటి సమస్యలు, డెంటల్ ప్రాబ్లమ్స్ ఇంకా చిన్న పిల్లల్లో ఎక్కువగా కనిపించే సమస్యలకు పిడియాట్రిక్, డెంటల్, ఇతర స్పెషలిస్ట్ డాక్టర్లు ట్రీట్‌మెంట్ చేశారు. ఈ కార్యక్రమానికి కాంటినెంటల్ హాస్పిటల్స్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి తో పాటు, డైరెక్టర్ రఘు ఎన్ రెడ్డి హాజరయ్యారు. పెయింటింగ్, వ్యాసరచన, ఇంకా ఇతర పోటీల్లో గెలిచిన పిల్లలకు వారు బహుమతులు అందజేసి, వారితో కాసేపు సరదాగా గడిపారు. పిల్లలను మనం ఎంత ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దితే.. ఈ దేశ భవిష్యత్ అంత ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు.

రోడ్లపై అసభ్యంగా ప్రవర్తించిన 33 మంది బైండోవర్

ఏసీపీ కృష్ణయ్య



నవతెలంగాణ-హయత్‌నగర్

రోడ్లపై పురుషుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 33మంది మహిళలను సరూర్ నగర్ తహసీల్దార్ వేణు గోపాల్ ఎదుట శనివారం బైండోవర్ చేసినట్లు ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య తెలిపారు. గత మూడు రోజుల నుంచి ఎల్బీనగర్ డివిజన్ పరిధిలో ఉన్న సరూర్ నగర్, ఎల్బీనగర్, చైతన్య పురి పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్లపై అసభ్యంగా ప్రవర్తించిన హిజ్రాలను, మహిళలను స్పెషల్ డ్రైవ్‌తో 33మందిని అదుపులోకి తీసుకుని, కౌన్సెలింగ్ నిర్వహించినట్టు తెలిపారు. ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీఆర్ఎస్ నేతకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ పరామర్శ..



నవతెలంగాణ-బాలానగర్
కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ బాలానగర్ సీనియర్ నాయకులు మహంకాళి సూరి సూర్యనారాయణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ బాలానగర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి శనివారం సూర్యనారాయణ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటేష్ గౌడ్, దేవులపల్లి కృష్ణమూర్తి, దారం సతీష్ గుప్తా, ఎలిజాల యాదగిరి, నర్రా దేవేందర్ రెడ్డి, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు ఉన్నారు.

ఘనంగా మట్టే ప్రసన్న జన్మదిన వేడుకలు..



నవతెలంగాణ-బాలానగర్
కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కూకట్‌పల్లి నియోజవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ నేతృత్వంలో.. బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్ జన్మదిన సందర్భంగా.. వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజవర్గం ఏ బ్లాక్ బి బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా..



నవతెలంగాణ కుత్బుల్లాపూర్
నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా..ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకనంద్ అన్నారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, నాయ కులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. పలు వినతులు, ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించారు.

వక్ఫ్ బోర్డు సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు...

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ -1, పద్మా నగర్ ఫేజ్ -2 సంక్షేమ సంఘం సభ్యులు శనివారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని కలిశారు. వక్ఫ్ బోర్డు సమస్యతో నిలిచిపోయిన.. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించేలా సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మనగర్ ఫేజ్ -1, ఫేజ్ -2 వాసులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లోని 55 కాలనీలలో, 171 సర్వే నెంబర్లలో గత కొన్ని రోజులుగా వక్ఫ్ బోర్డు పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేశారు. ఈ కాలనీలలోని దాదాపు 90 శాతం మంది ప్రజలు అప్పులు చేసి, లోన్లు తీసుకొని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్లాట్లు కొని పెట్టుకుంటే వక్ఫ్ బోర్డు పేరుతో ప్రజలను వ్యధకు గురిచేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా.. ఇప్పటికే పలుమార్లు ఆర్డీవో, కలెక్టర్, డిఆర్, డిఐజి, ఐజీ వంటి ఉన్నతాధికారులను కలిసి, సమస్య పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు మద్దతుగా నిలిచి నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ ఫేజ్ -1 అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, పద్మా నగర్ ఫేజ్ -2 అధ్యక్షులు సత్తిరెడ్డి, సంక్షేమ సంఘాల సభ్యులు పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, సతీష్, అప్పారావు, మురళీ, తదితరులు పాల్గొన్నారు.



సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

- ప్రజల వ్యక్తిగత వివరాలను చేర్చొద్దు
- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమగ్రంగా నిర్వహించాలని సీపీఐ (ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల వ్యక్తిగత వివరాలను చేర్చకుండా సర్వే నిర్వహించాలని పార్టీ జిల్లా కమిటీ ప్రభుత్వానికి సూచిస్తున్నట్టు తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేతో పేదలకు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందుతాయని భావించి ఈ సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. కానీ ఇందుకు విరుద్ధంగా అధికారులు తీసుకున్న వివరా లను రోడ్డు పక్కన పడేస్తున్న పరిస్థితిని చూస్తుంటే అనుమా నాలకు తావిస్తుందన్నారు. అత్వెల్లి దాటిన తర్వాత రేకుల భాయ్ సమీపంలో జరిగిన ఘటన లాగా కాకుండా ఇకనైనా అధికారులు నింపిన పారాలను ఎప్పటికప్పటికీ సమీక్ష నిర్వహిస్తూ ఆ పారాలను భద్రపరచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే అనుకుందో దాన్ని సఫలీకతం చేయాలని పార్టీ విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సర్వే వల్ల ప్రజలకు డబ్బు కూడా ఖర్చవుతుందనీ, ఈ సర్వేని పటిష్టంగా అమలు చేయాలనీ, ప్రజల మనోభావాలకు అనుగుణం గా సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

ఫేక్ కాల్స్ నమ్మొద్దు

- ఎంపికైన విద్యార్థులకు 19న కౌన్సెలింగ్
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి



నవతెలంగాణ-సిటీబ్యూరో
ఉద్యోగ నియామకాల్లో తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని మేడ్చల్-మల్కాజి గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి సూచించారు. ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 19వ తేదీన ఉదయం 10:30 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్, కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. వచ్చే సమయంలో అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యా సర్టిఫికెట్లు, స్థానికతకు సంబంధించిన ధవపత్రాలతో పాటు రావాలని తెలిపారు. ఎలాంటి ఫేక్ కాల్స్ నమ్మొద్దనీ, ఉద్యోగ నియామకాల అధికారిక సమాచారాన్ని కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, మేడ్చల్-మల్కాజిగిరి అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే విడుదల చేస్తారని తెలిపారు. ఎవరైనా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం అధికారులం అని కాల్ చేస్తే నమ్మొద్దనీ, అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు వెంటనే తెలంగాణ అవినీతి నిరోధక శాఖకు వాట్సాప్ హెల్ప్ లైన్ నెంబర్ 9440446106, టోల్ ఫ్రీ నెంబర్ 1064, ఈ మెయిల్ dg_acb@telangana.gov.in లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో నివేదించాలని కోరారు. లేదా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయంలో అన్ని పని రోజుల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.

మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో

సివిల్ సర్వీస్ పరీక్ష పై సదస్సు..



నవతెలంగాణ-మేడ్చల్
మేడ్చల్‌లోని మల్లారెడ్డి ఇంజనదినీరింగ్ కాలేజీలో శనివారం "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీస్ పరీక్షను క్లియర్ చేయడం ఎలా" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుని హైదరాబాద్‌లోని 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ జీ5 మీడియా గ్రూప్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో 21సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ పి.కృష్ణప్రదీప్ విద్యార్థులకు కీలకమైన మార్గదర్శకాన్ని అందించారు. అనేక ముఖ్య వక్తలు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణంలో బ్యూరోక్రాట్స్ కీలక పాత్ర పోషిస్తారని, ప్రధాని కూడా తన ప్రణాళికల అమలులో ఐఏఎస్ అధికారుల సూచనలు తీసుకుంటారని చెప్పారు. సివిల్ సర్వీస్ పరీక్ష విజయానికి అసాధారణ ప్రతిభ అవసరం లేదని తెలిపారు. "సాధారణ విద్యార్థులు కూడా సరైన కృషితో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు" అన్నారు. అనంతరం అకాడమీ చీఫ్ మెంటార్ డా.భవాని శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమ శిక్షణ సమయాన్ని అనవసరంగా వృథా చేయకుండా సరిగ్గా వినియోగిం చుకోవాలని, యుపీఎస్సీ సిలబస్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అభ్యర్థులకు సూచించారు. అనంతరం మల్లా రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డా. రామస్వామి రెడ్డి, యుపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష గురించి వివరిస్తూ ,ఈ పరీక్ష ద్వారా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సహా 24 విభాగాల సేవలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామస్వామి రెడ్డి, పి.కృష్ణప్రదీప్, డాక్టర్ భవాని శంకర్, గిరి ప్రకాష్ అకాడమీ నిపుణులు రూపొందించిన ప్రత్యేక స్టడీ మెటీరియల్స్‌ని విడుదల చేశారు.

సంక్షేమ పథకాలు పేదవారికి అండగా ఉంటాయి..



- కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి యువ నాయకులు శివ చౌదరి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదవారికి ఎప్పుడు అండగా ఉంటున్నాయని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ చౌదరి అన్నారు. కారు ప్రమాదంలో భారీగా గాయపడి మమత హాస్పిటల్ బాచుపల్లిలో చికిత్స పొందుతున్న టీ స్టాల్ పెట్టుకొని జీవనోపాధి పొందుతున్న కేపీహెచ్‌బీ థర్డ్ ఫేస్‌కి చెందిన గుమ్మడి వెంకటేశ్వరరావు ని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ చౌదరి, బచ్చు మల్లి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ, ఎస్టీ ప్రెసిడెంట్ బాబ్జి కుమార్‌లు పాల్గొని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ వారికి అమలవుతుందని తెలియజేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అందించడంలో.. సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడూ ముందుంటున్నారని తెలియజేశారు. చిరు వ్యాపారికి భరోసా ఇచ్చి, ఆపరేషన్ అన్ని విషయాలలో హాస్పటల్ యాజమాన్యంతో మాట్లాడతానని బండి రమేష్ తెలియజేశారని తెలిపారు.



కూకట్‌పల్లి శివాలయంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు.
నవతెలంగాణ- కూకట్‌పల్లి

27న భగత్ సింగ్ మేనల్లుడు పర్యటన..



- సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండి.యూసఫ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
ఈ నెల 27న కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట, గాజులరామారం ప్రాంతాలలో జరగబోయే భగత్ సింగ్ మేనల్లుడు జగన్మోహన్ సింగ్ పర్యటన విజయవంతం చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ.యూసుఫ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్‌లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), సీపీఐ శ్రేణులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భగత్ సింగ్ పేరు వింటేనే యువకుల రక్తం ఉరకలు ఎక్కేదని.. కానీ నేడు ప్రపంచికరణ, సినిమాలో హీరో అంటే నలుగురిని తన్ని, ఒక అందమైన అమ్మాయి కోసం ఎదురుతిరిగి పెండ్లి చేసుకూనే వాడిని హీరోగా పరిచయం చేస్తూన్నరన్నారు. ప్రజలకు అసలు హీరోలను పరిచయం చేయకుండా పక్కదోవ పడుతున్నారని వ్యాఖ్యానించారు. అందువల్ల నేడు విద్యార్థులకు, యువకులకు భగత్ సింగ్ చరిత్ర దూరం అయిందన్నారు. భగత్ సింగ్ చరిత్ర నేటి తరానికి, అందరికి తెలియచేసి అసలైన హీరో భగత్ సింగ్ అని చెప్పడానికి అఖిల భారత యువజన, విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో.. విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, పాటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే నేడు భగత్ సింగ్ పుట్టిన కుటుంబంలో పుట్టి ఆయన వారసత్వాన్ని, లక్ష్యాలను ప్రజలకు తెలియచేస్తున్న. వారి మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ మన ప్రాంతానికి వస్తున్నారని తెలిపారు. అందరూ పాల్గొని జయప్రదం చెయాల్సిందిగా కోరారు. భగత్ సింగ్ బ్రిటిష్ వారు(తెల్ల దొరలు)క్షమాభిక్ష అడిగితే క్షమాభిక్ష రద్దు చేసే అవకాశం ఉన్నపటికి తన ఉద్దేశ్యం భారతదేశానికి స్వాతంత్రం కావాలి కానీ భగత్ సింగ్ ప్రాణాలు కాపాడుకోవడానికి కాదని క్షమాభిక్ష అడగకుండా ఉరితాడును ముద్దాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్- సామ్రాజ్యవాదం నశించాలి అని నినాదాలిస్తూ మరణాన్ని ధైర్యంగా ఆహ్వానించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బాబు, రాంరెడ్డి, సీపీఐ కార్యదర్శి ఈ.ఉమా మహేష్, సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు స్వామి, వి.హరినాథ్ రావు, నర్సయ్య, డి.రాములు, పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి



- కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్
పేదలకు వరం సీఎం సహయనిధి అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ.. వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు.. ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు అందజేశారు. రూ.60,000, సీఎం సహాయనిధి నుండి (సీఎంఆర్ఎఫ్)ని మంజూరి చేయించిన కొలన్ 125, 126, 131 డివిజన్‌లోని చెందిన వాసులు మలరావు, కర్రీ సత్యనారాయణ, వీణ లక్ష్మమ్మకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం కోలన్ మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, బోయిని వెంకటేష్ , డివిజన్ అధ్యక్షులు లాయక్, గణేష్ నాయకులు జీవన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి వేణు గౌడ్, గఫ్ఫార్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత అభినందనీయం



- కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారిణి జెమిని

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
స్వచ్ఛంద సంస్థలు, దాతలు పేద విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమని నెహ్రూనగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారిణి జెమిని అన్నారు. చింతల్ డివిజన్ నెహ్రూనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న (ఒంటరి పేద విద్యార్థులు (తల్లి/తండ్రుల) పదకొండు మందికి(పదో తరగతి విద్యార్థుల) పరీక్ష రుసుమును హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాధికారిణి జెమినికి శనివారం పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో అందజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు పేదప్రజలకు, విద్యార్థులకు వృద్ధులకు, వికలాంగులకు గత ఎనిమిది సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగిస్తున్న హెల్పిగా హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్‌ను, దాత సయ్యద్ సాజిత్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్ట్ టు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రవి నాయక్, సామజిక వేత్త మధుబాబు చికిలే, ఉపాధ్యాయులు శ్రీశైలం, పద్మ ప్రియ, రాజమణి, జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
ప్రాగా 11/33.కేవి.విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి (రంగారెడ్డినగర్ సెక్షన్)లో విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు సౌభాగ్యనగర్, సుమిత్రనగర్, గుడెన్మెట్, ఏపీహెచ్‌బీ కాలనీ, పట్వారి ఎన్క్లేవ్, గురుమూర్తినగర్, గిరి నగర్, బిజెర్ నగర్, ఆస్బెస్టస్ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ.సిహెచ్.రాములు శనివారం సాయంత్రంఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఇబ్బందులు పడకుండా సహకరించాలని కోరారు.

సీసీ కెమెరాల ఏర్పాట్లకు అసోసియేషన్లు ముందుకు రావాలి

- సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం
- నేర రహిత ప్రాంతంగా బాలానగర్‌ను తీర్చిదిద్దుదాం
- త్వరలోనే గంజాయి, డ్రగ్స్, సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం
- సెక్టార్ల వారిగా ఎస్సైల నియామకం
- బాలానగర్ సీఐ నరసింహరాజు



నవతెలంగాణ-బాలానగర్
సైబరాబాద్ కమిషరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలు, బస్తీలలో చట్టాలపై అవగాహన కలిగి ఉండి ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని బాలానగర్ సీఐ నరసింహరాజు అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నట్లయితే వారి సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌లో కానీ 100కు కానీ సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐ నరసింహారాజు మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో 600 సీసీ కెమెరాలు అవసరం ఉందని తెలి పారు. ఆయా ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్నా.. ఇతరత్ర సంఘవిద్రోహ ఘటనలు జరిగిన వెంటనే సీసీ కెమెరాల ద్వారా కేసులను భేదించే అవకాశం ఉందన్నారు. తద్వారా ప్రతి ఒక్క అసోసియేషన్ వారు ముందుకు వచ్చి.. సీసీ కమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పులుపునిచ్చారు. సీసీ కమెరాల ఏర్పాటు అవసరం ఉందని వాటి ద్వారా నేరాలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. నేరాలకు పాల్పడే వారు కూడా భయపడి నేరాలకు దూరంగా ఉంటున్నారన్నారు. తద్వారా నేర రహిత ప్రాంతంగా బాలానగర్ అవుతుందన్నారు. అదేవిధంగా త్వరలోనే డ్రగ్స్, సీసీ కెమెరాలు వంటివాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రధానంగా అసోసియేషన్‌లు, బస్తీ ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ బారిన యువత పడకుండా మంచి విద్యా బుద్ధులతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు అండగా నిలవాలన్నారు. ఏ ఒక్కరూ కూడా చెడుదారి పట్టకూడదని.. తమ పిల్లలకు తల్లితండ్రులు కూడా సమాజంపై అవగాహన కల్పించడం తో పాటు చెడు అలవాట్లకు తమ పిల్లలను దూరంగా ఉండే విధంగా వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. సామాన్య ప్రజ లు కూడా ఒక పోలీసుగా భావించి ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటు చేసుకున్నా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వలన్నారు. అప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకున్న 100 లేదా 949061711430 ఇవ్వాలని ఆయన కోరారు. నేరాల నియంత్రణకు 499 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కాలనీలు, బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ల కమిటీ సభ్యులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానితులు ఎదురైనపుడు డయ ల్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలానగర్ పీఎస్ పరిధిలో ఆలయాలు 34, చర్చీలు 18, చిల్లాలు 6, దర్గాలు 5, మసీద్లు 22, గురుద్వార 1 ఉన్నట్లు తెలిపారు. అద్దెకు ఉండే వారి ఆధార్, ఫొటోలు తీసుకోవాలని యజమానులకు సూచించారు.

బాలానగర్ పీఎస్ పరిధిలో 4 సెక్టార్లు

బాలానగర్ స్టేషన్ పరిధిలో 4 సెక్టార్లు ఉన్నట్లు సీఐ నర్సింహరాజు పేర్కొన్నారు. సెక్టార్ -1 ఎస్సైగా సుభాష్ విధులు నిర్వహి స్తున్నారు. బాలానగర్ విలేజ్, కమ్మరిబస్తీ, సిక్కుల బస్తీ, దామోదరం సంజీవయ్యకాలనీ, అంబికా కాలనీ, రాజు కాలనీ, సీబీఆర్ నగర్, కల్యాణి నగర్, సాయినగర్, వినాయక్ నగర్, నవజీవన్ నగర్, గీతాన గర్, ఫిరోజ్ గూడ, ఫూల్ బాగా కాలనీ ఉన్నాయి. సెక్టార్ 2 ఎస్సైగా హజ మియా విధులు నిర్వహిస్తున్నారు. సెక్టార్ పరిధిలోని ప్రాంతాలు గౌతంనగర్, నాగార్జున కాలనీ, అక్షయ్ ఎన్‌ఎక్లేవ్, శోభన కాలనీ, కోమటి బస్తీ, బాలానగర్ కో ఆపరేటివ్ సొసైటీ, ఎన్వీసీఐ, బాలానగర్ ముంబై రహదారికి ఇరువైపుల ఉన్న పారిశ్రామికవాద ప్రాంతాలు న్నాయి. సెక్టార్ 3, సెక్టార్4, ఎస్సైగా సీహెచ్ రాం నారాయణ్ విధులు నిర్వహిస్తు న్నారు. సెక్టార్ 3లోని ప్రాంతాలు, హెచ్ఎల్ గేట్, ఐడీపీ ఎల్ టౌన్ షిప్, పాపయ్యయాదవ్నగర్, రాంరెడ్డినగర్, పద్మానగర్ ఫేజ్-1, ఉన్నాయి. సెక్టార్ 2లోని ప్రాంతాలు ఉషా కంపనీ, టెకంషే కంపనీ, డీమార్ట్, ఆదర్శనగర్, గిరినగర్, గురుమూర్తినగర్, రంగారెడ్డి నగర్, పంచశీలకాలనీ ఉన్నాయి.

కండ్లద్దాలు, ప్లేట్లు పంపిణీ





నవతెలంగాణ-ఓయూ

రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ ఆధ్వర్యంలో పుష్పగిరి విట్రో రేటిన ఇన్సిట్యూట్ వారు గత నెలలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు నిర్వహించిన కంటి పరీక్షలో అవసరం అయిన వారికి శనివారం కంటి అద్దాలు ప్రదీప్ రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ వారు అందజేశారు. అలాగే విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినడానికి 50 ప్లేట్స్ అందజేశారు. ప్రదీప్ రోటరీ క్లబ్ అఫ్ జూబ్లీ హిల్స్ కు, పుష్పగిరి విట్రియో రెటినా ఇన్స్టిట్యూట్ వారికి పాఠశాల విద్యార్థుల తరుపున తల్లిదండ్రుల తరుపున ఉపాధ్యాయుల పాఠశాల తరపున కతజ్ఞతలు తెలియజేశారు.



బేగంపేట్ మయూరి మార్క్ స్ట్రీట్‌లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదిప్ దురిశెట్టి పాల్గొన్నారు. ప్రతి ఒక్క పౌరుడు సర్వేలో ఇచ్చిన అన్నిటికి సరైన జవాబులు ఇచ్చి ప్రభుత్వం అందించే లబ్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సర్వేతో ప్రభుత్వం అందించే ఏ పథకాలు రద్దు కావని, అపోహలు నమ్మవద్దని అన్నారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

పదో తరగతి పరీక్ష ఫీజు గడువును పెంచాలి

- ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పదవ తరగతి వార్షిక పరీక్షలను రాయబోయే విద్యార్థులకు ఆన్‌లైన్ సర్వర్ బిజీ ఉండడం వల్ల ఇబ్బంది ఉంది అని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. అయితే మార్చిలో జరగబోయే వార్షిక పరీక్షలకు సంబంధించి ఈ నెల 18వ తారీఖు పరీక్ష ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ కావున గడువును పెంచాలని కోరారు. ఇంకా రెండు రోజులు మాత్రమే సమయము ఉండడం, వరుసగా సెలవులు రావడంతో ఈ ఫీజు చెల్లించడంలో విద్యార్థులకు సాంకేతిక సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు సంబంధించిన టువంటి యుడైస్ పోర్టల్ లో నమోదు చేయకపోవడమే ఇందుకు కారణం అన్నారు. సాధారణంగా రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి వివరాలను స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన యుడైజ్ పోర్టల్ లోని నమోదు చేయాల్సి ఉందని.. ఈ వివరాల ప్రకారమే విద్యార్థులకు ఉచిత భోజనము, పాఠ్యపుస్తకాల పంపిణీ యూనిఫాం అందించడం అమలు చేస్తున్నారని తెలిపారు. డేటాను బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కు బదిలీ చేస్తే టెన్త్ పరీక్ష ఫీజు చెల్లించడానికి వీలవుతుందని.. ఈ డేటా ప్రకారం విద్యా ర్థికి సంబంధించిన వివరాలతో టెన్త్ మే మో ముద్రిస్తారని చెప్పారు. ప్రభుత్వం ఈ ఏడాది కొత్తగా తీసుకొచ్చినటువంటి నిబంధ నలు కారణంగా అనేక స్కూల్లో విద్యార్థులకు ఇంకా ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ పూర్తికాలేదన్నారు.

6 నుంచి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులు సర్క్యులర్ జారీ చేశారని... ఇందులో ఒక్క విద్యార్థికి సంబంధించిన వివరాలు నమోదు కాకపోయినా టెన్త్ పరీక్ష ఫీజును చెల్లించడంలో ఇబ్బంది తలెత్తుతుందన్నారు. గత ఏడాది వరకు కేవలం టెన్త్ క్లాస్ వివరాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే పరీక్ష ఫీజులు చెల్లించడానికి అవకాశం ఉండేది కానీ ఈ ఏడాది ఖచ్చితంగా 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల వివరాలను నమోదు చేయాలనే కొత్త నిబంధనతో విద్యార్థులకు ఇబ్బంది ఉందని తెలిపారు. కావున వెంటనే ప్రభుత్వం ఆలోచించి 10వ తరగతి పరీక్ష ఫీజు తేదీని పొడిగించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యూసఫ్ గూడ, షేక్ పేట్ డివిజన్‌లకు చెందిన 10 మందికి రూ. 43,800 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను, 19 మందికి రూ. 19,02,204 విలువగల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ శనివారం యూసఫ్ గూడా డివిజన్ శ్రీ కష్ణ నగర్ లేబర్ అడ్డా వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడకార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ ముదిరాజ్, షేక్ పేట్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్, బస్వరాజు, శరత్,బాబీ, అజర్, గణేష్, కైసార్ జహాన్, గీత గౌడ్, అమ్మాజీ, స్రవంతి, అరుణ, రమాదేవి, రేణుక, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అయ్యప్ప మాలధారణ 41 రోజులపాటు ఎంతో నిష్ఠతో అయ్యప్ప స్వామిని పూజించే గొప్ప పుణ్య కార్యమని, మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం రాత్రి అమీర్ పేట డివిజన్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద అరుణ్ గురుస్వామి పర్యవేక్షణలో, సురేష్, రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ఎమ్మెల్యే హాజరయ్యారు. స్వామికి పూజలు నిర్వహించిన అనంతరం ఆయనను నిర్వాహకులు సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, గిరి యాదవ్ తదితరులు ఉన్నారు.

అమ్మాయిలకే ఎక్కువ స్టైల్స్ అనుకునేవాడిని..

- నటుడు నిఖిల్ సిద్ధార్థ



నవతెలంగాణ - బంజారాహిల్స్

తన జీవితంలో తొలిసారి ఓపెనింగ్‌కి వచ్చాననీ, ఎప్పుడూ ఇలాంటి స్టోర్‌కి రాలేదని అంత వండర్‌ఫుల్ కలెక్షన్స్ ఉన్నాయంటూ టాలీవుడ్ నటుడు హీరో నిఖిల్ సిద్ధార్ అద్వాయే ఫ్యాషన్ లేబుల్ స్టోర్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. శనివారం బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో ఏర్పాటైన అద్వాయే ఫ్యాషన్ లేబుల్ స్టోర్‌ను టాలీవుడ్ నటి, బిగ్ బాస్ 8 ఫేమ్ సోనియా ఆకులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన ఫ్యాషన్‌కు సంబంధించి పలు అంశాలను పంచుకున్నారు. అబ్బాయిలకు చొక్కా ప్యాంట్ తప్ప అంత ఎక్కువ ఏమీ ఉండవని, అమ్మాయిలకే ఎక్కువ స్టైల్స్ ఉంటాయి ఎందుకో అని తాను అనుకునేవాడినన్నారు. అయితే ఈ స్టోర్ లోపలికి అడుగుపెట్టాక తన అభిప్రాయం మారిపోయిందన్నారు. ఈ షోరూమ్‌ను చూస్తుంటే తనకు హైదరాబాద్‌లో ఉన్నట్టు లేదు మొరాకోలోనో ఉదయ్‌పూర్‌లోనో ఉన్నట్టుందని,ఇక్కడ అద్భుతమైన స్టైల్స్ కూడా అందుబాటు ధరల్లోనే ఉండడంతో తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఇకపై తాను కూడా క్లయింట్ అయిపోయానన్నారు.

సంస్థ వ్యవస్థాపకులు చంద్రేష్, రితేష్‌లు మాట్లాడుతూ రిటైల్‌లో మూడు దశాబ్దాల వారసత్వం ఉన్న గావిన్స్,భారతదేశపు గొప్ప హస్తకళల,చేనేతల సంప్రదాయాల వైభవానికి వేదికగా ఈ అద్వాయేను అందిస్తోందని పేర్కొన్నారు. తమ దుస్తుల శ్రేణి భారతదేశపు చేనేతల హస్తకళల వారసత్వానికి జేజేలు పలుకుతుందన్నారు. ఏక్ పరివార్, ఏక్ పరంపరా...సబ్కీ అనోఖి కహానీ అనే తమ థీమ్‌కు అనుగుణంగా అద్వాయే ఆవిష్కరణ ఒక స్టోర్ ఓపెనింగ్ కంటే ఎక్కువ అనీ,ఇది ఫ్యాషన్,సంస్కృతీ సంప్రదాయాల మేలు కలయికల అనుభవానికి ప్రారంభమన్నారు. ఈ కార్యక్రమంలో మిస్ టీన్ ఇండియా బిపాసా, రాష్ట్రీయ గౌరవ్ అవార్డ్స్ వ్యవస్థాపకులు సాత్విక గుప్తా, సిటీ పేజ్3, సోషలైట్స్‌లు పాల్గొన్నారు.

అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి

- నేటి నుంచి గ్రూప్-3 పరీక్ష
- హైదరాబాద్ జిల్లాలో 102 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆదివారం, సోమవారం జరగనున్న టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినవని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో తేది 17.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30 గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష ఉంటుందని(పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) అదేవిధంగా సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ –2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష ఉంటుందని తెలిపారు. తేది 18.11.2024 రోజున ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష ఉన్నందున పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులు సకాలంలో రావాలని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అలాగే హల్ టికెట్స్, ఒరిజినల్ ఐడి గుర్తింపు కార్డులు తప్పక వెంట తెచ్చుకోవాలని, సెల్ ఫోన్స్, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.



క్రమశిక్షణే ఉన్నత విజయాలకు ప్రధానం

- ప్రతిభ కనబరిచిన వారికి స్కాలర్‌షిప్‌లు ఇస్తా
- ఆర్యన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శైలజా రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

క్రమశిక్షణే ఉన్నత విజయాలకు ప్రధానం అని ఆర్యన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, పారిశ్రామిక, సామాజికవేత్త శైలజా రెడ్డి అన్నారు. శనివారం ఆమె తన పుట్టినరోజు వేడుకలను. పికెట్ ప్రభుత్వ పాఠశాల లో పిల్లలతో జరుపుకొన్నారు. రోటరీ క్లబ్ సికింద్రాబాద్ శాఖ వారు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పిల్లల మధ్య కేకను కట్ చేయించారు ఈ సందర్భంగా శైలజా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు ఉన్నత విజయాలు సాధించడానికి క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా గ్రేడ్ 10 బోర్డ్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వారి ఇంటర్మీడియట్ చదువులో సహాయపడటానికి స్కాలర్‌షిప్‌లను అందజేయనున్నట్టు ఆమె ప్రకటించారు. 9 10 తరగతుల విద్యార్థులకు అవసరమైన సామాగ్రి, జామెట్రీ బాక్స్‌లు, నోట్‌బుక్‌లు. చాక్లెట్‌ల, స్వీట్ ట్రీట్ శైలజా రెడ్డి పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ సభ్యులు పూర్తి సహకారం అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు మంజు గుప్తా, సంయుక్త కార్యదర్శి ఇందిరా గుమ్మళ్ల పాల్గొన్నారు.



పదో తరగతి పరీక్ష ఫీజు గడువును పొడిగించాలి

- బీసీ నేత లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ

పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు గడువు (ఈనెల 18 చివరి తేదీ) ఇంకా రెండు రోజులే ఉన్నందున ఫీజు గడువును 30 వరకు పొడిగించాలని విద్యాశాఖ డైరెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు వారికి సంబంధించిన స్కూల్ ఎడ్యుకేషన్ వివరాలు ఇంకా యుడైస్ పోర్టల్‌లో నమోదు చేసుకోలేదని తెలిపారు. గతంలో కేవలం పదో తరగతి విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే ఫీజు చెల్లించే అవకాశం ఉండేదని కానీ ఈ సంవత్సరం ఖచ్చితంగా 6 నుంచి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులు వారి వివరాలు ఇంకా పూర్తిస్థాయిలో నమోదు చేయలేదని, నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని వాటిని దష్టిలో పెట్టుకొని ఈ నెల 18 నుంచి 30 వరకు పరీక్ష ఫీజు గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏంబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన భారతదేశమే లక్ష్యం



- సబల మిల్లెట్స్ డైరెక్టర్ సహరి చెరుకూరి
- సబల మిల్లెట్స్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆరోగ్యకరమైన భారతదేశమే లక్ష్యమని సబల మిల్లెట్స్ డైరెక్టర్ సహరి చెరుకూరి తెలిపారు. రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు రామోజీరావు 88వ జయంతి సందర్భంగా రామోజీ గ్రూపు భారతదేశపు 'సూపర్ ఫుడ్' అయిన సబల మిల్లెట్స్ (తృణధాన్యాలు) ఆహార ఉత్పత్తులను ఆవిష్కరణలో వారు పాల్గొని మాట్లాడారు.

తృణ దాన్యాల్లోని సంపూర్ణతను,ఆరోగ్యకరమైన జీవనానికి హామీ ఇస్తుందని, సంప్రదాయ భారతీయ ఆహార పదార్థాలు, ఆధునిక వంటల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించటానికి విస్తతమైన పరిశోధనల ద్వారా రూపొందించిన సమతుల్య ఆహారం ఇదనీ మంచి రుచితో నాణ్యమైన పోషక పదార్థాలను ఆవిష్కరించాలనే మా దఢ సంకల్ప నిదర్శనమన్నారు. రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు రామోజీ రావు జయంతి సందర్భంగా ఈ మిల్లెట్ శ్రేణి ఆహార ఉత్పత్తులను తీసుకురావడాన్ని ఎంతో గౌరవప్రదమైన విషయంగా భావిస్తున్నామన్నారు. ఆహార వినియోగ విధానాలలో సానుకూల, క్రమబద్ధమైన మార్పును పెంపొందించేందుకు,సమతుల్య పోషణను ప్రోత్సహించేందుకు,స్థిరమైన భవిష్యత్తును సాధించేందుకు అంకితమైన బ్రాండ్ "సబల" అన్నారు. పోషకాల విషయంలో రాజీ పడకుండా ఆరోగ్యవంతమైన ఆధునిక జీవన విధానానికి అనుగుణంగా రూపొందించిన మిల్లెట్స్‌ను తీసుకురావడం,వినియోగదార్ల ఆరోగ్యం పట్ల రామోజీ గ్రూపునకు ఉన్న నిబద్ధతను సూచిస్తుందనీ రుచికరమైన, ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు అందించటానికి సబల మిల్లెట్స్ కట్టుబడి ఉందనీ మొదటి దశలో 45 రకాలైన ఆహార ఉత్పత్తులను తీసుకువస్తోందని తెలిపారు.ఇందులో వివిధ రాష్ట్రాలలో వినియోగించే కిచిడీ, మిల్లెట్ కుకీలు, హెల్త్ బార్స్, మంచ్, నూడుల్స్ ఉంటాయి. వీటితో మన దేశపు ఆహార పదార్థాల శ్రేణి మరింతగా విస్తరిస్తుందనీ నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన అతిథులు సబల మిల్లెట్స్ ఉత్పత్తులను రుచి చూశారు.సబల మిల్లెట్స్ ప్రత్యేకతలను సహరి చెరుకూరి అతిథులకు వివరించారు. ఆ తర్వాత బ్రాండ్ లోగో, బ్రాండ్ ఫిల్మ్, ఈకామర్స్ వెబ్‌సైట్ www.sabalamillets.comను ఆవిష్కరించారు. తృణ ధాన్యాలతో లభించే ప్రయోజనాలు, రుచులు, చిట్కాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఒక డిజిటల్ ప్రచారాన్ని ఈ సందర్భంగా సబల మిల్లెట్స్ ప్రారంభించింది. సబల మిల్లెట్స్ ఉత్పత్తులన్నీ సంస్థ అధీకత ఇ-కామర్స్ వెబ్‌సైట్ www.sabalamillets.comలో అందుబాటులో ఉన్నాయి. ఈ వెబ్‌సైట్ ద్వారా సబల మిల్లెట్స్ ఆహార పదార్థాలను వినియోగదారులు ఎంతో సులువుగా కొనుగోలు చేయవచ్చనీ వివరించారు.

లగచర్లలో ఫార్మా కంపెనీని రద్దు చేయాలి

- ఓయూ జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్



నవతెలంగాణ-ఓయూ

లగచర్లలో ఫార్మా కంపెనీని రద్దు చేయాలని ఓయూ జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనలో గిరిజనులపై కేసులు బనాయించి జైల్లో నిర్బంధించటానికి వ్యతిరేకంగా ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే ఇల్లు ఇచ్చేది, భూములు పంచేది అన్నారు. అలాంటిది రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేద గిరిజనుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని, పేదల ఇండ్లను కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు ఫార్మా కంపెనీ కోసం లంబాడా గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయం అన్నారు. ఫార్మా కంపెనీ ఏమైనా ప్రభుత్వ ప్రాజెక్టా అని ప్రశ్నించారు. ప్రయివేటు ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడానికి రేవంత్ రెడ్డికి ప్రేమ ఉంటే రెడ్ల భూములను ఇవ్వాలని అన్నారు. ఈ ఘటనలో 90 సంవత్సరాల మహిళపై కూడా దాడి చేయడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో తక్షణమే ఫార్మా కంపెనీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 12 శాతం ఉన్న గిరిజనుల రిజర్వేషన్లను తొలగించేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. గిరిజన సామాజిక వర్గానికి చెందిన మంత్రిగా ఉన్న సీతక్క ఇటీవల చెంచులపై జరిగిన దాడి ఘటనలో బాధితులను పరామర్శించి లగచర్లలో లంబాడాలపై ప్రభుత్వం, పోలీసులు జరిపిన దాడిని నిరసించకపోవడాన్ని మోతిలాల్ నాయక్ తప్పుపట్టారు. లగచర్లలో ఫార్మా కంపెనీలకు భూములు లాక్కోవడాన్ని ఉపసంహరించుకోవాలని, లంబాడాలపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల్లో తగిన సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యావత్తు దేశమంతా లగచర్ల వైపు చూసేలా చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

అపోలోలో నవ జాత శిశువుకు చికిత్స విజయవంతం



నవతెలంగాణ-బంజారాహిల్స్

నెలలు నిండకుండానే బిడ్డ జన్మించింది. ఆ బిడ్డకు వైద్యం చేయాలంటే ఎంతో నైపుణ్యం కావాలి. అయితే ఆ టెన్షన్‌కు ఫుల్‌స్టాప్ పడింది. వైద్యుల కృషి ఫలించింది. కేవలం 28 వారాలలో జన్మించిన 760 గ్రాముల బరువు గల శిశువుకు అపోలో వైద్యులు కొత్త జీవితాన్ని ఇచ్చారు. ప్రాణాపాయ పరిస్థితులను అధిగమించేలా చేశారు. ఆరోగ్యంగా బిడ్డను డిశ్చార్జ్ కూడా చేశారు. ఇది అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ అధునాతన సాంకేతికత, నియోనాటల్ ఐసీయూ కేర్ నైపుణ్యం, వైద్యుల కషికి నిలువుటద్దంగా నిలిచింది.

ఆగస్టు 31వ తేదీ 2024లో యూసుఫ్ గూడ రాజమోహన్ రెడ్డి,కవిత దంపతుల బిడ్డను అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్, జూబ్లీహిల్స్‌కు 24/7 అత్యవసర సర్వీస్ ద్వారా తరలించారు. ఈ సర్వీస్ ప్రత్యేకంగా శిశువులను తరలించడానికి ఉద్దేశించినది. ఇందులో నిపుణులైన వైద్య, నర్సింగ్ బందాలు ఉంటాయి. ఇందులో ట్రాన్స్‌పోర్ట్ ఇన్క్యుబేటర్లు, వెంటిలేటర్లతో కూడిన మొబైల్ నియోనాటల్ కేర్ యూనిట్ కూడా కలదు. ఈ శిశువు ముందుగానే జన్మించింది.చాలా తక్కువ బరువు కలిగి ఉంది. దీంతో నవ జాత శిశువు పుట్టిన దగ్గర నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొంటుండగా మూడో రోజు శిశువు కడుపు ఎక్స్‌రే తీయగా పేగు చీలిక కారణంగా న్యుమోపెరిటోనియం ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. నవ జాత శిశువు ఆహారం తీసుకోవడంలో సమస్య వచ్చినట్టు తెలుస్తోంది.మొదట కడుపులో పెరిటోనియల్ డ్రైన్ (చిన్న గొట్టం) ఉంచి శిశువును హీమోడైనమికల్‌గా స్థిరంగా ఉంచారు.అయితే, కడుపు ఉబ్బరం వేగంగా పెరగడంతో ల్యాపరోటమీ (శస్త్రచికిత్స) చేయాల్సి వచ్చింది. శస్త్రచికిత్స సమయంలో పెద్ద గ్యాస్ట్రిక్ వాల్ చీలిక కనిపించగా, దానికి చికిత్స చేసి, ఫీడింగ్ జెజునోస్టమీ (చిన్న ప్రేగు ద్వారా ఆహారం అందించే గొట్టం) ఉంచారు. శిశువుకు క్రమంగా ఆహార పరిమాణాన్ని పెంచుతూ ఆహారం అందించారు. ఈ చికిత్సకు రెండు నెలలు కాలం పట్టింది. నియోనాటల్ ఐసీయూ (ఎన్ఐసీయూ)లో సంరక్షణ పొందిన శిశువును 1.56 కిలోల బరువుతో ఆరోగ్యవంతమైన స్థితిలో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.

అపోలో క్రెడిల్ పీడియాట్రిక్ సర్జరీ టీమ్, డాక్టర్ లలతేందు కుమార్ ఆధ్వర్యంలో పని చేసిన వైద్య బృందం, అనస్థటిస్ట్ డాక్టర్ విశ్వనాథ్, ఎన్ఐసీయూ నిపుణుడు డాక్టర్ కష్ణ స్వరూప్ రెడ్డి, డాక్టర్ కే రాజ సుబ్బారెడ్డి, డాక్టర్ పీ శివకుమార్ రెడ్డి, నర్సింగ్, పారామెడికల్ బృందం సమన్వయంతోనే ఈ విజయం సాధ్యమైంది. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ పీడియాట్రిక్ సర్జరీ నిపుణుడు డాక్టర్ కే లలతేందు కుమార్ మాట్లాడుతూ... ఈ శిశువు జర్నీలో ప్రతి మెట్టు సవాలుగా నిలిచిందన్నారు.అత్యంత క్లిష్టమైన, అధిక ప్రమాదంలో ఉన్న శిశువుకు చికిత్స అందించడం నైపుణ్యం, నిబద్ధతకు ఈ కేసు ఒక ఉదాహరణ అన్నారు. సమగ్రమైన, మల్టీడిసిప్లినరీ విధానంతో శిశువు పెద్ద కడుపు రంధ్రం బాగు చేయడంతో నేరుగా పేగులోకి ఫీడింగ్ ట్యూబ్‌ను పెట్టడంలో తమ బందం వేగవంతమైన జోక్యం, నైపుణ్యానికి నిదర్శనమన్నారు. అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ నియోనటాలజీ, పీడియాట్రిక్స్ నిపుణుడు డాక్టర్ కష్ణ స్వరూప్ రెడ్డి మాట్లాడుతూ... అపోలో హాస్పిటల్‌లోని ఎన్ఐసీయూ ప్రతి చిన్న విషయాన్ని నిశితంగా పర్యవేక్షించిందని తెలిపారు. ఈ సందర్భంగా నవజాత శిశువు తల్లిదండ్రులు రాజ మోహన్ రెడ్డి, కవిత మాట్లాడుతూ...అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో తమ బిడ్డకు అందించిన సంరక్షణ, సహాయానికి కతజ్ఞతలు తెలిపారు. వైద్య బందం చేసిన కషి నిజంగా అద్భుతం అన్నారు. తమ చిన్నారి ఆరోగ్యం ఇప్పుడు ఎంతో బాగుందన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం..



- అభినందించిన కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బోరబండలోని అయ్యప్ప ఆలయంలో ఆలయ అధ్యక్షుడు గురుస్వామి జి లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములకు శనివారం భోజనాలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా పసివుద్దీన్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో శనివారం 16వ తారీకు నుండి డిసెంబర్ 31 వరకు స్వాములు మాల ధరించి ఉంటారని, వారికి కుటుంబ సభ్యులు కూడా ఎంతో ప్రోత్సాహం అందిస్తారని ప్రతి ఒక్కరినీ అభినందించారు. భోజనాలు ఏర్పాటు చేసిన దాతలు దేశముఖ పాండే, రామకష్ణ లను అభినందించారు. ప్రతిరోజూ స్వాములకు ఉచితంగా భోజనం ఏర్పాటు చేస్తామని, దాతలు సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలకష్ణ ,కాశీ రావు, విజయకుమార్, సత్యనారాయణ, తివారి, నాగరాజు, శివ శంకర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల సమీక్షా సమావేశంలో పాల్గొన్న కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట

మహారాష్ట్రలో ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహణలో కాంగ్రెస్ సనత్ నగర్ ఇన్‌చార్జి డా. కోట నీలిమ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల, అసెంబ్లీ పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, మహారాష్ట్ర అమరావతి పార్లమెంట్ నియోజకవర్గ పర్యవేక్షకులుగా ఉన్న కోట నీలిమ తన సమగ్ర పర్యవేక్షణపై నివేదిక సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి పార్టీ బలోపేతంపై, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా కేసీ వేణుగోపాల్ సూచనలు చేసారు.



నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
ఆదివారం | నవంబర్ 17, 2024 | www.navatelangana.com

పాలపిట్ట ఎస్టీపీని సందర్శించిన ఈడీ మయాంక్ మిట్టల్

నవతెలంగాణ-సిటీబ్యూరో



కొత్తగూడలోని పాలపిట్ట సైక్లింగ్ పార్కులో జలమండలి నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఈడీ మయాంక్ మిట్టల్ సందర్శించారు. ఈ సందర్భంగా టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్ ఈడీకి ఎస్టీపీ నిర్మాణానికి సంబంధించిన వివరాలను సూచించారు. ఎస్టీపీ పనితీరు, నిర్మాణ దశలు, అందులో వాడే టెక్నాలజీ, మురుగు శుద్ధి ప్రక్రియలను వివరించారు. డిసెంబర్ 15లోపు ఎస్టీపీ నిర్మాణ పనులను పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఈడీ ఆదేశించారు. సుందరీకరణ కోసం గార్డెనింగ్, ల్యాండ్ స్కేప్ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఎస్టీపీ సీజీఎం పద్మజ, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

వల్లారపు శ్రీనివాస్ ఇంటికి మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ నియోజకవర్గంలో తెలుగుదేశం సభ్యత్వం జరుగుతున్న తీరుని పరిశీలించేందుకు టీడీపీ పొలిటిబ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కని నర్సింహులు శనివారం పర్యటించారు. బౌద్ధనగర్ లోని సీనియర్ నాయకుడు వల్లారపు శ్రీనివాస్ ఇంటికి విచ్చేసి నియోజకవర్గంలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకరులతో సమావేశమై మాట్లాడారు. సీనియర్ నాయకులు జి వి క్రిష్ణ, చిరంజీవి రాజు, శేషిరేఖ, కట్టా రాములు పాల్గొన్నారు.

ఘనంగా హై బిజ్ టీవీ 15వ వార్షికోత్సవం

- ముఖ్య అతిథిలుగా హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీఆర్



నవతెలంగాణ-మెహిదీపట్నం

దేశంలో లీడింగ్ ఆన్ లైన్ బిజినెస్ టీవీగా పేరుపొందిన హైబిజ్ టీవీ 15 వసంతాలను దిగ్విజయంగా పూర్తి చేసుకుని 16వ ఏట అడుగుపెట్టింది. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ లోని గోల్కొండ హోటల్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మాజీ మంత్రి తారక రామారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు హైబిజ్ టీవీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ బిజినెస్ రంగంలో హైబిజ్ టీవీ సరికొత్త ముద్ర వేసిందన్నారు. బిజినెస్ కంటెంట్ ను అందించడంలో హై బిజ్ టీవీ ముందు వరుసలో నిలిచిందన్నారు. రాబోయే రోజులలో ఇలాగే ముందుకు సాగాలని మరిన్ని కీలక మైలు రాళ్లు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కె.వి రమణారెడ్డి, ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, హై బిజ్ టీవీ మేనేజింగ్ డైరెక్టర్లు రాజగోపాల్, డాక్టర్ సంధ్యారాణి పలువురు మీడియా ప్రముఖులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే మృతికి గుర్రం రామకృష్ణ సంతాపం

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రాంమూర్తి నాయుడు మృతి పట్ల నగర తెలుగు యువత సీనియర్ నాయకులు, మేడ్చల్ మల్కాజిగిరి పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీ గుర్రం రామకృష్ణ ఓ ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

ప్రీమెచ్యూరిటీ అవేర్‌నెస్ వాక్

నవతెలంగాణ-కంటోన్మెంట్



"ప్రీమెచ్యూరిటీ అవేర్‌నెస్" పేరిట శనివారం పుష్పగిరి విట్రియో రెటినా ఇన్‌స్టిట్యూట్(పీవీఆర్ఐ) ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్ నుండి వెస్ట్ మారేడ్పల్లి లోని పుష్పగిరి విట్రియో వరకు అవగాహన వాక్ నిర్వహించారు నెలలు నిండకుండా జన్మించిన పిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్ల పట్ల అవగాహన కల్పించడం కోసం అలాగే ఈ నవంబర్ 17న జరుపుకునే ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే సందర్భంగా కూడా ఈ పాదయాత్ర నిర్వహించినట్లు నిర్వాహకుల ఒక ప్రకటన పేర్కొన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 36 లక్షల పిల్లలు నెలలు నిండకుండానే పుడుతున్నారని.. వారిలో 10 శాతం మంది అంధత్వానికి గురయ్యే అవకాశం ఉందని పీవీఆర్ఐ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ గోవింద్ హరి తెలిపారు. దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే అంటే పుట్టిన 30 రోజులలోపు చేయక పోతే చూపు కాపాడబడదని.. ఇది శాశ్వత అంధత్వానికి దారితీస్తుందని పీవీఆర్ఐ, ఆర్ఓపీ ప్రోగ్రామ్ హెడ్ డాక్టర్ బాల విద్యాధర్ అన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్ హోల్స్

నవతెలంగాణ-చంపాపేట్



ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని వినయ్ నగర్ కాలనీ రాఘవేంద్ర వైన్స్ పక్కన కాలనీలో ప్రజలు నిత్యం వివిధ ప్రాంతాలకు వాహనలలో రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ప్రధాన రహదారిలో వరద నీటి పైపులైను మ్యాన్‌హోల్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ కాలనీలో ఏడాది కిందట వరద ముంపు సమస్య పరిష్కారానికి జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు పైపులైను నిర్మించారు. 400 మీటర్ల పొడవున నిర్మించిన ఈ గొట్టపు మార్గానికి నిర్ణీత దూరాల్లో మ్యాన్‌హోల్స్ నిర్మించి మధ్యలో కొన్నింటికి మూతలు ఏర్పాటు చేయకుండా ఉన్నట్లు పలువురు చెబుతున్నారు. డ్రీమ్ వ్యాలీకి వెళ్లే దారిలో రెండు మ్యాన్‌హోల్స్ మూతలు లేక ప్రమాదకరంగా తయారయ్యాయి. ఈ మార్గంలో భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య చాలా అవసరం..

- సహస్ర హై స్కూల్ కరెస్పాండంట్ కె.సందీప్ కుమార్
- ఘనంగా మొదటి వార్షికోత్సవం, అలరించిన విద్యార్థుల నృత్యాలు..

నవతెలంగాణ - చర్లపల్లి

విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలని, అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారని సహస్ర హై స్కూల్ కరెస్పాండంట్ కే.సందీప్ కుమార్ అన్నారు. శనివారం మల్లాపూర్ లోని సహస్ర హై స్కూల్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ కే మాట్లాడుతూ.. విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రలుఅందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్ నగేష్ ఆర్.నరేందర్ బాబు, వి.గిరిధర్, కె.రమేష్ ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యేను కలిసిన విద్యార్థులు ఉద్యోగులు

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణా విద్యుత్ ఆర్టిజన్ జేఏసి బృందం శనివారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్‌తో సమావేశమైంది. సితాఫలమండీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ ను కలిసి తమ డిమాండ్ల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఓ వినతి పత్రాన్ని అందించారు. వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ మోహన్, నేతలు ఆసిఫ్, నర్సింగ్ రు. రమేష్ పాల్గొన్నారు.

MAHATMA GANDHI LAW COLLEGE, HYDERABAD
Beside R.R District Court: N.T.R Nagar, L.B Nagar, Hyd - 74.

ADMISSIONS TO CATEGORY 'B' SEATS for 2024-25

Applications are invited for admissions into Cat-B Seats for the following courses within Seven days. The Rules of eligibility are as per Government norms.

Course	Cat-B Seats
LL M (ConstitutionalLaw)	04
LL M (Corporate& Securities Law)	04

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S No. 2239 OF 2024
Between:
Bank of Baroda, Charminar Branch ...Plaintiff
AND
1. M/s. Indian ARC Fabrication Work ...Defendant
To
1. M/s. Indian ARC Fabrication Work Represented by its Proprietor Mr. Mohd Burkhan, S/o. Abdul Raheem, Hno. 12-1-116/8, Habeeb Colony, Shaheen Nagar, Balapur, Ranga Reddy District - 500 005, Ph No. 99661 38797
2. Mr. Mohd Burkhan, S/o. Abdul Raheem, Hno.12-1-116/8, Habeeb Colony, Shaheen Nagar, Balapur, 44 Ranga Reddy District-500005, Ph No. 99661 38797 ...Defendants
Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **04-12-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.
//BY ORDER OF THE COURT//
Venkat Sri Maithreya
B. Narasinga Rao
Advocates
Flat No. 201, Seshadri Nilayam, Venkateshwara Colony, Uppal, Hyderabad-500 039
Counsel for Plaintiff

IN THE COURT OF THE II ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
IA No.212 OF 2023 IN I.A No.578 OF 2009 IN O.S. No.534 OF 2007
Between:
1.Smt.Lavanya.
2.Smt.V.Manjula.
3.Smt.Aparna Kumari. ...Petitioners/Plaintiffs
And
1.Sri.Akula Ananthaswamy (Died per LRs)
2.Sri.A.Aravind Kumar.
3.Ms.A.Aswini Kumari.
4.Sri.Rama Constructions represented by its proprietor Sri.B.Venkateswar Rao.
5.M/s.Sri.Bhavani Ventures represented by its partner Ms.L.Ranjana ...Respondents/Defendants
NOTICE.
To,
Sri Rama Constructions Represented by its Proprietor Sri B Venkateswar Rao S/o late Shankaraiah MCH No 171, Road No 11, Banjara Hills Hyderabad ...Respondent No.4
The petitioners above named have filed I.A.No.212 of 2023 under Order IX Rule 4 CPC to set aside the orders dated 15.03.2022 dismissed for default passed in IA No 578 of 2009 Under Order XXXIX Rule 1 & 2 C.P.C for grant of Ad-interim Injunction restraining the respondent No 5 from changing the nature of the suit schedule property from alienating/creating third party charge, pending disposal of IA No 304 of 2009 Under Order XX Rule 18 CPC for final decree in O.S.No.534 of 2007 and restore the same to its original file, before the Hon'ble II Additional Chief Judge, City Civil Courts, Hyderabad. The case is posted to 25.11.2024 for your counter and hearing.
You and hereby called upon to appear either in person or through an advocate on 25.11.2024 at 10.30 AM failing which the matter will be decided ex-parte in your absence.
//ISSUED UNDER THE INSTRUCTIONS OF THE COURT//
Sri G.PURUSHOTHAM RAO
ADVOCATE
"SRI SRIVARI LOGILI
12-11-1321, Warasiguda
Secunderabad – 500 061
Mob : 9866206503

IN THE COURT OF THE II ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
IA No.211 OF 2023 IN I.A No.578 OF 2009 IN O.S. No.534 OF 2007
Between:
1.Smt.Lavanya.
2.Smt.V.Manjula.
3.Smt.Aparna Kumari. ...Petitioners/Plaintiffs
And
1.Sri.Akula Ananthaswamy (Died per LRs)
2.Sri.A.Aravind Kumar.
3.Ms.A.Aswini Kumari.
4.Sri.Rama Constructions represented by its proprietor Sri.B.Venkateswar Rao.
5.M/s.Sri.Bhavani Ventures represented by its partner Ms.L.Ranjana ...Respondents/Defendants
NOTICE.
To,
Sri Rama Constructions Represented by its Proprietor Sri B Venkateswar Rao S/o late Shankaraiah MCH No 171, Road No.11, Banjara Hills Hyderabad ...Respondent No.4
The petitioners above named have filed I.A.No.211 of 2023 under Section 5 of the Limitation Act to condone the delay of (245) days in filing petition under Order IX Rule 4 CPC to set aside the orders dated 15.03.2022 dismissed for default passed in IA No 578 of 2009 Under Order XXXIX Rule 1 & 2 C.P.C for grant of Ad-interim Injunction restraining the respondent No 5 from changing the nature of the suit schedule property from alienating/creating third party charge, pending disposal of IA No 304 of 2009 Under Order XX Rule 18 CPC for final decree in O.S.No.534 of 2007 before the Hon'ble II Additional Chief Judge, City Civil Courts, at Hyderabad. The case is posted to 25.11.2024 for your counter and hearing.
You and hereby called upon to appear either in person or through an advocate on 25.11.2024 at 10.30 AM failing which the matter will be decided ex-parte in your absence.
//ISSUED UNDER THE INSTRUCTIONS OF THE COURT//
Sri G.PURUSHOTHAM RAO
ADVOCATE
"SRI SRIVARI LOGILI
12-11-1321, Warasiguda
Secunderabad – 500 061
Mob : 9866206503

IN THE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT AT: L.B.NAGAR, R.R.DISTRICT
L.A.O.P. No.6 of 2012
Between :
1.M.Jaya Raju ..Claimnent No.1
2.M.Sathyamma ..Claimnent No.2
And
Spl.Grade Deputy Collector L.A. (Industries), Hyderabad ..Respondent
NOTICE FOR APPEARANCE
To
M.Sathyamma W/o Ramchandraiah, H.No.18-8-401/7 Uppuguda, Harihara Nagar, Hyderabad.
That the above named Claiment No.2 filed claim petition in L.A.O.P. No. 6 of 2012 against the respondent for claim amount for the acquaired plot No.127, admeasuring 150 Sq.Yards in survey No. 18 situated at Roshanuddowla Village , Saroornagar Mandal, Ranga Reddy District, respondent. The case is posted to 21-11-2024 for hearing on the claim petition. The claimant No. 2 hereby informed to appear before the Hon'ble Court at 10.30.a.m., on 21-11-2024 either in person or through Advocate duly instructed by you to put forth the objection by you otherwise, the matter will be decided as per Law.
(BY ORDER OF THE COURT)
Sd/-
Government Pleader
M.RAJ KUMAR,
Government Pleader,
Flat No. 103, Sai Residency, Sirinagar, LB Nagar, Hyderabad.
Mob. 9989525927/9848057170
Chambers at Room No. 27, District Court Complex, L.B. Nagar, Hyd.Cell No.9912658614

IN THE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT AT: L.B.NAAR
I.A.NO.770 OF 2023 In O.S.No.2387 of 2009
Between:
Omprakash Marda ...Petitioner/Plaintiff
And
G.Raja Rao and three others **...Respondents/Defendants**
NOTICE
To,
1.G.Raja Rao, s/o.late Narasimha Rao MC-137, Malakpet Colony, Hyderabad-500036.
2.S.V.A.Kiran, s/o.S.V.Rao 16-11-16/166, Sripuram Colony Malakpet, Hyderabad-500036.
3.D.Venkatesh, s/o.late Srinivas 10-4-C/87, Addagutta Secunderabad-500027,
4.K.Ravi, s/o. Isthari 239, Sachivalaya Nagar Vanasthalipuram, Hyd-500070
WHREAS the above named petitioner filed the above suit against you for specific performance of an agreement of sale and moved the above I.A. for permission to deposit the balance sale consideration into the Hon'ble Court,
PLEASE take notice that the above I.A.No.770/2023 stands posted to 20.11.2024 for enquiry. You are required to appear before the Hon'ble Court at 10-30 am on 20.11.2024 in person or through an advocate; failing which, the matter will be heard and decided in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/-
K.VENKATESWARLU,
Advocate,
2-43/A/2, Sai Nagar, Chaitanyapuri, Hyderabad-500060.

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.No.2341 OF 2022
BETWEEN:
Canara Bank, Shaikpet Branch, Hyderabad. ...PLAINTIFF
AND
BETHALA VEENA RANI and another ...DEFENDANTS
01. BEETHALA VEENA RANI, W/o.Sri Ramana Kumar, H.No.185/1 and 185/2, Secretariat Colony, Indraprastha Complex, C-1 Villa, Rajendranagar, Puppalaguda, Hyderabad-500089 (ii) Plot No.35 and 36, AP Text Book Colony, Gunrock Enclave, Secunderabad-500009.
02. BEETHALA RAMANA KUMAR, S/o.Sri Raja Mallaiah, H.No.185/1 and 185/2, Secretariat Colony, Indraprastha Complex, C-1 Villa, Rajendranagar, Puppalaguda, Hyderabad-500089 (ii) Plot No.35 and 36, AP Text Book Colony, Gunrock Enclave, Secunderabad-500009.
The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendants and the matter now posted to 18-12-2024 for your appearance. If you fail to appear before the Honorable Court on 18-12-2024 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
DISHIT BHATTACHARJEE
B.SATISH, Advocates
FLAT No.101 and 102, Nirman Tower, East Marredpally, Secunderabad-500 026
Mobile No.9949936611

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE AT: SANGAREDDY
IA. NO. 383 OF 2023 IN OS. NO. 27 OF 2012
Between:
Syed Rahman ...Petitioner/Plaintiff
AND
Meer Mohammed Murad Ali and others ...Respondents/Defendants
To
Mohammed Abdul Jaweed, S/o. Mohammed Abdul Jabbar, Aged about 42 years, Occ: Business, R/o. H.No. 1-33-99/3, Khadakpur, New Boinpally, Secunderabad. ...Respondent No.4
NOTICE
To take notice that the petitioner/plaintiff filed a petition against the Respondents/Defendants and the same is posted to 20-11-2024 for your appearance (Respondant No.4) before this Hon'ble Court at 10:30 A.M., by person or through counsel, failing which the matter will be decided against you.
// BY COURT ORDER //
T. Sathyanarayana,
B. Arjun
Advocate, Sangareddy
Date 17-11-2024
Pleace: Sangareddy

IN THE COURT OF THE II ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
IA No.210 OF 2023 IN I.A No.304 OF 2009 IN O.S. No.534 OF 2007
Between:
1.Smt.Lavanya.
2.Smt.V.Manjula.
3.Smt.Aparna Kumari. ...Petitioners/Plaintiffs
And
1.Sri.Akula Ananthaswamy (Died per LRs)
2.Sri.A.Aravind Kumar.
3.Ms.A.Aswini Kumari.
4.Sri.Rama Constructions represented by its proprietor Sri.B.Venkateswar Rao.
5.M/s.Sri.Bhavani Ventures represented by its partner Ms.L.Ranjana ...Respondents/Defendants
NOTICE.
To,
Sri Rama Constructions Represented by its Proprietor Sri B Venkateswar Rao S/o late Shankaraiah MCH No 171, Road No 11, Banjara Hills Hyderabad ...Respondent No.4
The petitioners above named have filed I.A.No.210 of 2023 under Order IX Rule 4 CPC to set aside the orders dated 15.03.2022 dismissed for default passed in IA No 304 of 2009 Under Order XX Rule 18 C.P.C for final decree in O.S.No.534 of 2007 and restore the same to its Original file before the Hon'ble II Additional Chief Judge, City Civil Courts, at Hyderabad. The case is posted to 25.11.2024 for your counter and hearing.
You and hereby called upon to appear either in person or through an advocate on 25.11.2024 at 10.30 AM failing which the matter will be decided ex-parte in your absence.
//ISSUED UNDER THE INSTRUCTIONS OF THE COURT//
Sri G.PURUSHOTHAM RAO
ADVOCATE
"SRI SRIVARI LOGILI
12-11-1321, Warasiguda
Secunderabad – 500 061
Mob : 9866206503

IN THE COURT OF THE II ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
IA No.209 OF 2023 IN I.A No.304 OF 2009 IN O.S. No.534 OF 2007
Between:
1.Smt.Lavanya.
2.Smt.V.Manjula.
3.Smt.Aparna Kumari. ...Petitioners/Plaintiffs
And
1.Sri.Akula Ananthaswamy (Died per LRs)
2.Sri.A.Aravind Kumar.
3.Ms.A.Aswini Kumari.
4.Sri.Rama Constructions represented by its proprietor Sri.B.Venkateswar Rao.
5.M/s.Sri.Bhavani Ventures represented by its partner Ms.L.Ranjana ...Respondents/Defendants
NOTICE.
To,
Sri Rama Constructions Represented by its Proprietor Sri B Venkateswar Rao S/o late Shankaraiah MCH No 171, Road No 11, Banjara Hills Hyderabad ...Respondent No.4
The petitioners above named have filed I.A.No.209 of 2023 under Section 5 of the Limitation Act to condone the delay of (245) days in filing petition under Order IX Rule 4 CPC to set aside the orders dated 15.03.2022 dismissed for default passed in IA No 304 of 2009 Under Order XX Rule 18 C.P.C for final decree in O.S.No. 534 of 2007 before the Hon'ble II Additional Chief Judge, City Civil Courts, at Hyderabad. The case is posted to 25.11.2024 for your counter and hearing.
You and hereby called upon to appear either in person or through an advocate on 25.11.2024 at 10.30 AM failing which the matter will be decided ex-parte in your absence.
//ISSUED UNDER THE INSTRUCTIONS OF THE COURT//
Sri G.PURUSHOTHAM RAO
ADVOCATE
"SRI SRIVARI LOGILI
12-11-1321, Warasiguda
Secunderabad – 500 061
Mob : 9866206503

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S No. 2241 OF 2024
Between:
Bank of Baroda, Charminar Branch ...Plaintiff
AND
1. Mr. Pokala Bhanu Chander ...Defendant
To
Mr. Pokala Bhanu Chander, S/o. Pokala Sudhaker, Aged:46 yrs, Occ: Business Hno.16-6-355, Noor Khan Bazar, Saidabad, Hyderabad, Telangana - 500 024, Ph No. 9701004976, 9866012484 ...Defendant
Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **04-12-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.
//BY ORDER OF THE COURT//
Venkat Sri Maithreya
B. Narasinga Rao
Advocates
Flat No. 201, Seshadri Nilayam, Venkateshwara Colony, Uppal, Hyderabad-500 039
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATH NAGAR.
O.S.No. 189 OF 2024
Between:
Boda Raj Shekhar, Rep. by his GPA holder Boda Muthaiah, ...Plaintiff
AND
Smt.Rajole Nagasri and 3 others ...Defendants
To,
(1) Smt.Rajole Nagasri, W/o Srihari Rajole, Aged: 47 years, Occ: House-wife, R/o LIG "B" 285, Dr.A.S.Rao Nagar, Hyderabad-500062.
(2) Dr. Banavath Nagaram, S/o B.Thowraiah, Aged: 64 years, Occ: Doctor, R/o AE-1, Vijayapuri South, Nagarjuna Sagar, Guntur District.
(3) K.Manoj Reddy, S/o Sai Reddy, Aged: 55 years, Occ: Business, R/o Dwarakapuram Colony, near High Court Colony, Vanasthalipuram, Ranga Reddy District-500 070.
(4) Pidugu Ramulu, S/o Pidugu Mysaiah, Aged: 78 years, Occ: Agriculture, R/o Hayathnagar, Ranga Reddy District-500 070.
NOTICE
Please take notice that the above named Plaintiff had filed above suit against you for declaration to declare him as absolute owner and possessor of the below Suit Schedule Properties; Perpetual Injunction; and Cancellation of Sale Deeds;
The above suit is posted for your appearance on **26-11-2024, at 10:30 A.M.** before the above said Hon'ble Court either in person or through an Advocate, failing which, the Hon'ble Court shall proceed further in your absence in accordance with the law.
SCHEDULE "A" PROPERTY: All that the Plot of land admeasuring 150 Sq.yds or 125.40 Sq. Mts bearing Plot No.75/A, forming part of Sy.No.97, in Ward No.4, Block No.9, situated at Bagh Hayath Nagar Village, Hayath Nagar Revenue Mandal, Ranga Reddy District, under L.B.Nagar Municipality and the same is bounded by; NORTH: 30 ft., wide Road; SOUTH: Plot No.55; EAST: Plot No.75/B; and WEST : Plot No.74;
SCHEDULE "B" PROPERTY: All that the Plot of land admeasuring 150 Sq.yds or 125.40 Sq. Mts bearing Plot No.75/B, forming part of Sy.No.97, in Ward No.4, Block No.9, situated at Bagh Hayath Nagar Village, Hayath Nagar Revenue Mandal, Ranga Reddy District, under L.B.Nagar Municipality and the same is bounded by, NORTH: 30 ft., wide Road; SOUTH: Plot No.54, EAST : Plot No.76; and WEST:Plot No.75/A;
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
A.VENKATESWARLU
A.RAMMOHAN
ADVOCATES
Plot No.34, Sri Krishna Nagar, L.B.Nagar, Hyderabad – 74.

IN THE COURT OF THE PRINICIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT CUM XI ADDITIONDAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR
O.S.No.427 Of 2024
Between:
Mohammed Murtuza Ali and others ...Plaintiffs
AND
TO WHOM SO IT MAY CONCERN & another ...Defendants
To,
WHOM SO IT MAY CONCERN ...Defendant No.1
Sir,
Please take notice that the plaintiffs filed above Suit for declaration to declare the plaintiffs herein are as the legal heirs of the deceased Mohammed Rustum. The above suit is posted to 18-11-2024 at 10.30 A.M. for summons to all concern if any person or persons have any objections or any claims they may appear before the said court on the date and time. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.
(BY ORDER OF COURT) Kasoju Yadagiri
Md. Feroz Pasha
Advocates
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8.
Cell: 9848827443,

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT CUM XII ADDITIONDAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR
O.S.No.429 Of 2024
Between:
Mohammed Murtuza Ali and others ...Plaintiffs
TO WHOM SO IT MAY CONCERN & another ...Defendant No.1
To,
WHOM SO IT MAY CONCERN ...Defendants
Sir,
Please take notice that the plaintiffs filed above Suit for declaration to declare the plaintiffs herein are as the legal heirs of the deceased Laeeq Unnisa Begum @ Laiq Unnisa Begum @ Layeeq Unnisa Begum. The above suit is posted to 18-11-2024 at 10.30 A.M. for summons to all concern if any person or persons have any objections or any claims they may appear before the said court on the date and time. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.
(BY ORDER OF COURT) Kasoju Yadagiri
Md. Feroz Pasha
Advocates
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8.
Cell: 9848827443,

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | నవంబర్ 17, 2024 | www.navatelangana.com

భూగర్భ డ్రయినేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలి

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్
- జలమండలి జీఎంతో సమీక్ష



నవతెలంగాణ - చర్లపల్లి

భూగర్భ డ్రయినేజీ, మంచినీటి సమస్యను పరిష్కరించాలని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జలమండలి జీఎం సంతోష్‌తో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాచారం డివిజన్‌లో భూగర్భ డ్రయినేజీ, మంచినీటి సమస్యలతో పలు కాలనీలలో అభివృద్ధి పనులు, మౌలిక వసతులు కల్పనకు ఆటంకం ఏర్పడిందన్నారు. సీసీరోడ్డు నిర్మాణం, భూగర్భ డ్రయినేజీ సరిగ్గా లేకపోవడంతో పలు అభివృద్ధి పనులు నిలిచిపోయయన్నారు. తక్షణమే వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు.భవానీ నగర్ స్ట్రీట్ నెంబర్ 3, వీఎస్టీ కాలనీలో సీసీ రోడ్డు పనులు భూగర్భ డ్రయినేజీ లేకపోవడంతో పనులు ప్రారంభం కాలేదన్నారు.

దశల వారీగా నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు

- మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో దశల వారీగా అభివృద్ధి పనులు చేస్తామని మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సుచిత్ర కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.15 లక్షలతో చేపట్టుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేష్ యాదవ్ , కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి , కాలనీ వాసులు పాల్గొన్నారు.

40 ఏండ్లు నిండిన వారికి గుండె పరీక్షలు





నవతెలంగాణ-అల్వాల్

శ్రీయా పాలిక్లినిక్ అండ్ డయాగ్నోస్టిక్ ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీ, లయోలా కాలేజ్ రోడ్డు వద్ద ఉచిత కార్డియాక్ హెల్త్ చెక్ క్యాంపును(గుండె పరీక్షలు) నిర్వహించారు. ఈ శిబిరంలో 2డీ ఇకో, ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వహించారు. శ్రీకర హాస్పిటల్ నుండి చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ హరికిరణ్, బ్రాంచ్ డాక్టర్ శ్రీధర్, శ్రీయా హాస్పిటల్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్, కాలనీ ప్రెసిడెంట్ కిషోర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 250 మంది పాల్గొని 2డీ ఇకో, ఈసీజీ పరీక్షలు చేయించుకున్నారు. 40 ఏండ్లు పైబడిన స్త్రీ, పురుషులు క్రమం తప్పకుండా వార్షిక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అవగాహనను పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించిన్నట్టు డాక్టర్ శ్రీధర్ తెలిపారు. అన్ని రకాల అనారోగ్య సమస్యలను ముందే గుర్తించి, రోగులకు తగిన సలహాలు ఇవ్వడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యంగా అని చెప్పారు. ఈ వైద్య శిబిరంతో అనేక మంది పేద, మధ్యతరగతి ప్రజలు తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకునే అవకాశం లభించింది.

రాంపల్లిలో సీతారాముల కల్యాణం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో సీతారామాంజనేయ స్వామి 17వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. పూజారులు ఘనపురం రాంప్రసాద్ శర్మ, ఘనపురం శ్యాం ప్రసాద్ శర్మలు స్వామివారికి అభిషేకం, హెూమం, సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఈ హెూమం కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ రామరం నర్సింహ్మా గౌడ్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు గండి అంజయ్య గౌడ్, వరకాల పెంటయ్య గౌడ్, రామరం గిరిగౌడ్‌లు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ లోని అయ్యప్ప ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజ, అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై అన్నదానం వితరవణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, తదితరులున్నారు.

నేడు నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్‌లోని వెంకట్‌రెడ్డి నగర్‌లో త్రిశక్తి నల్లపోచమ్మ విగ్రహం పునఃప్రతిష్టాపన చేస్తున్నట్టు నల్ల పోచమ్మ ఆలయ చైర్మెన్ గడ్డం సాయికిరణ్ శనివారం ప్రకటనలో తెలిపారు. భక్తులందరూ ఆలయానికి విచ్చేసి విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అమ్మ వారి ఆశీస్సులు తీసుకోవాలని సూచించారు. ఆలయంలో ఈనెల 17వ తేదీ నుండి 21 వరకు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పండితులు, పూజారులు పాల్గొంటారని తెలిపారు.

యువతి పెండ్లికి పుస్తె, మెట్టెలు అందజేత

- కాంగ్రెస్ నాయకులు పిట్టల నాగరాజు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ బాబు స్ఫూర్తితో పేదవారికి సాయం చేయాలనే దృక్పథంతో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయక్ నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు పిట్టల నాగరాజు పేదింటి యువతి పెండ్లికి పుస్తె, మెట్టెలు అందజేశారు. కాప్రా డివిజన్ సాయిబాబా నగర్‌కు చెందిన వినోద్, మాధవీ దంపతుల కుమార్తె శాలిని వివాహానికి శనివారం పెళ్లికి పుస్తె, మెట్టలను అందజేశారు. తమ కూతురు వివాహానికి పుస్తె, మెట్టెలు అందజేసిన నాగరాజుకు యువతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కాలనీ ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఏఈ రింగరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీవాసులు కనకయ్య, దామోదర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓం ఉత్కల్ హరి కీర్తన్ కమిటీ ఆధ్వర్యంలో అష్టపహార కార్యక్రమం : పాల్గొన్న కార్పొరేటర్లు



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ పరిధిలోని బండ బావి వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా 30వ ఏడాది అష్ట ప్రహర కార్యక్రమంలో భాగంగా 24 గంటల హరే రామ హరే కృష్ణ - మహా మంత్ర సంకీర్తన, మహా హారతి కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్‌పేట్-హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి, అంజి, నరేష్, నిర్వాహకులు శ్రీశైలం, నిర్వాహకులు మనోజ్, దిలీప్, ప్రదీప్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫార్మాలను భద్రపర్చాలి

- నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- మేడ్చల్-మల్కాజిగిరి జిలా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతిరోజూ ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను ట్రంకు పెట్టెల్లో పెట్టి గ్రామ పంచాయతీ, మండల కార్యాలయాల్లో భద్రపర్చాలనీ, ప్రొఫార్మాల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలనీ, ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఎంపీడీఓలను ఆదేశించారు. శనివారం మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం, పూడురులో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఏరోజుకారోజు ప్రొఫార్మాలను భద్రపర్చాలన్నారు. ఎన్యుమరేటర్ల నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే ఆపరేటర్ల ద్వారా కంప్యూటర్లలో అప్ లోడ్ చేయించాలని ఎంపీడీఓలకు సూచించారు. ఎన్యుమరేటర్లు దగ్గరుండి ఆపరేటర్ల ద్వారా తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ఆప్‌లోడ్ చేయించాలని తెలిపారు. ప్రొఫార్మాల నమోదులో ఎలాంటి తప్పులు జరుగకుండా చూసుకోవాలనీ, ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను సూపర్ వైజర్లు, నోడల్ అధికారులు తప్పకుండా పరిశీలించాలని సూచించారు. కలెక్టర్ వెంట మేడ్చల్ తహశీల్దార్ శైలజ, ఎంపీడీఓ, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు ఉన్నారు.



సీసీరోడ్డు, డ్రయినేజీ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ ప్రాంతంలోని పటేల్ ఎన్‌క్లేవ్ వాసులు సీసీ రోడ్డు, డ్రయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి బల్దియా కమిషనర్‌కు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటేల్ ఎన్‌క్లేవ్ వాసులు వరదరాజన్, హెచ్ విరావు, కేశవ రెడ్డి, సామ్, యోహాన్, తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకతీతంగా కృషి చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశానికి ఈటల ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరం ఉన్న చోట అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో 20 వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు రూ.7 కోట్ల 8 లక్షలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, ఇతర పనులకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, వాటర్ బోర్డు మేనేజర్, విద్యుత్ శాఖ సిబ్బంది, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు కుట్టు మిషన్లు, బ్లాంకేట్స్ పంపిణీ

నవతెలంగాణ-కాప్రా

'సుఖినోభవంతు సేవే లక్ష్యం సేవే మార్గం' ట్రస్ట్ చైర్మెన్ రత్నప్రభ, ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం కాప్రా మండలం ఈశ్వరీపురి కాలనీలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు, బ్లాంకెట్ పంపిణీ కార్యక్రమానికి ఏఎస్‌రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీ మణిపాల్ రెడ్డి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్టు నవ్యకు కుట్టు మిషన్ అందజేశారు. అనంతరం రోడ్డుమీద నివసిస్తున్న వారికి, భిక్షాటన చేస్తున్న వారికి 100 బ్లాంకేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మెన్ రత్నాప్రభ, వెంకటరమణ, సునీత, వంజరి ప్రవీణ్ కరిపే, మాధవి, హారిక, సింగం రాజు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల హక్కుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ పని చేస్తుంది



- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమ
- టీడబ్ల్యూజేఎఫ్ మల్కాజిగిరి నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత, ఆత్మగౌరవం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) పనిచేస్తుందని, అడుక్కుంటే హక్కులు రావని, పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకోగలమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమ అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం స్థాయి మొదటి సమావేశం శనివారం మల్కాజిగిరి సర్కిల్ సీనియర్ జర్నలిస్ట్ సబ్బ రాజేందర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథులుగా సలీమ, జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మారెడ్డి, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, పటేల్ నర్సింహా, యావరపు రవి, కుత్బుల్లాపూర్ టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు గడ్డమీది అశోక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సలీమ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గం పరిధి జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, సమస్యల పై స్థానిక నాయకులు మాట్లాడారు.

టీడబ్ల్యూజేఎఫ్ మల్కాజిగిరి నియోజకవర్గ స్థాయి కార్యవర్గం ఎన్నిక

టీడబ్ల్యూజేఎఫ్ మల్కాజిగిరి నియోజకవర్గం నూతన అధ్యక్షులుగా పబ్బు మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్య, కోశాధికారి సబ్బ రాజేందర్, ఉపాధ్యక్షులుగా సాంబ శివారెడ్డి, సుధాకర్, సహాయ కార్యదర్శులుగా వినోద్, గుంటి సహదేవ్, దీపక్‌లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా తుపాకుల రమేష్, దుర్గాప్రసాద్, రాజు గౌడ్, కప్పల ప్రశాంత్, ఎల్లగౌడ్, మహేందర్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- పాల్గొన్న జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

ఆయుర్వేదం అంటే కేవలం వైద్య పద్ధతి కాదు.. ఇది మన జీవనశైలిని మార్చే మార్గం అని బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఆయుర్వేద వైద్యం అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ ఆస్పత్రి 4వ వార్షికోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డితో కలిసి జక్క వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్స్, బీపి, మధుమేహం, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, గ్యాస్ట్రో, ఈ.ఎన్.టి తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ద్వారా పంచకర్మ ఆయుర్వేద వైద్య పద్ధతుల గురించి తెలుసుకోవచ్చన్నారు. ఆయుర్వేదం అనేది శరీరాన్ని, మనసును, ఆత్మను సమతుల్యం చేయడానికి సహాయపడుతుందన్నారు. మానసిక ఒత్తిడి, లేదా శక్తి తగ్గుదల వంటి సమస్యలను తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగు పరచడంతో పాటు ప్రత్యేకమైన చికిత్సలు, ఆయుర్వేదిక ఔషధాలు, జీవనశైలీలో మార్పులు పొందగలుగుతారన్నారు. కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని చెప్పారు. పురాతన భారతీయ ఆయుర్వేద వైద్య విధానాలు, అనేక దీర్ఘకాలిక రోగాలను సైతం, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నయం చేస్తాయన్నారు. మన పూర్వీకులు వాడిన ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా, మనం ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఇలాంటి ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఇక్కడ ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

- డా. కే.అంజిరెడ్డి (బీఏఎంఎస్) మాట్లాడుతూ.. లక్షల రూపాయలు ఖర్చు చేసుకోవడం కంటే, ఆయుర్వేద వైద్యాన్ని అవలంభించడంతో మన ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చన్నారు. మన చుట్టూ ఉన్న అనేక రోగాల నుంచి ఉపశమనం పొందాలంటే, ఆయుర్వేద వైద్యాన్ని నమ్మా టలని సూచించారు. ఈ శిబిరంలో 250 మంది పరీక్షలు చేయించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు రవీంద్ర చారి, హరిందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, విజయ్, మధుసూదన్, మోహన్ రెడ్డి, రాజు, వైద్యులు డా. జయచందర్, డా.ఎస్.అజయ్ దుర్గ ప్రసాద్, డా.బి. శివ, డా.విరాజిత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని మరోచోట ఏర్పాటు చేయండి

- ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి
- మేయర్ అజయ్ యాదవ్‌ను కలిసిన పలు కాలనీల వాసులు



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు మధ్యలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని అక్కడి నుండి తరలించి మరో చోటా ప్రతిష్ఠించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కాలనీల వాసులు బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. బోడుప్పల్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, నేడు నగరంగా రూపాంతరం చెంది జనాభా పెరిగిపోయిందన్నారు. ఇప్పుడు రోడ్డు మధ్యలో ఎన్టీఆర్ విగ్రహం ఉండటం వలన నిత్యం ట్రాఫిక్ జాం అవుతుండడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఎన్టీఆర్‌ను అందరూ గౌరవించాల్సిందే కానీ విగ్రహం కారణంగా ట్రాఫిక్ జామ్ అయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని విగ్రహాన్ని మరో చోటకు మార్చి ఎన్టీఆర్ స్మారక పార్కు ఏర్పాటు చేసేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా బోడుప్పల్‌లో సమీకృత మార్కెట్ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మేయర్ త్వరలోనే పరిష్కార మార్గాలు చూపాలని కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫకీర్ హరినాథ్ రెడ్డి, 19వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొమ్మకు శ్రీనివాస్, అంజనేయ నగర్ అధ్యక్షులు ఫణికిషోర్ రెడ్డి,గాయత్రి నగర్ కాలనీ అధ్యక్షులు లింగరాజు, మారుతి నగర్ అధ్యక్షులు రాంబాబు, లక్ష్మీ నగర్ మాజీ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయి సుధీర్ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవం



- విద్యార్థులు నైపుణ్యతను పెంచుకోవాలి
- ప్రొఫెసర్ స్మితా సంబ్రాని

నవతెలంగాణ-కాప్రా

విద్యార్థులు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ఎంబీఏ విభాగం చైర్మెన్ స్మితా సంబ్రాని పేర్కొన్నారు. శనివారం సాయి సుధీర్ కళాశాలలో నిర్వహించిన 2022-24 విద్యా సంవత్సరానికి చెందిన ఎంబీఏ విద్యార్థుల స్నాతకోత్సవం కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంబీఏ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సాయి సుధీర్ విద్యా సంస్థల చైర్మెన్ ఆర్.ఉషారాణితో కలిసి పట్టాలు అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుత..విద్యార్థులు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మీరారాణి, పద్మ, అధ్యాపకులు ఎం.ఎస్ శ్రీహరి, కృష్ణారావు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.త

పేదల ఇండ్లు కూలుస్తామంటే చూస్తూ ఉరుకోం



- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ-జవహర్ నగర్

పేదల ఇండ్లు కూలుస్తామంటే చూస్తూ ఉరుకోబోమని, జవహర్ నగర్‌లోని చెన్నాపురంలో రోడ్డు కటింగ్‌లో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు అండగా ఉంటామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని చెన్నాపురం చౌరస్తా నుండి బీజేఆర్ నగర్ వరకు వంద ఫీట్ల రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే హైడ్రా, మూసి ప్రక్షాళన పేరిట పేదల ఇండ్లు కులగొట్టి రేవంత్‌రెడ్డి పేదల ఇండ్లు కూలగొట్టే సీఎంగా పేరు తెచ్చుకున్నాడన్నారు. అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదని, పేదల బతుకులు నాశనం చెయ్యొద్దని హెచ్చరించారు. జవహర్ నగర్‌లో 60 ఏండ్ల క్రితం మాజీ సైనికులకు ఇచ్చిన భూములను వారు లేఅవుట్లు చేసి అమ్మితే రెక్కల కష్టం మీద బతికే పేదలు కొనుక్కున్నారన్నారు. జవహర్ నగరంతా ప్రభుత్వ భూమి అని అక్రమంగా గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకున్నారని అనడం తప్పని, ఇవి ఎక్స్ సర్వీస్‌మెన్స్‌కు ఇచ్చిన భూములు తప్పా.. ప్రభుత్వ భూములు కావని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 58, 59లో అనేకమంది డబ్బులు కట్టి రెగ్యులరైజ్ చేసుకున్నారని తెలిపారు. ఇవాళ వాళ్లకు సపోర్ట్ చేయాల్సిన ప్రభుత్వం కూల్చేస్తామనడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, బీజేపీ నాయకులు, ఇండ్లు కోల్పోయిన బాధితులు పాల్గొన్నారు.

ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాం

- కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్
- మల్లాపూర్ ఎస్వీ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు పరిశీలన



నవతెలంగాణ - చర్లపల్లి

ప్రతి కాలనీలో బస్తీల్లో మౌలిక వసతుల కల్పిస్తూ, అభివృద్ధికి కృషి చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ అన్నారు. శనివారం మల్లాపూర్ డివిజన్ ఎస్వీ నగర్ కాలనీలో సీఎం ప్రత్యేక నిధులతో ప్రారంభమైన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించమన్నారు. కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎస్వీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నెమలి రవి కుమార్‌తో కలిసి సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కాప్రా సర్కిల్ ఈఈ నాగేందర్‌ను నెమలి అనిల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, కాంట్రాక్టర్ సదానంద్, రాజేష్, శ్రీనివాస్, యాదగిరి, కిషోర్, గాంధీ, హరి, వెంకట్ స్థానికులు పాల్గొన్నారు.



ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-కీసర

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఎల్ ఆర్ ఎస్ -2020 పైన టౌన్ ప్లానింగ్ సిబ్బందితో మీటింగ్ నిర్వహించారు. ఎల్ఆర్ ఎస్ -2020 ప్రక్రియపై మాట్లాడుతూ..ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలనపై పలు సూచనలు చేశారు. డిసెంబర్‌లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మేనేజర్ చంద్రశేఖర్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ రామకృష్ణ

నవతెలంగాణ - చర్లపల్లి

కుషాయిగూడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ కమలా నగర్ పారిశ్రామిక ఫీడర్‌లో 33/11 కేవీ పరిధిలో ఆదివారం ఉదయం11 గంటలకు సాయంత్రం 4:30 వరకు చెట్టు కొమ్మల తొలగించుట, మెయింటెన్స్ మరమ్మతుల పనుల కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కుషాయిగూడ విద్యుత్ సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయం కలుగు ప్రాంతాలు నార్త్ కమలానగర్ పార్ట్, భవాని నగర్ పార్ట్, హెలా కంపెనీ ఏరియా, మార్కెండయ నగర్, సుభాష్ చంద్రనగర్. పరిమళ నగర్, ఇన్‌స్ట్రియల్ ఏరియా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

స్త్రీ జీవితమే నా కథా వస్తువులు



భండారు విజయ... స్త్రీ సమస్యలను చూసి ఆవేదన చెందినపుడు రచయితగా తన కలానికి పని చెబుతారు. స్త్రీ ఎక్కడైనా అన్యాయానికి గురైతే ఓ హక్కుల నేతగా తన గొంతు విప్పుతారు. మహిళా రచయిత్రుల సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు సంపాదకురాలిగా ఆ బాధ్యతలు తన భుజాలకెత్తు కుంటారు. అంతేకాదు జంట నగరాల్లో ఉన్న రచయిత్రులతో 'హైదరాబాద్ విమెన్ రైటర్స్ ఫోరం' ప్రారంభించి ఎంతో మందిని ఒక సమూహంగా చేశారు. ఇటీవల 53 మంది రచయిత్రులు రాసిన మాతృత్వం: భిన్న వ్యక్తీకరణలను 'యోధ' రూపంలో ప్రపంచానికి పరిచయం చేసిన ఆమెతో మానవి సంభాషణ...


మీ పరిచయం చెప్పండి? మీరు ఎప్పటినుండి రాయడం మొదలు పెట్టారు?

వరంగల్‌లో పుట్టిపెరిగాను. 6వ తరగతి నుండే కవితలు రాస్తుండేదాన్ని. అందుకు కారణం మా ఇంట్లో సాహిత్య వాతావరణం, సోషలిజ భావజాలం ఉండడం. మా నాన్న శివతత్వాలు, వీరబ్రహ్మేంద్ర స్వామి తత్వాలు పాడుతుండేవారు. అవి వినీ వినీ సమానత్వ ధోరణి అలవడింది. మా అమ్మ చెప్పే పురాణ గాథల వల్ల ప్రశ్నించే తత్వం అలవడింది. పెద్దబాలశిక్ష, పేదరాశి పెద్దమ్మ, పంచతంత్రం, చందమామ, బొమ్మరిల్లు, బాలమిత్ర, బుజ్జాయి లాంటి పుస్తకాలతో నాలో ఊహాశక్తి జనించింది. దాంతో నా తమ్ముళ్ళకు రోజూ రాత్రి పడుకునేటప్పుడు కథలు కల్పించి చెప్పడం నేర్చుకున్నాను. నేను రాసిన మొదటి కథను మా తెలుగు మాష్టారుకు చూపిస్తే, ఆయన మెచ్చుకొంటూ 'ముందు చిన్న చిన్న పదాలతో కవితలు, పద్యాలు రాయి. ఆ తర్వాత ఇంతకన్నా బాగా వాక్య నిర్మాణం వస్తుంది. అప్పుడు కథలు బాగా రాయవచ్చు' అన్న మాటలు నాపై ప్రభావం చూపాయి.


ఇప్పటి వరకు మీ నుంచి వెలువడిన రచనల గురించి చెప్పండి?

మూడు కవితా సంపుటాలు, ఒక వ్యాస సంపుటి, రెండు కథా సంపుటాలు, ఆరు పుస్తకాలకు సహ సంపాదకత్వం, నా సొంత ప్రచురణలతో రెండు కథల సంకలనాలు వచ్చాయి.

సొంత సంపాదకీయం చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది?



విద్యార్థిదశ నుంచి కవిత్వం ఎక్కువగా రాసేదాన్ని. ప్రసారిక లాంటి పత్రికల్లో అవి ప్రతి వారం అచ్చయ్యేవి. అలాగే వరంగల్ వాణిలో కూడా వినిపించేదాన్ని. 1984లో నా మొదటి కవితా సంపుటి 'దీపికను నా మిత్రులు 'సాహితీ సంస్కృతి వేదిక' పేరు మీద ప్రచురించారు. అప్పుడే మిత్రబృందం సపోర్టుతో ఓ ప్రచురణ సంస్థ ఏర్పాటు చేయాలనుకున్నాను. అప్పుడే 'శ్రీలేఖ సాహితి ప్రచురణల' పేరుతో మాకు అత్యంత ఆప్తుడైన డా.టి.శ్రీరంగస్వామి ఏర్పాటు చేశారు. పెండ్లి తర్వాత హైదరాబాద్ రావడంతో చాలా కాలం సాహిత్యానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. 2000ల వరకు రచనలు చేయడమే మానేశాను. మిత్రుల ప్రోత్సాహంతో మళ్ళీ రాయడం మొదలు పెట్టాను. ఆ సమయంలో వరంగల్లు మిత్రులతో కలిసి



2011లో ఓ ప్రచురణ సంస్థ ఏర్పాటు చేసుకున్నాం. ఆ సంస్థ ద్వారా కొన్ని సంకలనాలకు సహ సంపాదకత్వం వహించాను. 2016లో 'హస్మిత ప్రచురణల' సంస్థను ఏర్పాటు చేసాను. నా రెండవ కవితా సంపుటి 'తడి ఆరని దు:ఖం'. 2018లో ఓ పత్రిక కోసం రాసిన సామాజిక అంశాలతో 'కచ్చీరు ముచ్చట్లు','అలల అంతరంగం' కవితా సంపుటిని ప్రచురించాను. 2020లో నా మొదటి కథల సంపుటి 'గణిక' తీసుకుని వచ్చాను. కొందరు ఆత్మీయ మిత్రులతో చేసిన చర్చల ఫలితంగా మహిళా రచయితలతో ఏదైనా ఒక అంశం మీద కథలు రాయించాలన్న ఆలోచన కలిగింది.



ఫలితంగా 2023లో 'స్వయంసిద్ధ' (ఒంటరి మహిళల జీవన గాథలు) 40 మంది రచయితలతో కథలు రాయించి సంకలనంగా తెచ్చాము. అచ్చువేసిన నాలుగు నెలల్లోనే 500 కాపీలు పోవడంతో రెండవ ముద్రణ వేసాము. 2024 జనవరిలో నా రెండవ కథల సంపుటి 'విభజిత' ప్రచురించాను. అప్పటి నుంచి కొత్త, పాత మహిళా రచయితల మేళవింపులతో ప్రతి ఏడాది ఓ కథా సంకలనం తేవాలనుకున్నా. ఆ దృష్టితోనే 'మాతృత్వం–భిన్న వ్యక్తీకరణలు' అనే అంశం మీద కథలు రాయమని కోరాను. వచ్చిన మొత్తం 70 కథలలో 53 కథలు 'యోధ'కు ఎంపిక చేశాము. హస్మిత ప్రచురణల ద్వారా ఇది మా రెండవ కథా సంకలనం.

కథలన్నీ మహిళలతోనే తీసుకురావ డానికి ప్రత్యేక కారణం ఏమైనావుందా..?

తప్పకుండా వుంది. ఇప్పటి వరకు తెలుగు సాహిత్యంలో కొన్ని ప్రచురణా సంస్థలు, కొందరి రచనలు మాత్రమే ఎంచుకుని ప్రచురించడం చూశాను. ప్రత్యేకంగా మహిళా రచయితల రచనలు ప్రచురించడానికి (అచ్చులో) ఒకటి అర తప్ప పెద్దగా కనబడవు. ఇది ఆర్థిక వ్యవహారాలతో సంబంధించిన విషయం. అందుకే కేవలం రచయిత్రుల కథలతో సంకలనాలు తేవాలనే ఉద్దేశ్యంతో కొత్తగా కథలు రాస్తున్న మహిళలతో మా ప్రచురణ సంస్థ పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అందులో భాగంగానే స్వయంసిద్ధ, యోధ తేవడం జరిగింది.

ఈ ఆధునిక సమాజంలో తల్లుల పట్ల సమాజ ఆలోచనా ధోరణి ఎలా వుందంటారు?

తరతరాలుగా స్త్రీలు రెండవ స్థాయి పౌరులుగానే ఉన్నారు. అదే మనువాద దృక్పథం, పితృస్వామిక భావజాలం. వాటిని వ్యతిరేకిస్తూ మహిళలు ఎన్నో పోరాటాలు చేసి చట్టాలను తెచ్చుకున్నారు. అన్ని రంగాలలో ఎంత ఉన్నత స్థాయిలో ఎదిగినా కుటుంబ వ్యవస్థలో వారి స్థానం రోజురోజుకు కుంచించుకునే పోతోంది. ముఖ్యంగా నిర్ణయాధికారంలో అధికారం, హక్కులు లేవు. కడుపున పుట్టిన పిల్లలు సైతం తల్లులను తెలివి హీనులుగా చిత్రీకరిస్తూ కించ పరుస్తుంటారు. ఆ సమయాల్లో తల్లుల వేదన వర్ణనాతీతం. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదు తండ్రి బాధ్యత కూడా. ఆ మార్పు దిశగా సమాజానికి అర్థం చేయించాలన్న ప్రయత్నమే మా 'యోధ' ముఖ్య ఉద్దేశం.



ఓ రచయిత్రిగా, తల్లిగా మీ అనుభవాలుఏంటి?

ఒక తల్లిగా అందులో ఆడపిల్ల తల్లిగా కుటుంబంలో, సమాజంలో నేను కూడా ఆ వివక్షను ఎదుర్కొన్నాను. పిల్లలు పుట్టని స్త్రీలను, అందులో మగ పిల్లల్ని కనలేదని, పిల్లలు పుట్టడంలో జరిగిన జాప్యం వరకు. వివక్ష, అణచివేతలతో పాటు అవమానాలకు నేను కూడా అతీతం కాదు. ఈ బాధలను భరిస్తూనే ఎందరో స్త్రీలు తమ జీవితాలను ఒంటరిగానే వెళ్లదీస్తున్నారు. ధైర్యం గలవారు తమను తాము ప్రేమించుకుంటూ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. ఓ రచయితగానూ పురుషుల నుండి అవమానాలు ఎదుర్కొన్నాను. అలాంటి వారికి స్త్రీలు ఎంత నిబద్ధతగా వుంటారో చెప్పడమే నా కథలకు ప్రేరణ. ఆ ప్రేరణనే నా ప్రచురణ సంస్థకు ఆలంబన.

సమాజం పట్ల రచయిత్రుల బాధ్యత ఎలా వుండాలంటారు?

ఏ రచయిత అయినా సమాజానికి జవాబుదారీగా వుండాలి. సమాజంలో కనిపిస్తున్న లోపాలను, సమస్యలను ఎత్తి చూపడంలోనే కాదు వాటి పరిష్కారం, మార్పు దిశగా పాఠకులు ఆలోచించేలా రచనలు ఉండాలి. ఓ ఎరుకతో కూడిన బాధ్యత రచయితకు ఉన్నప్పుడు సమాజంలో స్త్రీల పట్ల దృక్పథం మారే అవకాశం వుంటుంది. అలాంటి రచయితలకు లింగ బేధం లేకుండా సమాజంలో సముచిత స్థానం వుంటుందని నమ్ముతాను.

- సలీమ

స్నేహం విలువ



అమ్మ లేఖ

ప్రియమైన వేణు గీతికకు..

ఎలా ఉన్నావు చిట్టి తల్లి? నువ్వు నీ స్నేహితులు కలిసి సరదాగా గడుపుతున్నారని ఆశిస్తున్నా. నేను రాస్తున్న ఉత్తరాలు చదువుతున్నందుకు చాలా సంతోషం నాన్న. ఇవాళ నీకు జీవితంలో స్నేహం ఎంత ముఖ్యమైనదో చెప్తాను. తల్లి తండ్రులతో చెప్పుకోలేనివి, తోడ బుట్టిన వారితో పంచుకోలేనివి స్నేహితులతో పంచుకుంటాం. స్నేహం అనేది ఓ ఆత్మీయ బంధం. దీంట్లో కష్టం, సుఖం, సంతోషం అన్నీ ఉంటాయి. స్నేహానికి సరైన అర్థం తెలుసుకోవాలి. అందరూ స్నేహితులు కారు. ఈ మధ్య కాలంలో స్నేహం అనేది ఒక రొటీన్ పదం అయిపోయింది. అంతలోనే స్నేహం అంటారు, అంతలోనే మేము మాట్లాడుకోవడం లేదు అంటారు. ఇద్దరి మధ్య సరైన అవగాహన లేకపోవడమే దీనికి కారణం. అవసరం కోసం స్నేహం చేయ కూడదు. అవి నిలబడవు. ముఖ్యంగా నమ్మక ద్రోహం అసలు చేయకూడదు. ఒకరి గురించి ఇంకొకరి దగ్గర చెడుగా అసలు మాట్లాడకూడదు.

చిన్ననాటి స్నేహితుల మధ్య ఏర్పడే ఆత్మీయత, ప్రేమ పెద్ద వాళ్ళు అయ్యాక ఏర్పడే స్నేహితుల మధ్య అంతగా ఉండవు. అన్నింటికంటే ముఖ్యం నీ కోసం, నీ కష్టంలో తోడు ఉండేవారే నిజమైన స్నేహితులు. నీవు ఏదైనా తప్పు చేస్తే, సరిదిద్దుతూ మంచి మార్గం చూపగలగాలి. స్నేహంలో స్వార్థం, అసూయ, ద్వేషాలకు తావు ఉండకూడదు.

ఇక అన్నింటికి కంటే ముఖ్యమైనది ఈ బంధంలో డబ్బుకు తావుండ కూడదు. డబ్బు వల్ల స్నేహం చెడిపోతుంది. ఏ రోజు అయితే ఆర్థిక లావాదేవీలు మొదలు అవుతాయో ఆ రోజుతోనే బంధంలో గీటలు మొదలవుతాయి. నిజంగా ఆర్థిక సాయం తప్పనిసరి అయితే నువ్వు చేయగలిగినంత చేసి మర్చి పోవాలి. వాళ్ల స్థిమిత పడ్డాక నీ డబ్బు తిరిగి ఇస్తే మంచిదే. లేకుంటే స్నేహం ముఖ్యమనుకుని దాని ప్రస్తావన తేకుండా ఉండాలి. పండగలు, పుట్టినరోజులు, శుభకార్యాలు ఇటువంటివి స్నేహితులతో కలిసి చేసుకున్నప్పుడు ఆ ఆనందం వేరుగా ఉంటుంది. ఈ రోజున నువ్వు ఉద్యోగం చేస్తూ, నీ స్నేహితులకు అవసరం అయినపుడు చేతనైన సాయంగా ఉంటున్నావు. చిన్నప్పటి నుండి స్నేహితులతో ఎంతో బాధ్యతగా ఉండే దానివి. ఒక నిజమైన ఫ్రెండ్ ఎలా ఉండాలో అలా ఉన్నావు. ఈ బంధంలో బాధ్యతలు కూడా ఉంటాయి నాన్న. వాటిని నువ్వు నూటికి నూరుపాళ్ళ పాటిస్తున్నావు అనటంలో సందేహం లేదు.

ఒక్కొక్కసారి పరిస్థితుల దృష్ట్యా ఎదుటివారు సాయం చేయలేక పోవచ్చు. అటువంటప్పుడు వారిని తప్పు పట్టకూడదు. పరిస్థితులను అర్థం చేసుకోవాలి. స్నేహం కల కాలం సాగాలంటే మన పరిధిలో మనం ఉంటూ, అవసరం అయినప్పుడు అండగా ఉంటూ జీవితంలో ముందుకు సాగాలి. డబ్బు పోయినా పర్వాలేదు, కానీ ఒక మంచి స్నేహితుని పోగొట్టుకోకూడదు. నీకు స్నేహం విలువ తెలిసినప్పటికీ ఎందుకు చెబుతున్నానంటే స్నేహితులుగా ఉంటూ నమ్మకం కలిగిస్తూ, అవసరం తీరాక తిరిగిచూడని వాళ్ళు చాలామంది ఉన్నారు. ఇదొక్కటే తెలుసుకుని జాగ్రత్తగా ఉండమని కోరుకుంటూ..



ప్రేమతో అమ్మ
- పాలపర్తి సంధ్యారాణి

నేటినుంచి గ్రూప్-3

(మొదటిపేజీ తరువాయి)

రెండు విడతల్లో ఉదయం, మధ్యాహ్నం, సోమవారం ఒకే విడత ఉదయం మాత్రమే రాతపరీక్షలు జరుగుతాయి. గ్రూప్–3కి రాష్ట్రవ్యాప్తంగా 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,401 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. గ్రూప్–3లో మొత్తం మూడు పేపర్లున్నాయి. ఆదివారం ఉదయం మొదటి విడతలో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీఎస్ పేపర్, మధ్యాహ్నం రెండో విడతలో హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ పేపర్లకు పరీక్షలు జరుగుతాయి. సోమవారం ఉదయం విడతలో ఎకానమీ, డెవలప్‌మెంట్ పేపర్‌కు పరీక్షను టీజీపీఎస్సీ నిర్వహిస్తుంది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని అధికారులు స్పష్టం చేశారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. మొదటి విడతలో ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారు. ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోరు. రెండో విడత మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. మధ్యాహ్నం ఒకటిన్నర నుంచి అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం 2.30 గంటల వరకే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన వారికి అనుమతి ఉండబోదు. మొదటి రోజు తెచ్చిన హాల్‌టికెట్‌ను మరుసటి రోజు జరిగే పరీక్షకూ తేవాలని అధికారులు సూచించారు. హాల్‌టికెట్‌లో ఉన్న నిబంధనలను పాటించాలని కోరారు. తెలంగాణ తొలి గ్రూప్–3 ద్వారా 1,388 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022, డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

వ్యాక్సిన్ వ్యథలు

(మొదటిపేజీ తరువాయి)

14 నెలలుగా మయోసైటిస్ వ్యాధి చికిత్స చేశారు. రూ.1.50 లక్షల విలువ చేసే ఇంజక్షన్‌లను నెలకు ఒకటి, పరీక్షల రిపోర్టులను బట్టి ఒక్కో నెలలో రెండు, మూడు కూడా ఇస్తూ ట్రీట్‌మెంట్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ వెంకటరెడ్డి రూ.70 లక్షల వరకు దీని కోసం ఖర్చు చేశారు.

సినీ నటి సమంత సైతం..

సినీ నటి సమంత కూడా ఇదే వ్యాధితో బాధ పడుతున్నారు. దేశంలోని ప్రతి లక్ష మందిలో 20 మందికి ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 38 మంది మయోసైటిస్ వ్యాధి బారిన పడినట్టు అధికారికంగా నిర్ధారణైంది. వీరిలో 30 మంది చనిపోగా, మరో 8 మంది వైద్యసేవలు పొందుతూ కోలుకుంటున్నట్టు డాక్టర్లు చెబుతున్నారు. వ్యాక్సిన్ వేయించుకున్న రెండేండ్ల తర్వాత వెంకటరెడ్డిలో ఈ వ్యాధి లక్షణాలు బయటపడ్డాయి.

ఇంటిస్థలం.. భూములు అమ్మి వైద్యం

భద్రాచలంలో తనకున్న ఇంటి స్థలం, భూములు అమ్మడంతో పాటు గోల్డ్ లోన్ తీసుకుని హైదరాబాద్‌లోనే ఉంటూ వెంకటరెడ్డి వైద్యం చేయించుకుంటున్నారు. ఇప్పటికీ రూ.70 లక్షల వరకు ఖర్చు వచ్చింది. ఆస్పత్రికి తరచూ రావడం ఇబ్బందికరంగా మారడంతో కుటుంబసభ్యులతో కలిసి నిమ్స్ ఆస్పత్రికి సమీపంలో లక్డికాపూల్‌లో రోజుకు రూ.1200 చొప్పున కిరాయి చెల్లిస్తూ ఉంటున్నారు. వైద్యుల సలహాలు సూచనలు పాటిస్తూ ట్రీట్‌మెంట్ పొందుతుండటంతో రెండు నెలలుగా ఆరోగ్యంలో కొంత మెరుగుదల వస్తోంది. వెంకటరెడ్డి స్థితిని చూసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. రూ.2.50 లక్షల చొప్పున రూ.5లక్షల ఎల్‌వోసీ ఇచ్చారు. ఆరోగ్యం మెరుగయ్యే వరకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడంతో ఇప్పటికే రెండుసార్లు కోమాలోకి వెళ్లిన తనకు కొండంత ధైర్యం వచ్చిందని బాధితుడు వెంకటరెడ్డి చెప్పారు.

అంబుజ్‌మాడ్ అడవుల్లో అలజడి

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. కాగా, కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు అభయ్ హతం అయ్యాడా లేదా అనే విషయాన్ని ఉన్నతాధికారులు ఇంకా ధ్రువీకరించాల్సి ఉంది.శనివారం రాత్రి వరకు అందిన సమాచారం మేరకు కాల్పులు జరిగిన స్థలంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. అత్యంత అధునాతన ఆటోమేటిక్ రైఫిల్, ఏకే 47తో పాటు, సామగ్రి, మందు పాతరలు పెద్దఎత్తున లభ్యమయ్యాయని కాంకేర్ జిల్లా ఎస్పీ తెలిపారు. తీవ్ర గాయాలైన జవాన్లను ఎంఐ 17 ప్రత్యేక హెలికాప్టర్‌లో వెంటనే రాయపూర్ తరలించినట్టు చెప్పారు.

లగచర్లలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలి

నవతెలంగాణ-బొంరాస్‌పేట్

వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో ఆంక్షలు ఎత్తివేసి, స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ డిమాండ్ చేశారు. దుద్యాల్ మండలం లగచర్లలో శనివారం ఫార్మా బాధితులను పరామర్శించడానికి వెళ్లిన సీపీఐ(ఎం), ప్రజాసంఘాల నాయకులను గ్రామ శివారులోనే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్య, అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు రమేష్ మాట్లాడారు. కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులపై జరిగిన దాడికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ ఘటన జరిగిందన్నారు. ఒకవైపు కలెక్టరే దాడి జరగలేదని స్వయంగా సామాజిక బాధ్యతతో ప్రకటించినప్పటికీ.. ప్రభుత్వం,



పోలీసులు దాడి పేరుతో రైతులను, గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్లలో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారన్నారు. విద్యుత్, ఇంటర్నెట్ కట్ చేసి ప్రజలు జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు. కనీసం జైలుకు వెళ్లిన బాధిత కుటుంబాలను పరామర్శించడానికి కూడా అనుమతి ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు లగచర్ల రైతుల సమస్యను ముందు పెట్టి.. రాజకీయ కక్ష సాధింపులు చేసుకోవడం తగదన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఆరు నెలల నుంచి లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి పులిచర్లగుంట, రోటిబండ తండా రైతులు ఫార్మా రద్దు కోసం పోరాటాలు చేస్తున్నారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పి ప్రజలకు వ్యతిరేకంగా.. బలవంతంగా రైతుల భూములు తీసుకోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కొడంగల్‌లో ఉన్న 1154 ఎకరాలు ప్రభుత్వ సీలింగ్ భూములను తీసుకొని అభివృద్ధి చేయాలని సూచించారు. లేకపోతే భూములు కోల్పోతున్న రైతులను సంఘటితం చేసి ప్రజాస్వామ్యయుతంగా భవిష్యత్‌లో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అనంతయ్య, కిష్టప్ప, పాల్గొన్నారు.

కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కామన్ స్కూల్ విద్యావిధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం హైదరాబాద్‌లో విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, సభ్యులు పిఎల్ విశ్వేశ్వరరావు, చారకొండ వెంకటేశ్, జ్యోత్స్న శివారెడ్డిని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి కలిసి విద్యావిధానంపై పలు ప్రతిపాదనలను చేశారు. విద్యారంగంలో తీసుకురావాల్సిన మార్పుల గురించి చర్చించారు. ఒక నివేదికను సమర్పించారు. రాష్ట్రంలో విద్యారంగం సంక్షోభంలో ఉందని తెలిపారు. మంత్రుల పిల్లలైనా, అటెండర్ పిల్లలైనా, కలెక్టర్ పిల్లలైనా, కార్మికుల పిల్లలైనా ఒకే పాఠశాలలో చదువుకునే కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా ఉన్న నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ–2020)ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాల కరికులంలో శాస్త్రీయ విద్యా విధానానికి అనుగుణంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలలో జరిగిన అభివృద్ధిని పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక టీచర్, తరగతికి ఒక గది, ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేయాలని కోరారు. పర్యవేక్షణాధికారులైన డీఈఓ, డిప్యూటీ ఈఓ, ఎంఈవో పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని తెలిపారు. అకడమిక్ క్యాలెండర్ అమలయ్యేలా చూడాలని పేర్కొన్నారు. విద్యారంగంలో కీలక భాగస్వాములైన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి సిఫారసులను చేస్తామంటూ ఆకునూరి మురళి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎం రవీందర్, నాయకులు ప్రకాశ్ రావు, ఎస్ తిరుపతి, డి శ్రీనివాస్, కె వేణుగోపాల్, బి కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

టెట్‌కు 1.26 లక్షల దరఖాస్తులు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. టెట్ పేపర్–1కు 39,714 మంది, పేపర్–2కు 75,712 మంది, రెండింటికీ 10,599 మంది కలిపి మొత్తం 1,26,052 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. టెట్ దరఖాస్తుల సమర్పణకు తుది గడువు ఈనెల 20 వరకు ఉన్న విషయం తెలిసిందే. టెట్‌కు దరఖాస్తు చేసిన అభ్యర్థులకు దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించామని తెలిపారు. ఈనెల 22 వరకు సవరణకు గడువుందని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే **7032901383/9000756178** నెంబర్లను సంప్రదించాలి.

రేపు శ్రీలంక కొత్త ప్రధాని, క్యాబినెట్ నియామకం

(మొదటిపేజీ తరువాయి)

విభాగాలను నిర్వహించేందుకు డిప్యూటీ మంత్రులు అదనంగా నియమించాల్సి వుంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు చిన్న ప్రభుత్వాలే మంచిదన్నది ఎన్‌పీపీ అభిప్రాయమని ఆయన స్పష్టం చేశారు. సెప్టెంబరులో అధ్యక్ష ఎన్నికల్లో ఎన్‌పీపీ గెలుపొందినప్పటి నుంచి అధ్యక్షుడితో సహా కేవలం ముగ్గురు మంత్రులతోనే ప్రభుత్వం పనిచేసింది.

రికార్డుల మోత

అనేక అంశాల్లో ఎన్‌పీపీ విజయం పలు రికార్డులను సృష్టించింది. మాజీ అధ్యక్షుడు మహిందా రాజపక్సా నేతృత్వంలోని పార్టీ 2010 ఎన్నికల్లో సాధించిన 60.33శాతం ఓట్లే ఇప్పటివరకు అత్యధికం కాగా తాజా ఎన్నికల్లో ఎన్‌పీపీ 61.56 శాతం ఓట్లు గెలుచుకుంది. అలాగే 169 పోలింగ్ డివిజన్లలో 152 డివిజన్లలో ఎన్‌పీపీ విజయం సాధించింది. గత ప్రభుత్వం 136 డివిజన్లలోనే గెలిచింది. అలాగే 22కు గానూ 21 జిల్లాల్లో ఎన్‌పీపీ గెలుపొందింది. గత ఎన్నికల్లో ఈ సంఖ్య 19గానే వుంది. 2020లో రాజపక్సా 145 సీట్లు గెలవగా, తాజా ఎన్నికల్లో 159సీట్లు గెలిచారు. దామాషా ప్రాతినిధ్య ఎన్నికల వ్యవస్థ కింద 150సీట్లు సాధించి మూడింట రెండొంతుల మెజారిటీని సాధించి మొదటి పార్టీ కూడా ఎన్‌పీపీనే కావడం విశేషం.

ఎటుచూసినా పోలీసు నిఘా

(మొదటిపేజీ తరువాయి)

అలజడి చెలరేగింది. కొంత మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని, కేసులు పెట్టి జైలుకు పంపించిన విషయం తెలిసిందే. శనివారం మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని ఉదయం పరిగి పీఎస్‌కు తరలించి, సాయంత్రానికి కొడంగల్ పీఎస్‌కు తీసుకొచ్చారు. అయితే, ఘటనకు సంబంధించిన విషయంపై పూర్తి విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ క్రమంలో పోలీసుల సోదాలతో ఈ ప్రాంతంలోని యువత భయంలో ఊరు విడిచి ఎక్కడో తలదాచుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రస్తుతం రోటిబండ తండా, పూలిచింతకుంట తండా, ఆర్పీ తండా, హకీంపేట గ్రామాల్లో యువత గ్రామాలను వదిలి వెళ్లిపోయింది. దీంతో గ్రామాల్లో వారి తల్లిదండ్రులు, భార్యాబిడ్డలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న పరిస్థితి.

మరో నలుగురి అరెస్ట్

లగచర్ల ఘటనలో మరో నలుగురిని శనివారం అరెస్టు చేశారు. వీరిని పరిగి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఇప్పటికే ఈ ఘటనలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితోపాటు పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా మరో నలుగురిని మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారించారు. వైద్య పరీక్షలు నిర్వహించి, కొడంగల్ కోర్టులో హాజరు పరచనున్నారు. ఇప్పటికే 21 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరికొందరి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

లగచర్ల కేసు విచారణలో అదనపు డీఎస్పీగా శ్రీనివాస్ నియామకం

లగచర్ల దాడి ఘటన విచారణను వేగవంతం చేసేందుకు పోలీసు యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిగి డీఎస్పీ కార్యాలయానికి అదనపు డీఎస్పీని నియమించింది. పరిగి సీఐగా విధులు నిర్వహించి డీఎస్పీగా ప్రమోషన్ పొందిన శ్రీనివాస్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో అదనపు



డిఎస్పీగా శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు.

విచారణ కొనసాగుతోంది : అడిషనల్ డీజీపీ మహేశ్ భగవత్


లగచర్ల ఘటనపై విచారణ కొనసాగుతోందని అడిషనల్ డీజీపీ మహేశ్‌భగవత్ తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో లగచర్ల ఘటనపై రెండు గంటలపాటు సమావేశమయ్యారు. అనంతరం జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డితో మహేశ్ భగవత్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. లగచర్ల ఘటనపై పూర్తి స్థాయిలో, అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను విచారించిన ప్రత్యేక బృందం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభాకర్‌రావును కానీ, ఇప్పుడు అరెస్టయినవారిలో ఇంకా ఏయే అధికారితో మీకు సంబంధాలున్నాయని కూడా వారు గుచ్చిగుచ్చి ప్రశ్నించినట్టు తెలిసింది. అయితే, కొన్నింటికి సమాధానాలిచ్చిన జైపాల్ యాదవ్.. మరికొన్ని ప్రశ్నలకు మౌనంగా ఉన్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే, దాదాపు రెండు గంటల పాటు జైపాల్ యాదవ్‌ను స్పెషల్ టీం అధికారులు జూబ్లీహిల్స్ కార్యాలయంలో విచారించారు.

విచారణానంతరం వెలుపలికి వచ్చిన జైపాల్ యాదవ్.. మీడియాతో మాట్లాడుతూ.. తాను రెండు ఫోన్ నెంబర్లను అదనపు ఎస్పీ తిరుపతన్నకు ఇచ్చినట్టు అధికారులకు తెలిపానని అన్నారు. ఆ రెండు నెంబర్లు కూడా తనకు తెలిసిన బంధువులవనీ, వారిద్దరి మధ్య వివాదానికి సంబంధించి విచారించటం కోసమే ఈ నెంబర్లను ఇవ్వటం జరిగిందని



యాదవ్ వివరించారు. తిరుపతన్న తనకు సమీప బంధువనీ, అందులో భాగంగానే ఇద్దరు భార్యభర్తల మధ్య ఉన్న వివాదాన్ని పరిష్కరించటం కోసం ఆయన సహాయాన్ని తీసుకోవటం జరిగిందనీ, ఈ వివాద పరిష్కారంలో తమ కుల పెద్దల సహాయాన్ని కూడా తీసుకోవటం జరిగిందని జైపాల్ యాదవ్ అన్నారు. ఇంతకు మించి తనకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో ఎలాంటి సంబంధాలూ లేవని తెలిపారు.

కార్యాచరణపై కాప్ 29 సదస్సులో
తొలగని విభేదాలు

కీలక పాత్ర పోషించాలంటూ జి-20 దేశాలకు యూఎన్ క్లైమేట్ చీఫ్ వినతి



బాకూ : వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు వర్ధమాన దేశాలకు అవసరమైన నిధులను సమీకరించడానికి ఒప్పందం కుదుర్చుకునే దిశగా కాప్ 29 చర్చలు ముందుకు సాగేలా చూడాలని ఐక్యరాజ్య సమితి(యూఎన్) వాతావరణ విభాగ చీఫ్ సిమన్ స్టెయిల్ శనివారం జీ20 దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఒప్పందానికి జరగాల్సిన కసరత్తు ఇంకా చాలా వుందని ఆయన హెచ్చరించారు. బాకూలో జరుగుతున్న వాతావరణ సదస్సులో నిధి ఏర్పాటు విషయంలో నేతల మధ్య విభేదాలు ఇంకా తొలగిపోలేదు. వాటిని పరిష్కరించుకోవడానికి ఆదివారం రాత్రంగా ప్రయత్నించారు. అయినా ఫలితం లేకపోయింది. వచ్చే వారం మంత్రులు కూడా హాజరు కానున్నప్పటికీ ప్రధాన అంశాలపై విభేదాలు అలాగే కొనసాగుతున్నాయి.

ఈ నేపథ్యంలో సిమన్ మాట్లాడుతూ.. సోమవారం నుంచి బ్రెజిల్‌లో సమావేశమవుతున్న జీ20 నేతలు ఈ విషయంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగే దేశాలు, అలాగే కాలుష్య కారక జాబితాలో కూడా అగ్ర స్థానంలో వున్న దేశాలు జీ20లో వున్నాయి. రియో డీ జెనీరోలో జీ20 నేతలందరూ సమావేశమవుతున్న వేళ.. ఆర్థిక అగ్రగామి దేశాల కీలకాంశం వాతావరణ కార్యాచరణే కాగలదన్న బలమైన సంకేతాలను ఈ సదస్సు ఇవ్వగలదని ఆశిస్తున్నామని, యావత్ ప్రపంచం అందుకోసం ఆతృతగా ఎదురుచూస్తోందని సిమన్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన చేశారు.

వాతావరణ కాలుష్యానికి కారణం కాకపోయినా దానితో కలిగే మార్పులతో ఇబ్బందులు పడుతున్న పేద, వర్ధమాన దేశాలు ఏడాదికి 1.3 ట్రిలియన్ల డాలర్ల మేరకు సాయమందించాలని కోరుతున్నాయి. అంటే ప్రస్తుతం అమెరికా, యురోపియన్ యూనియన్, జపాన్‌లు చెల్లిస్తున్న మొత్తాలకు 10రెట్ల కన్నా ఎక్కువే. ఎవరు చెల్లించాలి, ఏ తరహాలో నిధులు అందించాలి, చివరగా ఎంత మొత్తం వుండాలనే కీలక అంశాలపైనే ప్రతిష్టంభన నెలకొంది. చైనా, సంపన్న గల్ఫ్ దేశాలు కూడా దాతల జాబితాలో చేరాలని అభివృద్ధి చెందిన దేశాలు కోరుతున్నాయి.

మార్పులు, చేర్పులతో చివరగా రూపొందించిన ముసాయిదా 25పేజీలు ఉన్నది. ఇందులో కూడా అనేక ఆప్షన్లు ఉన్నాయి. ఇంకా ఒప్పందంపై కసరత్తు కొనసాగుతునే ఉన్నది. అయితే, ఇప్పటికే సగం రోజులు గడిచిపోయిన అంశాన్ని గుర్తుంచుకోవాల్సి ఉన్నదని సిమన్ చెప్పారు. ఇంకా ప్రయాణించాల్సిన దూరం చాలా ఉన్నదని హెచ్చరించారు.

ఆసీస్‌దే టీ20 సిరీస్

రెండో టీ20లోనూ పాక్ చిత్తు

సిడ్నీ: పాకిస్థాన్‌కు స్వదేశంలో వన్డే సిరీస్ కోల్పోయిన ఆస్ట్రేలియా.. పొట్టి ఫార్మాట్‌లో మాత్రం మెప్పించింది. వరుసగా రెండు మ్యాచుల్లో విజయాలు సాధించి మరో మ్యాచ్ ఉండగానే 2-0తో సిరీస్‌ను సొంతం చేసుకుంది. పేసర్ స్పెన్సర్ జాన్సన్ (5/26) ఐదు వికెట్ల ప్రదర్శనతో 148 పరుగుల ఊరించే ఛేదనలో పాకిస్థాన్ చతికిల పడింది. 19.4 ఓవర్లలో 134 పరుగులకే కుప్పకూలింది. ఉస్మాన్ ఖాన్ (52), ఇర్ఫాన్ ఖాన్ (37 నాటౌట్) రాణించినా.. ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. బాబర్ (3), ఫర్హాన్ (5), రిజ్వాన్ (16), సల్మాన్ (0), అబ్బాస్ (4), అఫ్రిది (0), నసీం (0), సుఫియన్ (0), రవూఫ్ (2) తేలిపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 147/9 పరుగులు చేసింది. మాథ్యూ (32), ఆరోన్ (28), మాక్స్‌వెల్ (21), మెక్‌గుర్క్ (20), డెవిడ్ (18) సమిష్టిగా రాణించారు. పాక్ బౌలర్లలో రవూఫ్ (4/22), అఫ్రిది (3/17), సుఫియన్ (2/21) రాణించారు. షహీన్, నసీంలకు వికెట్లు దక్కలేదు. ఆసీస్, పాక్ మూడో టీ20 సోమవారం జరుగనుంది.

చాంపియన్స్ ట్రోఫీ టూర్ షురూ!

దుబాయ్ : 2025 చాంపియన్స్ ట్రోఫీ టూర్ గ్లోబల్ షెడ్యూల్‌ను ఐసీసీ శనివారం విడుదల చేసింది. నవంబర్ 16 నుంచి 22 వరకు ఆరు రోజుల పాటు పాకిస్థాన్‌లో ట్రోఫీ టూర్ జరుగనుంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ట్రోఫీ టూర్‌ను ఐసీసీ రద్దు చేసింది. పాకిస్థాన్‌లో ట్రోఫీ టూర్ అనంతరం టోర్నీలో ఆడే ఇతర దేశాలకు ట్రోఫీ వెళ్లనుంది. వచ్చే ఏడాది జనవరి 15-26న భారత్‌కు చాంపియన్స్ ట్రోఫీ రానుంది. 12 రోజుల పాటు భారత్‌లో ట్రోఫీ టూర్ జరుగనుంది. అనంతరం జనవరి 27న పాకిస్థాన్‌కు తిరిగి ట్రోఫీ చేరుకోనుంది. పాక్‌లో భారత్ ఆడే అవకాశాలు లేకపోవటంతో హైబ్రిడ్ మోడల్‌లో చాంపియన్స్ ట్రోఫీని నిర్వహించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు మరో ఐదు రోజుల్లో ఆరంభం కానుండగా.. టీమ్ ఇండియా టాప్ ఆర్డర్‌లో ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటుంది. కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండేది లేనిది అనుమానంగానే ఉండగా.. కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ గాయం బారిన పడ్డారు!. మ్యాచ్ సిములేషన్ సాధనలో స్లిప్స్‌లో శుభ్‌మన్ గిల్ బొటన వేలి గాయానికి గురయ్యాడు.

గిల్‌కు గాయం?

● ఫీల్డింగ్‌లో బొటనవేలికి గాయం ● కొనసాగిన మ్యాచ్ సిములేషన్ ప్రాక్టీస్

పెర్త్ (ఆస్ట్రేలియా) : భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు నవంబర్ 22న ఆరంభం కానుంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి పోరులో భారత జట్టు టాప్ ఆర్డర్‌లో ఆటగాళ్ల సేవలను కోల్పోయే ప్రమాదంలో పడింది. కెప్టెన్ రోహిత్ శర్మ వ్యక్తిగత కారణాలతో ఇప్పటికీ పెర్త్‌కు చేరుకోలేదు. రోహిత్ శర్మ లేకపోతే ఓపెనర్ బెర్త్ ఖాళీ అవుతుంది. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా పోటీపడుతున్న కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ గాయాల బారిన పడ్డారు. కెఎల్ రాహుల్ ఎల్బో గాయంతో మైదానం నుంచి నిష్క్రమించగా.. తాజాగా శుభ్‌మన్ గిల్ సైతం రాహుల్ బాటలోనే నడిచాడు. స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ ఎడమ చేతి బొటనవేలికి గాయమైంది. గాయంతో విలవిల్లాడిన గిల్ వెంటనే మైదానం వీడాడు. శుభ్‌మన్ గిల్ గాయానికి బీసీసీఐ వైద్య బృందం తదుపరి చికిత్స అందించింది. గాయం తీవ్రతపై జట్టు మేనేజ్‌మెంట్ నుంచి ప్రకటన వెలువడాల్సి ఉంది. కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్‌కు గాయాల నేపథ్యంలో భారత్-ఏతో పాటు



ఆస్ట్రేలియాకు వచ్చిన యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను టెస్టు జట్టుతో చేరాల్సిందిగా బీసీసీఐ నుంచి ఆదేశాలు అందినట్టు సమాచారం. అభిమన్యు ఈశ్వరన్ రూపంలో జట్టులో మరో టాప్ ఆర్డర్ బ్యాటర్ అందుబాటులో ఉన్నాడు. అయినప్పటికీ, దేవదత్ పడిక్కల్‌ను సైతం పెర్త్‌లో టెస్టు జట్టుతో చేరాల్సిందిగా కోరారు. పడిక్కల్ టెస్టు జట్టులో భాగంగా ఉంటాడా? రిజర్వ్ ఆటగాడిగా ఉంటాడా అనే అంశంపై స్పష్టత లేదు.

బ్లాక్‌బర్డ్స్ డబుల్ ధమాకా

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్

కోయంబత్తూర్ : ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్ఎఫ్) ఫైనల్ రౌండ్ తొలి రోజు హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ జట్టు డబుల్ పోడియం సాధించింది. శనివారం జరిగిన ఫార్ములా 4 ఇండియన్ ఓపెన్, ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్) ఫైనల్ తొలి రౌండ్ రేసుల్లో బ్లాక్‌బర్డ్స్ రేసర్లు అఖిల్ అలీభాయ్, నీల్ జానీ తమ మెరుపు వేగంతో ఒకటి, రెండవ స్థానాల్లో నిలిచారు. ఫార్ములా4 ఇండియన్ ఓపెన్ రేసులో అఖిల్ (దక్షిణాఫ్రికా) 26 నిమిషాల14.474 సెకన్లలో రేసు పూర్తి చేసి టాప్ పొజిషన్‌లో నిలిచాడు. ఈ సీజన్‌లో వరుసగా ఐదో విజయం సాధించాడు. ఇండియన్ రేసింగ్ లీగ్ ఫైనల్ రౌండ్ తొలి రేసులో గోవా ఏసెస్ డ్రైవర్ సోహిల్ షా 26 నిమిషాల 34.598 సెకన్ల సమయంతో అగ్రస్థానంలో నిలువగా.. హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ డ్రైవర్ నీల్ జానీ (స్విట్జర్లాండ్) 26 నిమిషాల 51.754 సెకన్లతో రెండో స్థానంతో పోడియంపై నిలిచాడు.



ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నీ



హైదరాబాద్ : బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఆర్3 అకాడమీలో జరిగిన పోటీల్లో అండర్-13 బాయ్స్ విభాగంలో విదిత్ రెడ్డి, రవి కిషోర్ జోడీ డబుల్ విజేతగా నిలువగా.. బాలికల విభాగంలో ఆరాధ్య, మానస్వీ చాంపియన్లుగా నిలిచారు. అండర్-11 బాలికల విభాగంలో నిమ్మ శ్రావ్య ట్రోఫీ దక్కించుకుంది. నిరంతర సాధనతోనే చాంపియన్లు తయారవుతారని కోచ్ భాస్కర్‌బాబు అన్నారు. మల్కాజిగిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్లు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

21న ఒలింపిక్ సంఘం ఎన్నికలు

హైదరాబాద్ : తెలంగాణ ఒలింపిక్ సంఘం (టీఓఏ) ఎన్నికలు ఆసక్తి రేపుతున్నాయి. ఈ నెల 21న ఎల్బీ స్టేడియంలోని ఒలింపిక్ భవన్‌లో ఎన్నికలు జరుగనుండగా.. అధ్యక్ష, కార్యదర్శి పదవి రేసు ఉత్కంఠ రేపుతోంది. ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, చాముండేశ్వరినాథ్‌లు అధ్యక్ష పదవి కోసం పోటీపడుతుండగా.. ప్రధాన కార్యదర్శి పదవికి పి. మల్లారెడ్డి, సి బాబురావు రేసులో ఉన్నారు. కోశాధికారి పదవికి సతీశ్ గౌడ్, ప్రదీప్ కుమార్ రేసులో నిలిచారు. ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు!. ఈ మేరకు రిటర్నింగ్ ఆఫీసర్ తుది నామినేషన్ల జాబితాను వెల్లడించారు.

హైదరాబాద్, ఆంధ్ర పోరు డ్రా

శతకం చేజార్చుకున్న తన్మయ్ అగర్వాల్

నవతెలంగాణ-హైదరాబాద్ : తెలుగు జట్ల రంజీ సమరం ఎటువంటి డ్రామా లేకుండా చప్పగా ముగిసింది. నాలుగు రోజుల ఆటలో ఇరు జట్లు విజయం కోసం అదనపు రిస్క్ తీసుకోలేకపోయాయి. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగిన హైదరాబాద్, ఆంధ్ర రంజీ ట్రోఫీ మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో 147 పరుగుల ఆధిక్యం సాధించిన ఆంధ్ర జట్టు విలువైన 3 పాయింట్లు ఖాతాలో వేసుకోగా.. హైదరాబాద్‌కు ఒక్క పాయింట్ మాత్రమే లభించింది. ఎలైట్ గ్రూప్-బీలో ఐదు మ్యాచుల్లో 9 పాయింట్లతో హైదరాబాద్ ఆరో స్థానంలో నిలువగా..ఐదు మ్యాచుల్లో నాలుగు పాయింట్లతో ఆంధ్ర ఏడో స్థానానికి పరిమితమైంది. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 448



పరుగులకు ఆలౌట్ కాగా.. షేక్ రషీద్ (203), కరణ్ షిండె (109) శతకాలతో రాణించారు. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 301 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 51 ఓవర్లలో 193/1 పరుగులు చేసింది. తన్మయ్ అగర్వాల్ (95), అభిరాత్ రెడ్డి (70 నాటౌట్) రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించిన తన్మయ్.. ఐదు పరుగుల తేడాతో మ్యాచ్‌లో రెండో శతకానికి దూరమయ్యాడు. ఆంధ్ర స్టార్ షేక్ రషీద్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఈ మ్యాచ్‌తో రంజీ ట్రోఫీ తొలి దశ ముగిసింది. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ అనంతరం రంజీ ట్రోఫీ పున ప్రారంభం కానుంది. హైదరాబాద్ తన చివరి రెండు మ్యాచుల్లో హిమాచల్ ప్రదేశ్, విదర్భతో తలపడనుంది. జనవరి 23 నుంచి సొంతగడ్డపై హిమాచల్ ప్రదేశ్‌తో.. జనవరి 30 నుంచి నాగ్‌పూర్‌లో విదర్భతో హైదరాబాద్ ఆడనుంది.

నవచిత్రం

పవర్‌ఫుల్ పోలీస్ కథ



మేఘ లేఖ, ఆది సాయికుమార్, సందీప్ కిషన్

ఆది సాయికుమార్ హీరోగా యశ్వంత్ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం 'SI యుగంధర్'.
శ్రీ పినాక మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై ప్రదీప్ జూలూరు నిర్మిస్తున్న క్రైమ్-యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది.
రాకేందు మౌళి మరో కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో మేఘలేఖ కథానాయిక. శనివారం పూజా కార్యక్రమంతో ఈ చిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి హీరో సందీప్ కిషన్ క్లాప్ ఇచ్చారు. మేకర్స్‌కి సాయికుమార్ స్క్రిప్ట్ అందించారు. ఈ సందర్భంగా మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని లాంచ్ చేశారు. హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ,'యంగ్ టీమ్‌తో కలిసి పని చేస్తున్నాం. చాలా కొత్తగా ప్రజెంట్ చేస్తారని నమ్మకం ఉంది. కంటెంట్ నమ్మి సినిమా చేస్తున్నాం. ప్రదీప్ చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్. ఈటీవీ వారికి థ్యాంక్స్. ఈ సినిమా కథ నచ్చి, వాళ్ళు రైట్స్ తీసుకుని, సినిమాని ముందుకు తీసుకొస్తున్నారు. ఈనెల 18 నుంచి షూట్ స్టార్ట్ కాబోతుంది. ఈసారి ఖచ్చితంగా హిట్ కొడుతున్నాం' అని తెలిపారు.
డైరెక్టర్ యశ్వంత్ మాట్లాడుతూ,'చాలా యూనిక్ థ్రిల్లర్ ఇది' అని అన్నారు. 'ఈ సినిమాలో నేను ప్రతి నాయకుడి పాత్రలో నటిస్తున్నాను. ఈ సినిమా చాలా మంచి విజయం సాధిస్తుంది' అని రాకేందు మౌళి తెలిపారు.
నిర్మాత ప్రదీప్ మాట్లాడుతూ,'ఇది చాలా డిఫరెంట్ స్టోరీ. ఈ కథ వినగానే మా మైండ్‌లోకి ఆది వచ్చారు. ఈ సినిమా ఒప్పుకున్నందుకు ఆయనకి, ఈ సినిమా చేస్తున్న ఈటీవీ వారికి కృతజ్ఞతలు' అని అన్నారు.



నర్తన్, శివరాజ్ కుమార్

తెలుగులోనూ 'భైరతి రణగల్'

హీరో శివరాజ్ కుమార్ నటించిన తాజా చిత్రం 'భైరతి రణగల్'. ఈ సినిమా శనివారం విడుదలై విశేష ప్రేక్షకాదరణ పొందింది. భారీ ఓపెనింగ్స్‌తో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. సూపర్ హిట్ మూవీ 'మఫ్తీ'కి ప్రీక్వెల్‌గా డైరెక్టర్ నర్తన్ ఈ చిత్రాన్ని రూపొందించారు. గీతా పిక్చర్స్ బ్యానర్ పై గీతా శివరాజ్ కుమార్ దీన్ని నిర్మించారు. త్వరలోనే ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.
ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న సంతోషంలో శివరాజ్ కుమార్ అభిమానులు సినిమాలోని ఆయన మేకోవర్‌తో థియేటర్స్ వద్ద సందడి చేస్తున్నారు. ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రల్లో రాహుల్ బోస్, నానా పటేకర్, రుక్మిణి వసంత్, అవినాష్, యోగి బాబు, దేవరాజ్ నటించారు.
తెలుగులోనూ పలు క్రేజీ ప్రాజెక్ట్స్‌లో నటిస్తున్న శివరాజ్ కుమార్ ఈ మూవీతో ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకోబోతున్నారు అని మేకర్స్ తెలిపారు.

అరుదైన వర్క్ షాప్..



ప్రపంచ ప్రఖ్యాత యానిమేషన్, విఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాలకు సంబంధించిన సాంకేతిక నిపుణులను ఒక చోటికి చేర్చి, సందర్శకులకు పరిచయం చేసే ఇండియా జాయ్, సినిమాటికా ఎక్స్‌పో మరోసారి అలరించడానికి సిద్ధమైంది.
గతేడాది నిర్వహించిన అంతర్జాతీయ ప్రదర్శనకు తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహా పలువురు ప్రముఖుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో ఈ ఏడాది సినిమాటికా ఎక్స్‌పో 2వ ఎడిషన్‌ను ఈనెల 16, 17 తేదీలలో హెచ్.ఐ.సి.సి నోవోటెల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు.
సినిమా, టెక్నాలజీ, సృజనాత్మకత వంటి అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత విజువల్ ఎఫెక్ట్స్ టెక్నీషియన్లను, ఫిలింమేకర్లను, సోనీ-యారీ-రెడ్ తదితర టెక్నాలజీ కంపెనీలకు చెందిన ప్రతినిధులను ఒకే చోట కలుసుకోవడానికి తెలంగాణ ఐటి శాఖ సహకారంతో ఈ ఎక్స్‌పో వేదిక కానుంది. సినీరంగానికి చెందిన యువ దర్శక, నిర్మాతలు, విద్యార్థులు, వీఎఫ్ఎక్స్, గేమింగ్ ఇండస్ట్రీకి చెందిన వారికి ఎన్నో నూతన విషయాలపై అవగాహన కలుగుతుంది. ఈ ఎక్స్‌పోకు దాదాపు 30వేల మంది హాజరవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.
అంతేకాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు క్రియేటర్‌లు, ఇన్‌ఫ్లుయెన్సర్‌లు ఇండస్ట్రీ ఎదుగుదలకు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వారిని మరింత ప్రోత్సహించడానికి 'క్రియేటర్స్ అండ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్ అవార్డ్స్ 2024' ని కూడా ఇదే వేదిక నుంచి ప్రదానం చేయనున్నారు. శనివారం ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శకులు రాంగోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగ, సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ విచ్చేశారు.
ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్జీవి మాట్లాడుతూ, 'నేను మొదలు పెట్టినప్పుడు సినిమా వేరు, ప్రస్తుతం సినిమా వేరు. సినిమాకి సంబంధించిన విజువల్స్, టెక్నాలజీ కూడా మారుతూ వచ్చాయి. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగ లాంటి దర్శకులు కొత్తదనంతో ఇండస్ట్రీని ఏలుతున్నారు. ఈ సినిమాటికా ఎక్స్‌పో సినిమా మీద ప్యాషన్‌తో వచ్చే ఎంతోమందికి ఒక మంచి వర్క్ షాప్ లాంటిది' అని తెలిపారు.
'నేను ఈ ఈవెంట్‌కి కేవలం ఆర్జీవి కోసమే వచ్చాను. కానీ ఈవెంట్ ఇంత గ్రాండ్‌గా ఉంటుంది అనుకోలేదు. ఈ సినిమాటికా ఎక్స్‌పో 2వ ఎడిషన్ గ్రాండ్ సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ చెప్పారు. సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ మాట్లాడుతూ, 'ఈ సినిమాటికా ఎక్స్‌పో ఎంతోమందికి ఇన్నోవేటివ్‌గా ఒకరికొకరు సాయం చేసుకుంటూ ఫ్యూచర్లో సినిమాని ఇంకా గ్రాండ్‌గా తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది' అని చెప్పారు.

అలాంటి.. సినిమా కాదు



ఐశ్వర్య శర్మ, ధర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ జంటగా నటిస్తున్న సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ట్యాగ్ లైన్.
ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు.
కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఈచిత్ర టీజర్‌ను సామాన్యులే సెలబ్రిటీలుగా ఆటో డ్రైవర్, ఎలక్ట్రీషియన్, ఏసీ మెకానిక్, మోటార్ మెకానిక్, వెయిటర్, కూలీ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ, 'ఈ సినిమా టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాం. ప్రేక్షకుల మనసుల్ని కదిలించే చిత్రమిది' అని అన్నారు.
'అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న ప్రాపర్ మూవీ ఇది. మీరు టీజర్‌లో చూసింది కొంతే. సినిమాలో ఇంకా చాలా కంటెంట్ ఉంది' అని మరో నిర్మాత బసవరాజు లహరిధర్ చెప్పారు. హీరో ధర్మ మాట్లాడుతూ, 'ఈ చిత్రంలో హీరోగా నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ కిరణ్‌కి, నిర్మాతలకు థ్యాంక్స్. టైటిల్ చూసి ఇది యూత్‌ను చెడగొట్టే సినిమా అనుకోకండి. మంచి లవ్ స్టోరీ ఉంది. అలాగే మీకు నచ్చే ఎన్నో ఎలిమెంట్స్ కథలో ఉన్నాయి' అని తెలిపారు.
'టీజర్ చూసి నెగటీవ్‌గా ఉందని ఫీలైన వాళ్ళు, థియేటర్‌లో సినిమా చూస్తే మంచి సినిమా చేశాడని నన్ను ప్రశంసిస్తారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాని చూడబోతున్నారు' అని దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి చెప్పారు.

హీరోకి ఉన్న గండం ఏంటి?

'దేవకి నందన వాసుదేవ'తో ప్రేక్షకులను అలరించడానికి హీరో అశోక్ గల్లా సిద్ధంగా ఉన్నారు. అర్జున్ జంధ్యాల దర్శకుడు. ప్రశాంత్ వర్మ కథ అందించారు. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఈనెల 22న ఈ సినిమా రిలీజ్ కానుంది.
ఈ సందర్భంగా డైరెక్టర్ అర్జున్ జంధ్యాల మాట్లాడుతూ, "గుణ 369' తర్వాత నేను చేసిన సినిమా ఇది. హీరో అశోక్ యాక్షన్, ఎమోషన్‌లో బాగా చేశారు. హీరోకి ఒక గండం ఉంది. ఆ గండం నుంచి ఎలా బయటపడతారనేది ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మానస పాత్రకు చాలా మంచి ప్రాధాన్యత ఉంటుంది. ఈ సినిమా ఫ్యామిలీ ప్రేక్షకులకు అద్భుతంగా నచ్చుతుంది. మంచి ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. సాయి మాధవ్ అద్భుతమైన డైలాగ్స్ రాశారు. ఎమోషనల్ డెప్త్ పట్టుకుని కథకి తగ్గట్టుగా మాటలు అందించారు. భీమ్స్ ఈ సినిమాకి తన బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ప్రాణప్రతిష్ట చేశారు. మ్యూజికల్‌గానే కాదు విజువల్‌గానూ సినిమా అద్భుతంగా ఉంటుంది. నిర్మాత బాలకృష్ణ ఈ కథకి ఏం కావాలో అన్ని సమకూర్చి చాలా గ్రాండియర్‌గా నిర్మించారు. మహేష్ బాబుకి ట్రైలర్ చాలా నచ్చింది. ఆయన మమ్మల్ని అప్రిషియేట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సినిమాని చూస్తానన్నారు. ఈ సినిమా చూసిన వాళ్లంతా అద్భుతంగా ఉందని అప్రిషియేట్ చేశారు' అని తెలిపారు.



అర్జున్ జంధ్యాల

ప్రేమకథలో భిన్న కోణం

సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్ నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరో, హీరోయిన్లుగా నటించారు. విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఈనెల 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.
ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హీరో తేజా సజ్జా మాట్లాడుతూ, 'ఈ వేదిక మీద ఉన్న నూతన టాలెంట్‌కు ఈ సినిమా ఎన్నో ఏళ్ల కల. ఈ చిత్రంతో నిర్మాత బెక్కెం వేణుగోపాల్ ఎంతో మంది నూతన నటీనటులను పరిచయం చేస్తున్నారు. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధించి, అందరికి మంచి బ్రేక్ నివ్వాలి' అని అన్నారు.



'నేటి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా ఈ సినిమా ఉంటుంది. ఈ సినిమా అందరిని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది.. బాధపెడుతుంది.. ఆలోచింపజేస్తుంది. కుటుంబంతో చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఈ సినిమా ఓటీటీ రైట్స్, థియేట్రికల్ రైట్స్.. ఇలా అన్ని హక్కులు విడుదలకు ముందే అమ్మేశారు. సినిమా చూసి నచ్చి, అందరూ హక్కులు కొనుక్కున్నారు. దీంతో మాకు విజయంపై మరింత నమ్మకం పెరిగింది' అని దర్శకుడు విక్రమ్ రెడ్డి చెప్పారు.
నిర్మాతలు మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. నేటి యూత్‌కు నచ్చే లవ్‌స్టోరీలో ఓ భిన్నమైన కోణాన్ని దర్శకుడు ఆవిష్కరించాడు. ఈ సినిమా చూసిన అందరికి ఎంతో బాగా నచ్చింది' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.